
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

విశాఖ సిటీ

16

శుక్రవారం 5 జనవరి 2018



జన్మభూమి వినతులకు తక్షణ పరిష్కారం

- అవసరమైతే రేయింబవళ్లు పనిచేయండి
- ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులకు బహుమతులు
- విశాఖ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్

- మెయిన్ ఎడిషన్‌లో



నేడు జిల్లాలో పర్యటన

- టాబ్లాయిడ్ 3వ పేజీలో

ధర్మసాగరం జన్మభూమి సభకు హాజరు

ఇది కన్నీటి కథ అంతులేని వ్యథ

వృద్ధ దంపతులకు పుత్రశోకం

- ప్రమాదాల్లో ముగ్గురు కొడుకులూ మృతి
- పెళ్లిడుకొచ్చాక ఒక్కొక్కరినీ కబళించిన మృత్యువు
- తలకొరివి పెట్టాల్సిన వారికే చితి పేర్చాల్సిన దుస్థితి

'మీకేంటి ముగ్గురు కొడుకులు...' అని తెలిసిన వారందరూ అంటూ ఉంటే ఆ దంపతులు పొంగిపోయేవారు. ఆస్తులేవీ లేకపోయినా కొడుకులే తమకు వెలకట్టలేనంత ఆస్తిగా భావించేవారు. పిల్లలు పదో తరగతి తర్వాత ఉన్నత చదువుల కోసం సొంత ఊరిలో సౌకర్యాలు లేవని పొట్టచేతపట్టుకుని ఇరవై ఏళ్ల కిందట నగరానికి వలస వచ్చారు. పిల్లలు చేతికి అందిరావడంతో పెళ్లిళ్లు చేసి తమ బాధ్యత తీర్చుకోవాలనుకున్నారు. అయితే విధి వారి పట్ల చిన్న చూపు చూసింది. ఒకరి తర్వాత ఒకరు...ముగ్గురు కుమారులు వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందారు. చెట్టంత ఎదిగిన కొడుకులు ఒక్కొక్కరుగా తమను విడిచిపోవడంతో దిక్కుతోచని స్థితిలో గుండెలవిసేలా రోదిస్తున్నారు. తమకు ఎదురైన కష్టం పగవారికి కూడా రాకూడదంటున్నారు దురగాసి గణపతిరావు (65), అప్పలనర్సమ్మ (60). - వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో...



గణపతిరావు, అప్పలనర్సమ్మ, (ఇన్‌సెట్‌లో) కుమారులు ఉమ, మధు, రమేష్ (ఫైల్)

కుటుంబం ఆత్మహత్య



రాజేశ్‌రెడ్డి, సౌమ్య (ఫైల్)

ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న భార్యభర్తలు

- ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలే కారణం

- మెయిన్‌లో



మృతి చెందిన చిన్నారులు

నగర శివారు ఆరిలోవ ముస్తాఫా కాలనీలో గురువారం రాత్రి ఒక కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. వీరి స్వస్థలం ప్రకాశం జిల్లా కనిగిరి. ఎనిమిది నెలల క్రితం బతుకుదెరువు కోసం ఇక్కడికి వచ్చారు.

ఆత్మహత్య చేసుకున్న రాజేష్‌రెడ్డి కిడ్నాపర్

- సొంత అన్న కూతురినే కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్
- బెయిల్‌పై విడుదలై కుటుంబంతో విశాఖ రాక

14

టీడీపీలో టికెట్ల వేడి





- భీమిలిపై అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి చూపు
- నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలో భారీగా ఫ్లెక్సీలు
- కేడర్‌లో చర్చ
- అనకాపల్లి నుంచి పోటీ చేస్తానంటున్న పరుచూరి
- మళ్లీ భీమిలి నుంచే పోటీ చేస్తానని 'ఆంధ్రజ్యోతి'కి గంటా వివరణ

- రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైన గంటా వ్యాఖ్యలు
- చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటన్న మంత్రి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో చలి వణికిస్తోంది. రాజకీయ పరిణామాలు మాత్రం వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం చోడవరంలో చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం ... మిగతా 14వ పేజీలో

నేనెక్కడ పోటీ చేయాలన్నది బాబు నిర్ణయిస్తారు

- మంత్రి గంటా శ్రీనివాసరావు

14

అక్షరం మార్చి... నకిలీ కంపెనీ



- ఏజెంట్‌గా పనిచేసి అదే కంపెనీకి ఎసరు
- అనుమతి లేకుండా పెయింట్ కంపెనీ నిర్వహణ
- అసలు యజమాని ఫిర్యాదు
- రూ.15 లక్షల విలువైన యంత్ర సామగ్రి సీజ్
- రూ.5 లక్షల విలువైన ముడిసరుకు స్వాధీనం

... మెయిన్‌లో

ఆధార్ అస్తవ్యస్తం!

AADHAAR

- దిద్దుబాటలో జిల్లా యంత్రాంగం
- సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండానే మార్పులు, చేర్పులు చేసినట్టు అధికారుల గుర్తింపు
- తప్పుల సవరణ తాత్కాలికంగా నిలిపివేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- అడ్డగోలు వ్యవహారాలపై ఆరా
- అక్రమాలకు పాల్పడిన కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు

14

వార్తలు



ఆందోళనలో పాల్గొన్న మళ్ల విజయ ప్రసాద్, తైనాల, గౌరి తదితరులు

అత్యాచారంపై నిరసన

డాబాగార్డెన్స్, జనవరి 4: దువ్వాడలో గిరిజన, బధిర బాలికపై అత్యాచారాన్ని నిరసిస్తూ వైసీపీ నాయకులు డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గరికన గౌరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రశాంత విశాఖలో రోజురోజుకి మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై నిర్భయ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వైసీపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. గిరిజన బాలికకు ఎక్స్‌గ్రేషియాతో పాటు వసతి కూడా కల్పించాలన్నారు. మైనర్‌ను పనిలో పెట్టుకుంటున్న కంపెనీ యాజమాన్యం తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తోందని, దీనిని బాలల హక్కు కమిషన్ క్షమించకూడదన్నారు. వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, వరదు కల్యాణి, తిప్పల నాగిరెడ్డి సత్తి రామకృష్ణారెడ్డి, కె.ప్రసాద్‌రెడ్డి, పక్కి దివాకర్, మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెట్రో, ఎక్స్‌ప్రెస్‌లలో స్టూడెంట్ పాస్‌లకు అనుమతి

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 4: ఆర్డినరీ, స్టూడెంట్ బస్ పాస్, ఇతర రాయితీ పాస్‌లు కలిగిన వారిని శుక్రవారం మెట్రో, ఎక్స్‌ప్రెస్‌లలో అనుమతించనున్నారు. ఈ మేరకు రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మేనేజర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. నర్సీపట్నం దరి ధర్మసాగరంలో శుక్రవారం జరగనున్న జన్మభూమి-మా ఊరు బహిరంగ సభకు సుమారు 350 బస్సులను ఆపరేట్ చేయనున్నారు. మహిళా పొదుపు సంఘాల సభ్యులను, ఇతర లబ్ధిదారులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు వినియోగిస్తున్నారు. ఎక్కువగా ఆర్డినరీ బస్సులు వినియోగించడం వల్ల నగరంలో ఆర్డినరీ బస్సుల సంఖ్య తగ్గనున్నది. అందువల్ల ఆర్డినరీ బస్సు పాసులు, విద్యార్థి పాసులు కలిగిన వారు రవాణా పరంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. అందువల్ల ఆర్టీసీ అధికారులు ఆర్డినరీ పాస్‌లు, స్టూడెంట్ పాస్‌లు, ఇతర రాయితీ పాస్‌లు కలిగిన వారిని శుక్రవారం మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించేందుకు అనుమతిచ్చారు. సంబంధిత పాసులు కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్ఎం కోరారు.

సేవా మార్గం వైపు అడుగులు



వైద్య శిబిరం నిర్వహిస్తూ...

మురళీనగర్, జనవరి 4: ముదితల్ నేర్వగరాని విద్యన్‌గలదే..అన్న ఆర్యోక్తిని సాకారం చేస్తూ.. ఆరోగ్యం కోసం ప్రారంభమైన నడక సేవా మార్గంలో దృఢమైన అడుగులు వేస్తూ ఎదుగుతున్న వనితా వాకర్స్ క్లబ్ మురళీనగర్ ప్రాంతంలోనే కాదు నగరంలోనే మహిళా ప్రభంజనానికి సంకేతంగా నిలుస్తుందన్నడంలో ఎంత మాత్రం సందేహం లేదు. స్మార్ట్‌సిటీ దిశగా పరుగులు తీస్తున్న విశాఖపట్నంలో చక్కని పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో అటు ఆరోగ్యం, ఇటు ఆహ్లాదంతో పాటు వాణిజ్య సాంస్కృతిక పరంగా కూడా వనితా వాకర్స్ క్లబ్ మంచి పేరు సంపాదించింది.

వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడకను ప్రారంభించిన వారందరూ (నడక మిత్రులు) ఒకటిగా ఏర్పడి 15జులై 2002న వనితా వాకర్స్ క్లబ్ ప్రారంభించారు. తొలిదశలో ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చినా క్రమేపీ సేవామార్గాన్ని ఎన్నుకున్నారు. వైద్య, రక్తదాన శిబిరాలు, యువతుల్లో చైతన్యం, ఉపాధి కల్పించేందుకు పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వీరి సేవలను గుర్తించిన అంతర్జాతీయ, జాతీయ, స్థానిక సంస్థలు ఇచ్చిన ప్రోత్సాహకాలు, అవార్డులకు కొదువలేదు.ఇవి కాక జీవీఎంసీ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను గుర్తించి వారికి స్కాలర్‌షిప్‌లు, వృద్ధాశ్రమాలకు జాతీయ పండగ దినాల్లో దుప్పట్లు, నిత్యావసరాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల ద్వారా మురళీనగర్ పరిసర ప్రాంతాల్లో విశాల సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. కూటికుప్పల గృహలక్ష్మీ వ్యవస్థాపక సారథ్యంలో సుమారు 100మంది సభ్యులతో తొలి అడుగులు వేసిన వనితా వాకర్స్ నేడు 400 మందికి పైగా సభ్యులను కలిగి దిన దిన ప్రవర్ధమానమై రాణిస్తోంది. 13 ఏళ్లలో అంతర్జాతీయ స్థాయిలో ఇచ్చిన అవార్డుల్లో ఏటా ఓ అవార్డును సొంతం చేసుకోవడం వీరికి పరిపాటి. విశేషంగా గత ఏడాది ఉత్తమ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉత్తమ క్లబ్‌గా అవార్డులు అందుకోవడంతో మురళీనగర్ వాసుల ఆనందం మరింత పెరిగింది. సొంత భవనంలోనే అనేక కార్యక్రమాలను నిర్వహించుకునే స్థాయికి అంచెలంచెలుగా ఎదిగారు.

తరుణి

అందరి సభ్యుల సహకారంతో ప్రగతి



భవిష్యత్తులో సేవా కార్యక్రమాలతో పాటు సామజిక, సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ వనితా వాకర్స్ క్లబ్ చేస్తుంది. కార్యవర్గం మారినా మేమంతా కలిసికట్టుగా పనిచేస్తాం. రెండు రోజుల కిందట ఎన్నికైన కొత్త కార్యవర్గానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది. ఇంత ప్రగతి సాధించడం వెనుక పూర్తిస్థాయిలో అందరి సభ్యుల సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి.

-బి.విజయలక్ష్మీ, మాజీ అధ్యక్షురాలు



హుద్‌హుద్ సమయంలో మొక్కలు నాటుతున్న 'వనితా' సభ్యులు

ప్రజాసేవలో వనితా వాకర్స్ క్లబ్

వైద్య శిబిరాలు, యువతకు ఉపాధి శిక్షణ

జాతీయ, అంతర్జాతీయ ప్రోత్సాహకాలు, అవార్డులు సొంతం

క్లబ్‌కు మంచిపేరు ఉంది



వనితా వాకర్స్ ప్రతి అడుగులో వైశాఖీ స్పోర్ట్సు పార్కు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు వెన్నుదన్నుగా నిలవడంతో ఈరోజు క్లబ్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు దక్కాయి.

-జయప్రభాశర్మ, మాజీ కార్యదర్శి

అస్తవ్యస్తంగా బీఈడీ!

మొదటి సెమిస్టర్‌కు షెడ్యూల్ విడుదల సమయంలో ప్రవేశాలకు అనుమతి

ప్రభుత్వ నిర్ణయంపై ఏయూ అసంతృప్తి

ఆ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని గతంలోనే అనుమతి నిరాకరించిన వర్సిటీ

ఎఫ్లియేషన్ లేని కళాశాలలకు కూడా గ్రీన్‌సిగ్నల్

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం) బీఈడీ కళాశాలలకు అనుమతుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను అమలు చేయాల్సిన ఉన్నత విద్యాశాఖ అడ్డగోలుగా వ్యవహరిస్తోంది. తరగతులు ప్రారంభమై మొదటి సెమిస్టర్‌కు అభ్యర్థుల వివరాలు అప్‌లోడ్ చేసే సమయంలో ప్రవేశాలకు ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం జీవో ఇచ్చిందని ఉన్నత విద్యామండలి ప్రవేశాలకు అనుమతులు ఇచ్చేసింది. అనుమతులు పొందిన కళాశాలల యాజమాన్యాలు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సంప్రతించాయి.

సెమిస్టర్ పరీక్షలకు షెడ్యూల్ ప్రకటించినందున ప్రవేశాలకు అనుమతించేది లేదని ఏయూ పాలకులు తెగేసి చెబుతున్నారు. దీంతో పాలకులపై ఉన్నత స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయి. 2017 ఎడ్‌సెట్ ద్వారా ప్రవేశాలకు ఏయూ పరిధిలో 37 కళాశాలలు అర్హత సాధించాయి. గత ఏడాది నవంబర్ నాటికి బీఈడీ ప్రవేశాలు ముగించారు. అదే నెలలో తరగతులు ప్రారంభమయ్యాయి. ఏయూ పరిధిలో మొత్తం 62 బీఈడీ కళాశాలలు వుండగా 37 కళాశాలలే సిబ్బంది వివరాలు అందజేశాయి. దీంతో 37 కళాశాలలకే ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలని ఉన్నత విద్యామండలికి ఏయూ సిఫార్సుచేసింది. అయితే సిబ్బంది వివరాలు సమర్పించని మరో 14 కళాశాలలు దొడ్డిదారిన పెద్దలను ఆశ్రయించి తాజాగా అనుమతులు తెచ్చుకున్నాయి. సాంకేతికంగా ఇబ్బంది రాకుండా ప్రభుత్వం నుంచి జీవోలు పొందాయి. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కూడా ప్రవేశాలకు అనుమతులు జారీ చేసింది.

తొలి సెమిస్టర్ పరీక్షల సమయంలో ప్రవేశాలా?

2017-18 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన విద్యార్థులకు నవంబరు నెలలోనే తరగతులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పరీక్షల షెడ్యూల్‌కు ఏయూ సన్నాహాలు చేస్తోంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి గత నెలాఖరుతో గడువు ముగిసింది. త్వరలో ఫీజు చెల్లింపులు, పరీక్షల షెడ్యూల్ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రవేశాల కోసం అనుమతులు ఇవ్వడం వివాదాస్పదమైంది. నిబంధనలు పాటించని కళాశాలలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. 14 కళాశాలలకు అనుమతి ఇచ్చే విషయంపై సీడీసీ అధికారులు ఫైలు సిద్ధం చేసి పాలకులకు పంపారు. నిబంధనలు పాటించని కళాశాల ల విషయంలో తొలి నుంచి వ్యతిరేకంగా వున్న పాలకులు ఈ ఫైలును పెండింగ్‌లో పెట్టారు. తొలి సెమిస్టర్ పరీక్షలకు త్వరలో షెడ్యూల్ ఇచ్చే సమయంలో అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. అవసరమైతే ప్రభుత్వానికి లేఖ రాస్తామని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. కాగా ప్రభుత్వం నుంచి జీవో తెచ్చుకున్న 14 కళాశాలల్లో మూడు కళాశాలలపై పాలకులు ఇప్పటికే నెగిటివ్ రిపోర్టు రాశారు. ఆ మూడు కళాశాలల్లో తరగతులు జరగవని, మూడింటికి కలిసి సిబ్బంది వివరాల్లో గోల్‌మాల్ జరుగుతుందని, విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తుంటారనే ఆరోపణలతో పాలకులు కఠినంగానే వున్నారు. అయితే అటువంటి కళాశాలలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం కొసమెరుపు.

అనుబంధం ఇవ్వకుండానే అనుమతి

ఎక్కడైనా కళాశాల ఏర్పాటుచేస్తే ముందుగా ఆయా పరిధిలోని వర్సిటీలో నమోదై ఎఫ్లియేషన్ పొందాలి. అప్పుడు కౌన్సెలింగ్‌కు అర్హత సాధిస్తారు. అయితే నగర పరిధిలో రెండు కళాశాలలు ఏయూ నుంచి ఎఫ్లియేషన్ లేకుండా ప్రభుత్వం నుంచి అనుమతి పొందాయి. ఎఫ్లియేషన్ లేకుండానే ప్రవేశాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడమేమిటని ఏయూ ఉన్నతాధికారి ఒకరు ఆశ్చర్యపోయారు. ఆ రెండు కళాశాలలకు ప్రవేశాలకు అనుమతి ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు.

7న ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీన నగరంలోని వేమన మందిరంలో కిలాని అప్పలనారాయణ స్మారక ఓపెన్ ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎస్ శివశంకర్ తెలిపారు. సీనియర్ కేటగిరిలో 55 నుంచి 85 కిలోలు పైబడిన క్రీడాకారులకు ఎనిమిది గ్రూప్‌లుగా పోటీలు జరుగుతాయన్నారు. మాస్టర్స్ కేటగిరిలో 40 నుంచి 55 ఏళ్లు పైబడిన వారికి నాలుగు గ్రూప్‌లలో పోటీలుంటాయని పేర్కొన్నారు. అలాగే దివ్యాంగులకు ప్రత్యేకంగా 60 కిలోల లోపు, 60 కిలోలు పైబడిన వారికి రెండు గ్రూప్‌లలో పోటీలు నిర్వహించడచం జరుగుతుం దన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ప్రవేశ దరఖాస్తుతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని లేదా ఆధార్ కార్డును జత చేయాలన్నారు. ఈ పోటీల్లో రాణించిన క్రీడాకారులు ఈ నెల 20, 21 తేదీల్లో అమృతసర్‌లో జరిగే జాతీయ బాడీ లిఫ్టింగ్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు ఎంపికవుతారన్నారు. మరిన్ని వివరాలకు 8885203519, 9866603715 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

జిల్లాలో మంత్రుల సందడి

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటన ఉండడంతో మంత్రుల సందడి నెలకొంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప నగరానికి చేరుకున్నారు. నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో కలిసి హాజరుకానున్నారు. కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు గురువారం నగరానికి చేరుకున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం ఉదయం వస్తారు.



మాట్లాడుతున్న మంత్రి గంటా

నంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్ర

▸▸ **మంత్రి గంటా**

పూర్ణామార్కెట్, జనవరి 4: దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. వన్‌టౌన్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2029 నాటికి నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ గృహాలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఆర్థిక నగరంగా విశాఖ ఎదుగుతుందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 30 వేల ప్రభుత్వ గృహాలు పేదలకు అందించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలకు రూ.45 లక్షల చెక్కులు అందజేశారు.

అలాగే గర్భిణులకు సీమంతం చేశారు. ముగ్గులు, వంటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం నేటి టూర్ షెడ్యూల్

▸▸ **జిల్లాలో ధర్మసాగరం జన్మభూమి సభకు హాజరు**

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం జిల్లాలో నర్సీపట్నం మండలం ధర్మసాగరం జన్మభూమి-మావూరు కార్యక్రమానికి హాజరు కానున్నారు. విశాఖ పోర్టు గెస్ట్ హౌస్ నుంచి రోడ్డు మార్గంలో నేవల్ కోస్టల్ బెల్ట్‌కు వెళతారు. ఉదయం 9.25 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ధర్మసాగరం చేరుకుంటారు. 12.30 గంటల వరకు అక్కడ జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. ఒంటి గంట వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు.

మధ్యాహ్నం బొబ్బిలి పయనం

మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 1.50 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 2 గంటలకు రాజా కళాశాలలో జరిగే జన్మభూమి సభకు హాజరై 4.30 గంటల వరకు వుంటారు. 4.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 4.40 గంటల కు హెలికాప్టర్‌లో బయలుదేరి 5.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 5.20 గంటలకు ప్రత్యేక విమానంలో అమరావతి వెళతారు.



జెర్రిపోతులపాలెం బాధితురాలితో మాట్లాడుతున్న కారెం శివాజీ

అన్ని వర్గాల సహకారంతో కుల వివక్ష నిర్మూలన

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

మహారాణిపేట, జనవరి 4 : సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, అస్పృశ్యతలను నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. గురువారం విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో అసమానతల నిర్మూలనకు ఒక్క ఎస్సీ, ఎస్టీ వర్గాల వారితో సాధ్యం కాదని, అన్ని వర్గాల వారు ముందుకురావాలని కోరారు. ఈ సందర్భంగా అయన జెర్రిపోతులపాలెం బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. బాధ్యులను శిక్షిస్తామ న్నారు. జిల్లాలో వివిధ స్థాయిల్లో 261 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసు కోనున్నట్టు తెలిపారు. కమిషన్ సభ్యులు శివేరి సోమ, ఆర్‌డీవో వెంకటేశ్వర్లు, రమణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 4 : సంక్రాంతి సందర్భంగా దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారి డిమాండ్‌కు తగ్గట్టుగా ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయిం చారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేశారు. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు వంటి దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే వారి కోసం ఈ నెల 7నుంచి 12 వరకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటే మరిన్ని బస్సులు నడుపుతామని రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ తెలిపారు.

హైదరాబాద్ నుంచి విశాఖకు..

హైదరాబాద్ నుంచి విశాఖకు 7న నాలుగు, 8న పది, 9న పది బస్సులు ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. 10న హైదరాబాద్ నుంచి 13, బెంగళూరు నుంచి రెండు, చెన్నై నుంచి రెండు ప్రత్యేక సర్వీసులు విశాఖకు నడపనున్నారు. 11న హైదరాబాద్ నుంచి విశాఖకు 28, బెంగళూరు నుంచి రెండు, చెన్నై నుంచి రెండు స్పెషల్స్ విశాఖకు నడపనున్నారు. 12న హైదరాబాద్ నుంచి విశాఖకు రెండు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

విశాఖ నుంచి దూర ప్రాంతాలకు..

14న హైదరాబాద్ ఐదు, విజయవాడ మూడు, అమలాపురం, నర్సీపట్నం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున నడపనున్నారు. 15న బెంగళూరుకు ఒకటి, చెన్నైకి ఒకటి, హైదరాబాద్ ఐదు, విజయవాడ మూడు, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒకటి చొప్పున నడపనున్నారు. 16న బెంగళూరు, చెన్నై, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున, హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. 17న బెంగళూరు, చెన్నై, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి, హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు సర్వీసులు, 18న హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు, నరసాపురం, అమలాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున సర్వీసులు నడపనున్నారు. 19న హైదరాబాద్‌కు పది, విజయవాడకు ఐదు, అమలాపురానికి రెండు, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున, 20న హైదరాబాద్‌కు పది, విజయవాడకు ఐదు, అమలాపురానికి రెండు, నరసాపురం, భీమవరం ఒక్కొక్కటి చొప్పున, 21న బెంగళూరు, చెన్నై, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి, హైదరాబాద్‌కు 25, విజయవాడకు పది, అమలాపురానికి మూడు చొప్పున ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

జోనల్ పరిధిలో..

పండుగ ముగిసిన తరువాత విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు 600 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ నెల 8 నుంచే జోన్ పరిధిలో ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేయనున్నట్టు ఆర్‌ఎం సుధేశ్‌కుమార్ వెల్లడించారు.

భీమునిపట్నం
నియోజకవర్గం

బీచ్‌ను శుభ్రపరిచిన విద్యార్థులు

భీమునిపట్నం, జనవరి 4: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా సీబీఎం ఎయిడెడ్ హైస్కూల్ విద్యార్థులు గురువారం భీమిలి బీచ్‌ను శుభ్రపరిచారు. హైస్కూల్ యాజమాన్యప్రతినిధి చంద్, ప్రధానోపాధ్యాయిని కుమారి పాల్గొన్నారు.



ఆకట్టుకున్న శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శన

మధురవాడ, జనవరి 4: విద్యార్థుల్లో లోకజ్ఞానం పొంపొందించడానికి శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శన దోహదపడుతుందని చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంజీ అన్నారు.మధురవాడ వెంకటేశ్వర విద్యాపీఠ్ ఆధ్వర్యంలో గురువారం వెంకటేశ్వర విద్యాసంస్థల ఆవరణలో 150 దేశాలకు చెందిన శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శనను ఆయన ప్రారంభించారు.

రాంజీ మాట్లాడుతూ పెన్సిల్ నుంచి రాకెట్ వరకు కనిపెట్టిన వేలాది మంది సైంటిస్టుల ఫొటోలు, వారి వివరాలను ఒకేచోట ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి ప్రదర్శనలు చూసిన విద్యార్థుల్లో తాము కూడా ఏదోఒకటి కనిపెట్టాలనే ఆకాంక్ష పెరుగుతుందన్నారు.విద్యాపీఠ్ చెర్మన్ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధురవాడలో ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం మొదటిసారన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాంతోపాటు అలెగ్జాండర్ గ్రాహంబెల్, రైట్‌సోదరులు, ఆర్యభట భాస్కరాచార్య, ఆల్బర్ట్ ఎడిసన్, సీవీ రామన్, జేమ్స్‌వాట్, లూయిస్‌బ్రెయిలీ సీపీ బ్రౌన్ తదితర సైంటిస్టులు,చరిత్రకారుల జీవిత చరిత్రలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వంద లాది మంది విద్యార్థులు తిలకించి వారి గురించి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సంధ్య, ప్రిన్సిపాల్ వికాశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న రాంజీ, వెంకటేశ్వరరావు

విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రూపవతి

కొమ్మాది, జనవరి 4: స్థానిక రిక్షా కాలనీలో గురుకుల సాంఘిక సంక్షేమ ప్రతిభా కళాశాల, అలాగే విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన బాలయోగి గురుకుల కళాశాలకు సంబంధించిన 66 మంది విద్యార్థినులకు వివిధ విభాగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రూపవతి తెలిపారు. ఈ ప్రోగ్రాం 8 రోజుల పాటు గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను గురువారం గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.బి.కోటేశ్వరావు ప్రారంభించారు .

లక్ష్య సాధనలో ముందుండాలి: మంత్రి గంటా

ఆనందపురం, జనవరి 4: విద్యార్థులు లక్ష్య సాధనలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుతిరగకుండా ముందుకు సాగిపోవాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని పైడా ఇంజనీరింగ్ కళాశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఎల్ఎల్ఆర్ ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు కలలు గంటే సరిపోదని, అందుకు అనుగుణంగా కష్టపడితే సాధ్యపడుతుందన్నారు. కృషి, పట్టుదల ఉంటే విజయం బానిసవుతుందని పేర్కొంటూ ఎందరో ప్రముఖులను జీవిత గాధలను వివరిస్తూ చైతన్య పరిచారు.ఒకప్పుడు లైసెన్సులు పొందాలంటే కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఏజెంట్లను సంప్రతించి డబ్బులు చెల్లిస్తే గాని పనులు జరిగేవి కావని, కాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టెక్నాలజీని ఉపయోగించి ఎక్కడైతే చదువుతున్నారో అక్కడికే వచ్చి లైసెన్సులు అందించే విధంగా ఏర్పాటు చేశారన్నారు.అవినీతికి ఆస్కారం లేకుండా అన్ని ఆన్‌లైన్ ద్వారా పథకాలు అందించడం ద్వారా డిజిటల్ రాష్ట్రంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు వచ్చిందన్నారు.ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 220 మందికి ఎల్ఎల్ఆర్ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, అనకాపల్లి ఆర్టీవో ఎ.హెచ్.ఖాన్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు, కళాశాల డైరెక్టర్ సరాబంది, సీనియర్ నాయకుడు కోరాడ రాజబాబు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్ఎల్ఆర్ సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

మహిళకు తీవ్ర గాయాలు



సీతంపేట, జనవరి 4: గురుద్వార్ కూడలి వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో గుర్తు తెలియని మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ద్వారకా పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌లో చేర్పించారు. ఆమె వివరాలు తెలిసిన వారు ఫోన్ : 9440904332కు సమాచారం అందించాలని కేసు దర్యాప్తు చేస్తున్న హెచ్‌సీ కోరారు.

పరదేశిపాలెం భూముల సర్వే

మధురవాడ, జనవరి 4: జీవీఎంసీ 5వ వార్డు పరదేశిపాలెంలోని పలు ప్రభుత్వ భూములను సర్వే చేస్తున్నట్టు డిప్యూటీ కలెక్టర్ ఎం.భాస్కరరెడ్డి తెలిపారు.గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరదేశిపాలెంకు చేరుకున్నారు. ఇక్కడి సర్వేనంబర్లు 183, 184, 185, 186లలో ఉన్న 25 ఎకరాల భూమిని సర్వే చేయనున్నట్టు భాస్కరరెడ్డి తెలిపారు. ఇక్కడ గతంలో కొంతమంది పేదలకు వ్యవసాయం చేసుకోడానికి కొంత భూమిని ప్రభుత్వం ఇచ్చిందని డిప్యూటీ కలెక్టర్ వివరించారు.వీరిలో కొందరు ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నారని వారు భూమిని పొందడానికి అర్హులని, కానీ కొందరు ఆ భూములను ఇతరులకు విక్రయించారన్నారు. అలా ఎంతమంది భూములు విక్రయించారు?, ఎంతమంది స్వయంగా సేద్యం చేస్తున్నారు? తదితర వివరాలను సేకరిస్తున్నామన్నారు.దీంతో పాటు క్షేత్రస్థాయిలో భూమిని కూడా సర్వేచేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్టు వివరించారు.



భూముల వివరాలను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ భాస్కరరెడ్డి

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

సింహాచలం,జనవరి4: ప్రముఖ సమాజ సేవకురాలు దివంగత సావిత్రిబా పూలే 180వ జయంతిని పురస్కరించుకుని ఐద్వా రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యురాలు బి.రమణి సారధ్యంలో పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. 72వ వార్డు సీటూ అధ్యక్షుడు ముద్దాడ వరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ కాలనీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సావిత్రిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నేతలు విజయలక్ష్మి, సూర్యకాంతం, వినోదిని తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఐద్వా సభ్యులు

సినిమా గైడ్

తగరపువలస
తాతా : మళ్లీ రావా
చిట్టివలస
సప్తగిరి: ఏంసీఏ
గణేష్: హలో
మధురవాడ
దుర్గాదేవి: ఏంసీఏ

సంక్షిప్తం

'ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవాలి'

మధురవాడ, జనవరి 4: ఆటోడ్రైవర్లు సంఘటితంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ఆటోడ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ)నగర గౌరవాధ్యక్షుడు జి.వామనమూర్తి అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని మానంఆంజనేయ నగర్‌లో గురువారం వాంబేకాలనీకి చెందిన శ్రీదుర్గా గణపతి ఆటోడ్రైవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గురువారం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ సంఘానికి అధ్యక్షుడిగా జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.నాగేశ్వరరావు, కార్యదర్శిగా జి.శ్రీను, సహాయ కార్యదర్శిగా చినబాబు నియమితులయ్యారు.

కార్మిక నాయకుడు నారాయణకు నివాళి

తగరపువలస, జనవరి 4: గ్రామంలో కార్మిక నాయకుడు, వ్యవసాయ కూలీల సంఘం వ్యవస్థాపకుడు నాగోతి నారాయణ సంతాపసభ గురువారం జీఆర్ భవన్‌లో నిర్వహించారు సీనియర్ నాయకుడు తెడ్డు గున్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పైడిరాజు, అల్లు బాబూరావులతో పాటు సీపీఎంకు చెందిన రవ్వ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా లూయీబ్రెయిలీ జయంతి వేడుకలు

సాగర్‌నగర్, జనవరి 4: ఆత్మవిశ్వాసం ఉంటే అంధత్వం అడ్డురాదని దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు దివి అన్నారు.సాగర్‌నగర్ బీచ్‌రోడ్డులో ఉన్న అంధబాలికల ప్రభుత్వ ఆశ్రమపాఠశాలలో గురువారం నిర్వహించిన లూయిస్‌బ్రెయిలీ 209 జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ప్రత్యేక లిపిని అంధులకు అందించిన బ్రెయిలీ అంధుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నూర్జహాన్, ఉపాధ్యాయులు, దివీస్ ల్యాబ్ ఈవెన్ నాగరాజు, డి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు ర్యాలీ

సింహాచలం,జనవరి4: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 5వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 72వ వార్డు పరిధి మెయిన్‌రోడ్డులో గల ఎంపీపీ స్కూల్, మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (బాలుర)పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సింహాచలం ప్రధాన కూడలి వరకు వేర్వేరుగా భారీ ర్యాలీలు నిర్వహించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మధురవాడ, జనవరి 4: స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని మధురవాడ 11 కేవీ ఫీడర్‌పై శుక్రవారం నిర్వహణ పనులు చేపడుతున్నందున కొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుందని జోన్‌త్రీ డీఈఈ రామ్మూర్తి, ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. సంపత్‌నగర్, సాయిప్రియాగార్డెన్, లచ్చిరాజులేఅవుట్, రేవళ్లపాలెం, బక్కన్నపాలెం, శిల్పారామం, వివేకానందనగర్, శివశక్తినగర్, గణేష్‌నగర్, సద్గురుసాయినాథ్‌కాలనీ, శ్రీలక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

జన్మభూమి సభలో మంత్రి గంటా


పీఎంపాలెం జన్మభూమిలో మాట్లాడుతున్న మంత్రి గంటా

కొమ్మాది, జనవరి 4: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాల సోంబాబు ఆధ్వర్యంలో పీఎంపాలెంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విడదీసి నడిరోడ్డుపై వదిలేస్తే, ఈ రోజు అదే రాష్ట్రం గురించి ప్రపంచం మొత్తం గొప్పగా మాట్లాడుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఏ కార్యక్రమైనా ఆంధ్రప్రదేశ్ నమూనాగా మారిందన్నారు.నాలుగో వార్డు పరిధిలో రూ.39 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, పీఎంపాలెంలో రైతు బజారు ఏర్పాటుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగా 250 రేషన్‌కార్డులు మంజూరు చేశామని, ఇప్పటికే సుమారు 100 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జోన్-1 కమిషనర్ సత్యవేణి, టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు మన్యాల సోంబాబు, జిల్లా నాయకులు గొల్లంగి ఆనందబాబు, దాసరి శ్రీనివాస్, ఈఎన్ఎస్ చంద్రరావు, వార్డు మాజీ అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ జహనారా, బోయ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో అభివృద్ధి పరుగు

భీమునిపట్నం, జనవరి 4: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంతో అభివృద్ధి పరుగులు తీస్తుందని భీమిలి మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్, తెలుగుమహిళ నాయకురాలు గాడు చిన్నికుమారిలక్ష్మి అన్నారు. జీవీఎంసీ భీమిలి జోన్ 15, 16వ వార్డు రెల్లివీధి, తోటవీధిలలో జన్మభూమి వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలలో టీడీపీ భీమిలి జోన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, భీమిలి ప్రభుత్వాస్పత్రి వైద్యుడు డి.సిద్ధార్థకుమార్, భీమిలి విలేజ్ రెవెన్యూ ఆఫీసరు వీర్రాజు మాట్లాడారు. ఈ సభల్లో పలువురు వేలిముద్రలు సరిపోవడం లేదని రేషన్ ఇవ్వడం లేదని అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో ఆయా వారుల్డ జన్మభూమి కమిటీ సభ్యులు కుప్పిలి దుర్గ, గూడెపు రాజు, జలగడుగుల మురళీ, ఎ.గురునాధరావు, రాకోతు నర్సింగరావు, బొడ్డు రమేష్ జోనల్ కార్యాలయం పట్టణ ప్రణాళికా సూపరువైజరు ఉమామహేశ్వరరావు, ఏఈ స్నేహ, హెచ్ఎం సుధారాణి, ఐసీడీఎస్ సూపరువైజర్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణుల్లో చైతన్యం

భీమునిపట్నం, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో పల్లె ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఎంతో అవగాహన పెంపొందించుకుంటున్నారని భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి అన్నారు. గురువారం మండలంలోని జేవీ అగ్రహారంలో జన్మభూమి-మావూరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను తాము కూడా సద్వినియోగం చేసుకోవాలన్న చైతన్యం ప్రజల్లో కలుగుతోందన్నారు. అనంతరం, కొత్తగా మంజూరైనరేషన్ కార్డులు, పింఛన్లు, సంక్రాంతి చంద్రన్న కానుకలు అందించారు.జడ్పీటీసీ సభ్యుడు ఎస్.అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగరావు, టీడీపీ మండల అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, పార్టీ నాయకుడు యరబాల అనిల్ ప్రసాద్, ఎంపీడీవో కె.హరిప్రసాదరావు, మండల ప్రత్యేకాధికారి సీహెచ్ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ సీడీపీవో డి.వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రేషను కార్డులు పంపిణీ

తగరపువలస, జనవరి 4 : జడ్పీ ఉన్నత పాఠశాల జూట్‌మిల్లు సంక్షేమ భవనంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ముందుగా అందరితో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు జడ్పీ బి.సన్యాసినాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు. రెండు గ్రామసభల్లో 34 రేషన్ కార్డులు, ఇంటి స్థలాల ధ్రువపత్రాలు, చంద్రన్న పండగ కానుకలు పంపిణీ చేశారు. చిట్టివలస ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, భవనాలను మరమ్మతులు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి వచ్చిన 42 వినతిపత్రాలను అధికారులు స్వీకరించారు. అలాగే బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జన్మభూమి ప్రాధాన్యాన్ని వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం

ఆనందపురం, జనవరి 4: ప్రజా సమస్యల పరిస్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆనందపురం జన్మభూమి ప్రత్యేకాధికారి రామరాజు తెలిపారు. మండలంలోని గిడిజాల, ఎల్‌వీపాలెం, పాలవలస పంచాయతీల్లో గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు.గిడిజాలలో పంచాయతీ విస్తరణాధికారి రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కోరాడ రాము మాట్లాడుతూ పంచాయతీలో చాలా మందికి ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ముందుగా వంద మందికైనా ఇళ్లు స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.అధికారులు స్పందించి మంజూరు చేస్తామని హామీఇచ్చారు.అనంతరం గ్రామంలో మంజూరైన కార్డులు, పింఛన్లు, స్కాలర్‌షిప్ పథకానికి సంబంధిచిన ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బి.మణిశంకర్‌నాయుడు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యానారాయణ, సర్పంచ్ కోరాడ రాము, కోరాడ రాజబాబు, ఎంపీటీసీ షిణగం అప్పలరాజు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఎల్‌వీపాలెంలో తహసీల్దార్ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ప్రత్యేకాధికారి వసంతరాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు ఇళ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు.వీఆర్ఓ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు సభ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లొడగల రమణ తదితరులు పాల్గొన్నారు.పాలవలసలో ఎంపీడీవో బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా సర్పంచ్ పాలవలస అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణవేణి

అవగాహన అవసరం

పద్మనాభం, జనవరి4: గ్రామాలలో పని చేస్తున్న సాధికార మిత్రల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకొని వాటిని వినియోగించుకోవాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్, జన్మభూమి కార్యక్రమం జిల్లా ప్రత్యేకాధికారి వైవీ అనురాధ తెలిపారు. మండలంలోని కొవ్వాడ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జన్మభూమి వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. చిన్నారులు ఆలపించిన గేయాలని విని వారిని అభినందించారు. ఈకేంద్రంలో పెంచుతున్న కూరగాయల పంటలను కూడా పరిశీలించారు.

పలువురు లబ్ధిదారులకు చంద్రన్న ఉపకార వేతనాలను, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. విలాస్‌ఖాన్‌పాలెం, అనంతవరం, గంధవరం తదితర గ్రామాలలో కూడా జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమాలలో మండల ప్రత్యేకాధికారి డి.నాగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో సీహెచ్ నిర్మలాదేవి, తహసీల్దారు కె.రమాదేవి, ఏఈ కె.ఉమామహేశ్వరరావు, సర్పంచులు కె.వెంకటలక్ష్మి, బి.సుభద్ర, ఎ.ఉమామహేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు టి.వెంకునాయుడు, అప్పల సూర్యనారాయణ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వినతి

ఉపాధ్యాయులకు సీపీఎస్ పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని మండలంలోని అనంతవరం, కొవ్వాడ తదితర గ్రామాలలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గురువారం వినతి పత్రాలు ఇచ్చారు. జన్మభూమి అధికారులకు వినతి పత్రం ఇచ్చినవారిలో సీపీఎస్ పోరాట కమిటీ సభ్యులు, బి.సూర్యనారాయణ అప్పలరెడ్డి టి.రామకృష్ణ తదితరులు ఉన్నారు.


కొవ్వాడ సభలో ప్రత్యేకాధికారి అనురాధ


గిడిజాలలో పింఛన్లు అందిస్తున్న దృశ్యం

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం,జనవరి4: వరాహలక్ష్మీనృసింహస్వామిని గురువారం దామోదరం సంజీవయ్య లా యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు, గుజరాత్‌లోని అక్షరథామ్ రామ్‌నారాయణ్ దేవాలయ పురోహితులు హరిప్రేమ స్వామి బృందం దర్శించుకున్నారు. దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వీవీఎస్ ప్రసాద్ వారికి సాదర స్వాగతం పలికారు.కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలీయగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అక్షరథామ్ పురోహితుల బృందం సింహాచల దేవస్థానానికి చెందిన నృసింహ వనం సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రకృతి సేద్యం, గోశాల, సోలార్ పవర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు.


అప్పన్న ఆలయంలో అక్షరథామ్ పురోహితులు

వార్తలు

నేడు అనిట్స్‌లో 5జీ వైర్‌లెస్‌పై సదస్సు

తగరపువలస, జనవరి 4: అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9 గంటలకు 5జీ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నామని కళాశాల ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద ఎన్ఐటీ వరంగల్, కేటీ అకాడమీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐఐటీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ పరాక్రియ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని చెప్పారు.

6న వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం, జనవరి 4 : స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా, 6న యువ భారత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని సంస్థ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు. ఈ పోటీల్లో 9, 10, ఇంటర్మీడియెట్ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. 9, 10 తరగతి విద్యార్థులు జూనియర్లుగా, ఇంటర్మీడియెట్ విద్యార్థులు సీనియర్లుగా పరిగణిస్తామన్నారు. స్వామి వివేకానంద బాల్యం-విద్యాభ్యాసం అంశంపై వ్యాసరచన పోటీలు వుంటాయన్నారు. విజేతలకు బహుమతులను 12వ తేదీ వివేకానంద జయంతి రోజున అందజేస్తామన్నారు. ఈ పోటీలు ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9440279928 నంబరులో సంప్రతించాలన్నారు.

అప్పన్న కొండకు పాదయాత్ర


సింహాచలం చేరిన భక్తులు

సింహాచలం,జనవరి4: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామం నుంచి పలువురు సింహగిరికి పాదయాత్ర చేపట్టారు. గురువారం ఉదయం గ్రామంలోని రామాలయం వద్ద సర్పంచ్ దాడి అప్పారావు ఆధ్వర్యంలో రాముడికి పూజలు చేసి సుమారు 200 మంది భక్తులు పాదయాత్ర ప్రారంభించారు. వారు సాయంత్రం 5.30 గంటలకు సింహగిరికి చేరుకున్నారు. స్వామిని దర్శించుని వెనుదిరిగారు.

ఏటీఎం ప్రారంభం

కొమ్మాది, జనవరి 4: మెరుగైన సేవలను అందించేందుకు కొమ్మాది శాఖ వద్ద ఏటీఎంను ప్రారంభిస్తున్నట్టు కోస్టల్ బ్యాంకు జనరల్ మేనేజర్ నీలం సాంబశివరావు అన్నారు. దీనిని గాయత్రి విద్యాపరిషత్ కరస్పాండెంట్, కార్యదర్శి పి. సోమరాజు గురవారం ప్రారంభించారు.

నాయకుల్లో ఐక్యత తీసుకురావాలి

విశాఖ నేతలతో చంద్రబాబు



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'ప్రజల్లో ప్రభుత్వంపై మంచి అభిప్రాయం వుంది. సంక్షేమ కార్యక్రమాల పట్ల సంతృప్తిగా వున్నారు. నాయకుల్లో ఐక్యత తీసుకురావల్సి ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జన్మభూమిలో పాల్గొని గురువారంరాత్రి పోర్టుగెస్ట్‌హౌస్‌కు వచ్చిన చంద్రబాబును పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, అర్బన్ పార్టీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్, అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవింద్ ఇతర నాయకులు కలిసిన వారిలో వున్నారు. ఈ సందర్భగా నగరంలో జన్మభూమి సభల నిర్వహణ, ప్రజల నుంచి స్పందనపై వాసుపల్లి ముఖ్యమంత్రికి వివరించారు. సాయంత్రం వరకు సభలకు ప్రజలు వస్తున్నారని, ప్రతి చోట స్పందన బాగుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వివరించడంతో ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని... ప్రజల నుంచి సానుకూల స్పందన వుందన్నారు. ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి పేదవాడికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే నాయకులు మధ్య సమన్వయం లేదని, వారి మధ్య ఐక్యత తీసుకురావాలని వ్యాఖ్యానిస్తూ వీడియో కాన్ఫరెన్స్‌కు వెళ్లిపోయారు.

విద్యలో రాష్ట్రం అగ్రపథం

- **పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు రూ.5 వేల కోట్లు : మంత్రి గంటా**

చోడవరం, జనవరి 4: విద్యారంగంలో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చోడవరం వచ్చిన ఆయన, టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రెండు కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. రూ.5 వేల కోట్లతో అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20 నుంచి 40 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో డిజిటల్, వర్చువల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు గంటా చెప్పారు. టెక్నాలజీని ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్టు తెలిపారు. క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పీఈటీ, డ్రాయింగ్, క్రాఫ్ట్, డ్యాన్స్ టీచర్లను నియమిస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకానికి చర్యలు చేపట్టామన్నారు. విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు కేటాయించామన్నారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు

కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో వారిపై ఒత్తిడి తగ్గించేందుకు తరగతుల సమయాన్ని కుదించి, అదనపు తరగతులు నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విలేకరుల సమావేశంలో గోవాడ షుగర్స్ చైర్మన్ గూనూరు మల్లునాయుడు, టీడీపీ నేతలు పినపోలు వెంకటేశ్వర్లు, సీతా వెంకటరమణ, చీపురుపల్లి సూర్యనారాయణ, సాలాపు నరసింహమూర్తి, సేనాపతి శ్రీనివాసరావు, జగదీశ్, సిరిపురపు రమేష్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత ఈర్లె శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి అందుకుంటున్న పెందుర్తి క్రీడాకారులు

కొణతాల క్రికెట్ టోర్నీ విజేత పెందుర్తి

అనకాపల్లి టౌన్, జనవరి 4: ఎన్టీఆర్ క్రీడా మైదానంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా పది రోజులు పాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో పెందుర్తి జట్టు విజేతగా నిలిచింది. గురువారం పెందుర్తి, మునగపాక మండలం పాటిపల్లి జట్ల ఫైనల్ పోటీలు జరిగాయి. విజేత పెందుర్తి జట్టుకు పలకా ఎడ్యుకేషనల్ ట్రస్టు తరపున కొణతాల సోదరుడు రఘునాథ్ రూ.30 వేల నగదు, కప్‌ను అందజేశారు. ద్వితీయ బహుమతి కింద పాటిపల్లి బృందానికి రూ.20 వేల నగదు, కప్‌ను బహూకరించారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా సునీల్, ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా రమేష్, ఉత్తమ బౌలరుగా వినోద్‌లకు జ్ఞాపికలను ఇచ్చి రఘునాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పలకా రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్, మున్సిపల్ మాజీ చైర్మన్ యల్లపు చంద్రమోహన్, ప్రముఖ బెల్లం వర్తకుడు కర్రి సన్యాసినాయుడు, మాజీ కౌన్సిలర్లు డీవీ.కృష్ణారావు, బొడ్డేడ శేషు, మడగల శ్రీను, సకల గోవింద, పలకా వరలక్ష్మి, పీలా నాగశ్రీను, నిర్వాహకుడు ఉగ్గిన శ్రీను పాల్గొన్నారు.

నగరంలో మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా సందడి

బీచ్ రోడ్డు, జనవరి 4 : విశాఖకు వచ్చిన మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా -2017 ఇస్మా వోలోడీర్ గురువారం ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేశారు. కాకినాడలో ఓ కార్యక్రమానికి పాల్గొనేందుకు వచ్చిన ఆమె విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా ఆర్కేబీచ్‌లో వున్న పార్కు హోటల్‌లో జస చేసి అక్కడ నుంచి కాకినాడ వెళ్లారు. విమానాశ్రయం నుంచే ఆమెకు స్వాగతం పలికారు. హోటల్ నుంచి నేరుగా ప్రైవేటు వాహనంలో కాకినాడ వెళ్లారు.



తాజంగి రిజర్వాయర్ వద్ద మంచు

మన్యంలో స్థిరంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు

- **పెరిగిన చలి.. తగ్గిన మంచు**
- **లంబసింగిలో 4, చింతపల్లిలో 5.5 డిగ్రీలు నమోదు**
- **మంచు పెద్దగా కురవకపోవడంతో పర్యాటకులు నిరాశ**

చింతపల్లి, జనవరి 4 : విశాఖ మన్యంలో చలి విజృంభిస్తోంది. మంచు ఉధృతి తగ్గినప్పటికీ వణుకు మాత్రం వీడడం లేదు. ఏజెన్సీ వ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదవుతున్నాయి. గురువారం లంబసింగిలో 4, చింతపల్లిలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజంతా చలి తీవ్ర అధికంగానే ఉంది. ఉదయం, సాయంత్రం మంచు కురవడం బాగా తగ్గింది. ఇదిలావుంటే, ఆంధ్రకశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. గురువారం పెద్ద సంఖ్యలో లంబసింగి, తాజంగి, చెరువులవేనం, చింతపల్లికి విచ్చేశారు. అయితే మంచు ప్రభావం కనిపించకపోవడంతో వారంతా కాస్త నిరాశకు గురయ్యారు.



రిజర్వాయర్‌లో సందడి చేస్తున్న పర్యాటకులు

బుధవారం లంబసింగి, చింతపల్లిలలో మంచు పెద్దగా లేకపోయినప్పటికీ, తాజంగి రిజర్వాయర్ వద్ద మంచు ప్రకృతి ప్రేమికులను పలకరించింది. కొంత మంది పర్యాటకులు ముందురోజే లంబసింగికి చేరుకున్నారు. యువకులు రహదారికి దూరంగా పంటపొలాల్లో కార్లను నిలిపి డ్యాన్స్‌లు వేస్తూ, తెగ సందడి చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో రావడం విశేషం.

రేపటి నుంచి హస్తకళల ఉత్పత్తుల మేళా

» ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో 8వ తేదీ వరకు నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న పరశురామ్‌రాజు

సీతంపేట, జనవరి 4 : సెంటర్ ఫర్ భారతీయ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ (సీబీఎండీ) ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు స్వదేశీ ఉత్పత్తుల మేళా, ది క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహక కమిటీ కన్వీనర్, బీజేపీ నాయకుడు ఎంఎంఎస్ పరశురామ్ రాజు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో నిర్వహించనున్న ఈ మేళాలో 170 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం సాయంత్రం మేళాను మంత్రులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, పి.మాణిక్యాలరావు, ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు తదితరులు పాల్గొని ప్రారంభించనున్నట్టు తెలిపారు. భారతీయ కంపెనీలకు చెందిన ఉత్పత్తులు మాత్రమే మేళాలో ఉంచుతున్నట్టు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పీవీఎన్ మాధవ్, చంద్రమౌళి, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ నెల 8న ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి సంతోష్ గంగవర్, బీజేపీ ఆలిండియా జనరల్ సెక్రటరీ మురళీధర్, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సీబీఎండీ సభ్యులు సంపత్, అనిల్, రవితేజ పాల్గొన్నారు.

సిటీ డైరీ

city diary

- గేట్ వే హోటల్‌లో ఉదయం 10 గంటలకు కంప్యూటర్ ఆఫ్ సైన్స్ సదస్సు
- పౌరగ్రంథాలయంలో సాయంత్రం 5.30 గంటలకు ప్రజా స్పందన సమావేశం
- మద్దిలపాలెం ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో ఉదయం 10 గంటలకు సీఐటీయూ ఆధ్వర్యంలో డీసీఐ ప్రైవేటీకరణపై ప్రజాభిప్రాయ సేకరణ
- హోటల్ డైమండ్ పెరల్స్‌లో ఉదయం 10 గంటలకు కరాటే బ్రోచర్ ఆవిష్కరణ
- కళాభారతిలో సాయంత్రం 6 గంటలకు త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు ప్రారంభం

100 బ్యాగుల రడీమేడ్స్ దుస్తుల సీజ్

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : షాలీమార్ ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా తీసుకువచ్చిన రడీమేడ్ బట్టల బ్యాగులను పన్నుల శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎటువంటి రశీదులు లేకుండా 100 బ్యాగులు విశాఖ రైల్వే స్టేషన్‌లో అన్‌లోడ్ చేస్తున్నారని రాష్ట్ర పన్నులశాఖ విశాఖ జాయింట్ కమిషనర్ కె.నాగేంద్రకు సమాచారం వచ్చింది. వెంటనే ఆయన అప్రమత్తమై డాబాగార్డెన్స్ అసిస్టెంట్ మధుసూధనరెడ్డి నేతృత్వంలో డీసీటీవోలు యు.శ్రీనివాస్, పద్మావతిలు దాడిచేసి అక్రమంగా తీసుకువచ్చిన సరుకును రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నారు. పట్టుకున్న సరుకు విలువ ఇరవై లక్షలు వుంటుందని అంచనా వేశారు. కోల్‌కతా నుంచి నాగర్‌కోయల్‌కు రవాణా చేస్తున్నట్టు రైల్వేపార్శిల్ అధికారులకు పత్రాలు సమర్పించిన అజ్ఞాత వ్యక్తులు ఆకస్మికంగా విశాఖలో బ్యాగులు దించేశారు.

దీనిపై అనుమానం వచ్చిన కొందరు వ్యక్తులు పన్నుల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా సరుకుకు సంబంధించి పత్రాలు సమర్పిస్తే విడుదల చేస్తామని లేకపోతే వేలం వేయనున్నట్టు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

రాజాలంకారంలో సింహాద్రినాథుడు



సింహాచలం, జనవరి 4 : ధనుర్మాస రాపత్తు ఉత్సవాలను పురస్కరించుకుని సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిగురువారం సాయంత్రం భక్తులకు రాజాలంకారంలో దర్శనమిచ్చారు. స్వామివారిని ఆలయ అలంకారి కరి సీతారామాచార్యులు నేత్రపర్వంగా తీర్చిదిద్దారు. దేవాలయ హవల్దార్ రాజగోపాల్, అర్చకులు టీపీ రాజీవ్‌లోచన్ సారథ్యంలో స్వామివారి తిరువీధిని సింహగిరి మాడవీధుల్లో వైభవంగా నిర్వహించారు.

వెంకన్నకు నవనీత సేవ



ఎంవీపీ కాలనీ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి గురువారం నవనీత సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన వెన్నతో స్వామి వారిని ప్రత్యేక రీతిని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

క్లిక్ చేస్తే ఉక్కు సమాచారం



ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకున్న స్టీల్‌ప్లాంట్

అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ఉత్పాదక, సేవల రంగంలో దూసుకు పోవడంలో ఎప్పుడూ ముందుండే విశాఖ స్టీల్‌ప్లాంట్ మరో ముందడుగు వేసింది. దేశ ఉక్కు పరిశ్రమల చరిత్రలో తొలిసారి 'ఎంప్లాయి ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ కియోస్కో'ను ఏర్పాటుచేసి చరిత్రకు నాందిపలికింది. ఎంతో శ్రమించి ప్లాంట్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగులు వారి సమాచారంతో పాటు ప్లాంట్‌కు చెందిన సమాచారం అందుబాటులోకి తెచ్చింది. ఈ కియోస్కోల ద్వారా ఎటువంటి శ్రమలేకుండా ఉద్యోగులు సులువుగా తమ పూర్తి సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చు.



స్టీల్‌ప్లాంట్ క్యాపటీడీ వద్ద ఏర్పాటు చేసిన కియోస్కో

- » మొత్తం సమాచారంతో అధునాతన కియోస్కోల ఏర్పాటు
- » ప్రయోగాత్మకంగా రెండు చోట్ల మిషన్లు ప్రారంభం
- » ఉద్యోగి సమాచారంతోపాటు ఉత్పాదక సమాచారం
- » దేశీయ ఉక్కు చరిత్రలో నూతన ఒరవడికి నాంది

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, జనవరి 4: అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ విశాఖ ఉక్కు సొంతం. దేశంలోని ఉక్కు కర్మాగారాల్లోనే అధునాతన పరిజ్ఞానం వినియోగిస్తున్న సంస్థగా స్టీల్ ప్లాంట్‌కు గుర్తింపు ఉంది. అటువంటి స్టీల్‌ప్లాంట్ మరో ముందడుగు వేసింది. ఉత్పత్తికి సంబంధించేకాక మిగిలిన అన్ని విషయాల్లోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి పెద్దపీట వేస్తోంది. దేశంలోని ఉక్కు పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఉక్కు ఉత్పత్తి, ప్రగతిని కూడా ఈ కియోస్కో ద్వారా క్షణాల్లో తెలుసుకోవచ్చు. ప్లాంట్‌లోని క్యాపటీడీ విభాగంలో గత ఏడాది డిసెంబర్ 12న ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్ దీన్ని ప్రారంభించారు. 27న ఉక్కు జనరల్ ఆసుపత్రిలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) కె.సి.దాస్ ప్రారంభించారు. ఇప్పటి వరకు రెండు కియోస్కోలను ఏర్పాటుచేసిన ఉక్కు యాజమాన్యం మరికొన్నింటి ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించింది.

ఏ సమాచారం ముంటుంది?

- ఈ కియోస్కోల్లో ఉక్కు ఉద్యోగుల వ్యక్తిగత సమాచారం, ఉద్యోగ సమాచారం, ఆరోగ్య సమాచారంతోపాటు ప్లాంట్ అభివృద్ధి, ఉత్పత్తి, ఉత్పాదక, ఉక్కు ధరలు వంటి ప్లాంట్‌కు సంబంధించిన అన్ని విషయాలు సులువుగా తెలుసుకోవచ్చు.
- స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, కార్మికుల సమాచారం మొత్తం ఈ కియోస్కోలో అందుబాటులో ఉంటుంది.
- ఉద్యోగి వ్యక్తిగత సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఉద్యోగి ఐడెంటీ నంబర్‌తోపాటు, పిన్ ననంబర్ ఎంటర్ చేయగానే ప్లాంట్‌లో ఎప్పుడు విధుల్లో చేరింది, ఎంతకాలం ట్రైనింగ్ పూర్తిచేశారు, తొలుత ఏ విభాగంలో విధులు నిర్వహించింది, ప్రస్తుతం ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు వంటి పూర్తి సమాచారంతోపాటు పదోన్నతులు, ఉద్యోగి ప్రతిభ అంతా తెలుసుకోవచ్చు.
- ఉద్యోగికి ఎంత జీతం వస్తుంది, కోత ఎంత, ఎన్ని రోజులు విధులు నిర్వహించారు, ఎన్ని సార్లు పర్మిషన్ తీసుకున్నారు వంటి విషయాలతో పాటు బీమా, రుణాల వివరాలు అందుబాటులో ఉంటాయి.
- ఉద్యోగికి ఏడాదిలో కేటాయించిన సెలవులు, వినియోగించినవి, మిగిలిన వివరాలు ఉంటాయి. సెలవు కోసం కియోస్కో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సెలవు మంజూరైంది, లేనిదీ స్టేటస్ కూడా తెలుస్తుంది.
- రుణాలకు ఈ కియోస్కో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పీఎఫ్‌లో ఎంత నగదు నిల్వ ఉంది, రుణం తీసుకుంటే ఎప్పుడు, ఎంత తీసుకున్నారు, బ్యాలెన్స్ ఎంత ఉంది వంటి వివరాలు ఉంటాయి.

ఇలా పనిచేస్తుంది

స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఒక ఐడెంటి నంబర్ ఉంటుంది. వీరికి ఉక్కు యాజమాన్యం పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (పిన్) ఇస్తుంది. ఈ రెండింటి ఆధారంగా ఉద్యోగులు కియోస్కో ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు. ఉక్కు యాజమాన్యం ఇచ్చిన పిన్‌ను ఉద్యోగులు మార్పు చేసుకునే వెసులుబాటు ఉంది బ్యాంక్ ఏటీఎం కార్డు పిన్‌లా దీని పిన్ కూడా మార్చుకోవచ్చు.

ఎక్కడి నుంచైనా...

ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్‌లో రెండు కియోస్కోలు ఏర్పాటు చేశారు. ఈ రెండు కియోస్కోల ద్వారా ఉద్యోగుల సమాచారం తెలుసుకోవడంతోపాటు సెలవుల విషయమై ఎక్కడ నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

- ఉక్కు ఉద్యోగి ఆరోగ్యంతోపాటు వారి కుటుంబ సభ్యుల సమాచారం తెలుసుకోవచ్చు. ఆసుపత్రికి ఎప్పుడు వెళ్లాం, రక్తం, బీపీ, షుగర్ పరీక్షల వివరాలు, ఎక్స్‌రేల సమాచారం ఉంటుంది. ఉక్కుజనరల్ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు పొందిన చికిత్స వివరాలు కూడా ఉంటాయి.

పూర్తి రక్షణ



ఉద్యోగి తమ గుర్తింపు నంబర్, పిన్ నంబర్ ఆధారంగానే ఈ కియోస్కో పనిచేస్తుంది. ఎవరు పడితే వారు సమాచారం తెలుసుకోలేరు. పూర్తి రక్షణ కూడా ఉంది. ఈ కియోస్కో వల్ల చాలా సులువుగా సమాచారం తెలుసుకోవచ్చు. గతంలో ఏ సమాచారం కావాలన్నా మా విభాగ అధికారి కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎక్కడ నుంచైనా సేవలు పొందవచ్చు.

- టి.ఎస్.ప్రకాష్‌రావు, కేంద్ర భద్రతా కమిటీ సభ్యుడు

ఉద్యోగికి అన్ని సదుపాయాలు



ఉద్యోగికి అన్ని సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో మేము ముందుకు సాగుతున్నాం. ఉద్యోగుల సదుపాయాలు, వారి సంక్షేమంపై యాజమాన్యం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. కియోస్కో ఏర్పాటు వల్ల ఉద్యోగులు చాలా సులువుగా, సమయం వృథాకాకుండా సమాచారం తెలుసుకోవచ్చు. టెక్నాలజీ ఏ విధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో వినియోగిస్తున్నారనేందుకు ఇది ఓ ఉదాహరణ.

- మంత్రి రాజశేఖర్, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి



స్టీల్‌ప్లాంట్‌లో కియోస్కోను ప్రారంభిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్

నూతన ఒరవడికి నాంది



స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం నూతన ఒరవడికి నాంది పలకనుంది. టెక్నాలజీ అందిపుచ్చుకుని ఉద్యోగులు సులభంగా సేవలు పొందేందుకు యాజమాన్యం కృషి చేస్తున్న అభినందనీయం. ఈ కియోస్కోల ద్వారా అన్ని విషయాలను ఉద్యోగి చాలా సులువుగా తెలుసుకోవచ్చు. టెక్నాలజీ వినియోగించడంలో స్టీల్‌ప్లాంట్ ముందంజలో ఉంది.

- కాటం ఎస్.చంద్రరావు, ఉక్కు అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి

చాలా గర్వంగా ఉంది



స్టీల్‌ప్లాంట్‌లో తొలిసారి ఈ కియోస్కోను ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉంది. గతంలో ఏ సమాచారం కావాలన్నా అధికారుల వద్దకు వెళ్లి వచ్చేది. సమయం వృథాతో పాటు అధికారులు అందుబాటులో లేకపోతే ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

- ఆర్.జగదీష్‌కుమార్, టీపీపీ విభాగం ఉద్యోగి

వృద్ధ దంపతులకు పుత్రశోకం

- » ప్రమాదాల్లో ముగ్గురు కొడుకులూ మృతి
- » పెళ్లీడుకొచ్చాక ఒక్కొక్కరినీ కబళించిన మృత్యువు
- » తలకొరివి పెట్టాల్సిన వారికే చితి పేర్చాల్సిన దుస్థితి
- » ముదిమి మీదపడగా మిగిలిన కడుపుకోత
- » మౌనంగా కుమిలిపోతున్న దంపతులు
- » ఇక మాకా దేవుడే దిక్కని నిర్వేదం
- » ఆయన నిర్ణయం ఎలా ఉంటే అలాగే జరగనీ అని వ్యాఖ్యానం


ఇది కన్నీటి కథ అంతులేని వ్యథ



గణపతిరావు, అప్పలనర్సమ్మ



ఉమ



మధు



రమేష్

విధి వంచితులు ఈ దంపతులు

'ఎక్కడో దూరాన కూర్చున్నావు...ఇక్కడ మా తలరాతలు రాస్తున్నావు...చిత్రమైన గారడీ చేస్తున్నావు.... తమాష చూస్తున్నావు'...వారి జీవితాన్ని తరచిచూస్తే ఈ సినీ గేయరచయిత వర్ణన అక్షర సత్యమని పిస్తుంది. ముగ్గురు కొడుకులు పుట్టారని మురిసిపోయారు. వారి భవిష్యత్తు కోసం నగరానికి వలస వచ్చారు. కొడుకులు ఉన్నత చదువులు చదవక పోయినా జీవితంలో స్థిరపడి తమ కాళ్లపై తాము నిలబడడంతో పొంగిపోయారు. వారిని ఓ ఇంటి వారినిచేసి శేషజీవితాన్ని కొడుకులు, కోడళ్లు, మనవళ్లతో హాయిగా గడిపేద్దామని కలలు గన్నారు. వారు అనుకున్నది ఒకటి. విధి తలచింది మరొకటి. ఇంట్లో మరణమృదంగం ప్రారంభమయింది. ఒక్కో కొడుకుని మృత్యువు కబళించింది. చివరికి మిగిలింది వృద్ధ దంపతులే. చుట్టూ అంధకారం...దిక్కుతోచని స్థితిలో 'తమకే ఎందుకిలా...' అని తల్చుకుంటూ కుమిలికుమిలి రోదిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

తల్లిదండ్రుల జీవితానికి బిడ్డలే భరోసా. ముదిమి మీదపడినపుడు, వార్ధక్య సమస్యలు ఎదుర్కొన్నప్పుడు పిల్లలు ఉన్నారన్న నమ్మకం తల్లిదండ్రులు ప్రశాంతంగా జీవితాన్ని కొనసాగించేందుకు భరోసాగా నిలుస్తుంది. పున్నామ నరకం నుంచి తప్పించేందుకు ఒక్క కొడుకు చాలు. కానీ వారికి ముగ్గురు కొడుకులు. ఇక తమ జీవితానికి ఏ లోటూ లేదని భావించేవారు. 'మీ కేంటి... బంగారంలాంటి ముగ్గురు బిడ్డలు' అంటూ తెలిసిన వారు వ్యాఖ్యానిస్తుంటే ఆ వృద్ధ దంపతులు లోలోన పొంగిపోయే వారు. తామెంతో అదృష్టవంతులమని మురిసిపోయేవారు. వారు ఆశించింది ఒకటి. విధి శాసించింది మరొకటి. పెళ్లీడు కొచ్చాక ఒక్కో కొడుకుని ప్రమాదాల రూపంలో మృత్యువు కబళిస్తుంటే వారు నిస్సహాయులే అయ్యారు. ఎందుకలా జరుగుతోందో, తామేం తప్పుచేశామో అర్థంకాని స్థితిలోనే ముగ్గురు బిడ్డలూ కనుమరుగైపోయారు. ఇప్పుడు మిగిలింది ఆ వృద్ధ దంపతులే. ఇది దేవుని శాపమా....తమ పాపమా అన్నది అర్థంకాక కుమిలి కుమిలి రోదిస్తున్నారు. వెలుతులోనే ఉన్నా చీకటి కమ్ముకున్న ప్రపంచంలో 'ఇంకా తామెవరి కోసం బతకాలి' అంటూ కనిపించని ఆ దేవుడిని వేదనా భరిత హృదయంతో ప్రశ్నిస్తున్నారు. పోతినమల్లయ్య పాలెంలో నివాసం ఉంటున్న దురగాసి గణపతిరావు (65), అప్పలనర్సమ్మ (60) దంపతుల దీనగాథ ఇది. పదకొండేళ్ల క్రితం అంటే 2006లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కొడుకు దూరమయ్యాడు. సరిగ్గా రెండేళ్ల తరువాత మరో కొడుకుని ప్రమాదం పొట్టన పెట్టుకుంది. కనీసం మూడోవాడైనా మిగిలాడనుకుంటే గత ఏడాది డిసెంబర్ 29న ఆ ఆశను భగవంతుడు చెరిపేశాడు. ప్రమాద వశాత్తు మట్టిపెల్లలు జారిపడిన ఘటనలో చివరి కొడుకు ఊపిరి ఆగిపోవడంతో ఆ దంపతుల శోకం వర్ణనాతీతం. 'భగవంతుడుతమనే ఎందుకీ భూమ్మీద మిగిల్చాడంటూ' అంటూ కనిపించిన వారందరినీ ప్రశ్నిస్తున్న వారి ఆవేదన వారి మాటల్లోనే...

పిల్లల భవిష్యత్తే చుక్కానిగా...

మాది విజయనగరం జిల్లా బోగాపురం మండలం నందిగాం గ్రామం. మాకు ముగ్గురు కొడుకులు. పెద్దవాడు ఉమామహేశ్వరరావు, రెండో వాడు మధు, మూడో వాడు రమేష్. మాది వ్యవసాయ కుటుంబం. కోట్ల విలువైన ఆస్తులు లేకపోయినా కొడుకులే వెలకట్టలేనంత సంపదని మురిసిపోయే వాళ్లం. పెద్దవాడు ఉమామహేశ్వరరావు పదో తరగతి పూర్తి చేయగానే ఏ కళాశాలలో చేర్చితే వాడి భవిష్యత్తు బాగుంటుందన్న చర్చ వచ్చింది. ఊర్లో కంటే విశాఖ వెళితే ఎక్కువ కళాశాలలుంటాయని, పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పలువురు సూచించడంతో మాకూ అదే సరైనదని అనిపించింది. మధురవాడలో బంధువులు ఉండడంతో ఇరవై ఏళ్ల క్రితం పిల్లల్ని తీసుకుని పోతినమల్లయ్యపాలెం వచ్చాం. ఓ ఇల్లు అద్దెకు తీసుకుని మకాం పెట్టాం. జాతర పక్కనే ఒక పాన్‌షాప్ పెట్టుకుని జీవనం ప్రారంభించాం. ఇంటర్ వరకూ చదివి తర్వాత ముగ్గురు పిల్లలూ సివిల్ కాంట్రాక్టర్‌లుగా వ్యాపారాల్లో స్థిరపడడంతో తమ నిర్ణయం సరైనదేనని మురిసిపోయాం. పిల్లలకు పెళ్లీడు వస్తుండడంతో మంచి సంబంధాలు చూసి వారిని ఓ ఇంటివారిని చేసి మా బాధ్యత తీర్చుకోవాలని భావించాం. ఇంతలోనే విధికి కన్నుకుట్టింది. మా కుటుంబంపై పగబట్టింది. ప్రమాదాల రూపంలో మా కొడుకుల్ని ఒక్కొక్కరినీ పొట్టన పెట్టుకుంది. సరిగ్గా పన్నెండేళ్ల క్రితం మా ఇంట మరణ మృదంగం మొదలయింది. మా బిడ్డల్ని ఒక్కొక్కరినీ పొట్టన పెట్టుకుంది. వేర్వేరు ప్రమాదాల రూపంలో ప్రాణాలు కబళించింది. చేతికి అందుకొచ్చిన కొడుకులు అందనంత దూరానికి తరలిపోయాక ఇక మాకు మిగిలింది శోకమే అంటూ గుండెలవిసేలా రోదించారు. మా కష్టం పగవారికి కూడా వద్దు.

రెండు గంటలు నరకం



మా జీవితాలకు చివరి ఆశ వాడే. వాడికీ ఏదో ప్రమాదం జరిగిందని తెలియగానే గుండె ఆగినంత పని అయింది. ఆఖరి కొడుకు రమేష్‌కు ఉప్పాడ వద్ద ప్రమాదం జరిగిందని బంధువులు ఫోన్ చేసి చెప్పారు. ఏం జరిగిందని అడిగితే పెద్ద ప్రమాదం ఏదీ లేదన్నారు. నా మనసు ఎందుకో కీడు శంకించింది. ఆ సమయానికి మావారు ఇంట్లో కూడా లేరు. ఫోన్ చేస్తే పనిచేయలేదు. ఎవరికి చెప్పాలో, ఎవరిని అడగాలో తెలియక రెండు గంటల పాటు నరకం అనుభవించాను. చివరికి మా వారు ఇంటికి రాగానే సమాచారం అందించాను. ఏం కాదులే...అని చెప్పి కేజీహెచ్‌కి తీసుకువెళ్లారు. తీరా వెళ్లాక నా భయమే నిజమయింది. వినకూడని వార్త విన్నాక కుప్పకూలిపోయాను. గుండె పగిలేలా ఏడ్చాను.

- దురగాసి అప్పలనర్సమ్మ

2006, జనవరి 22 మాకు కాళరాత్రి

దాదాపు పన్నెండేళ్ల క్రితం 2006, జనవరి 22వ తేదీ రాత్రి మాకు కాళరాత్రి. మా రెండో అబ్బాయి మధు (23) ఆ రాత్రి మల్కాపురంలో పరస జరుగుతుంటే మోటారు సైకిల్‌పై వెళ్లాడు. 23న తెల్లవారు జామున తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. వాడి చివరి చూపు కూడా దక్కకపోయే దేమో. కానీ మా పాన్‌షాప్‌లో అప్పుడప్పుడూ వాడు కూర్చోవడం, విశాఖ ఉత్సవ్‌లో భాగంగా జాతర వద్ద బందోబస్తు నిర్వహించే ఓ కానిస్టేబుల్‌తో వాడికి ఆ విధంగా పరిచయం ఏర్పడడంతో అతనిచ్చిన సమాచారం వల్లే మాకు కడసారి చూపైనా దక్కింది. ప్రమాదం జరిగిన తర్వాత బాధితుడు ఎవరో తెలియక అంతాఅయ్యో అని చూస్తుండిపోయారు. స్థానికుల సమాచారం మేకు తొలుత మల్కాపురం ఈఎస్ఐ ఆసుపత్రికి, ఆ తర్వాత కేజీహెచ్‌కి తరలించారు. ఆ సమయంలో మధుని గుర్తుపట్టిన కానిస్టేబుల్ పీఎంపాలెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మా బంధువులకు తెలిపారు. కానిస్టేబుల్ గుర్తుపట్టకపోతే మధు మరణవార్త మాకు తెలిసుండేది కాదేమో.


పెద్ద కొడుకు మరణం మరీ ఘోరం

ఇక మా పెద్ద కొడుకు ఉమ మృతి మర్చిపోలేని ఘోరం. 2008, జూలై 11న ఉదయం 11 గంటల సమయంలో మా బంధువుల అబ్బాయి (అప్పనర్సమ్మ అక్క సీతారత్నం కొడుకు) రాజు ఇంటికి వచ్చాడు. వాడితో కలిసి మా పెద్ద కొడుకు ఉమ క్యారేజీ పట్టుకుని పనికి వెళ్లిపోయాడు. సాయంత్రం ఆరు గంటల సమయంలో రాజు ఫోన్ చేశాడు. 'బాబాయ్ ఫోన్ తీయడం లేదు పిన్ని...ఉమకి ఏదో ప్రమాదం జరిగిందట' అంటూ అప్పలనర్సమ్మకు చెప్పాడు. ఎందుకో భయం వేసింది. మా వారికి ఫోన్‌చేసి విషయం చెప్పాను. అప్పటికే మా బంధువులంతా ఇంటికి చేరుకున్నారు. పెద్ద ప్రమాదం ఏమీ లేదంటూనే కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడకి వెళ్లిన తర్వాత ఉమ మృతి చెందాడని తెలిసి గుండెపగిలింది. అనంతగిరి వద్ద లే అవుట్ కోసం భూమి చదును చేస్తుండగా రెండు లారీలు ఒకేసారి వెనక్కి వస్తుండగా గమనించక పోవడంతో వాటి మధ్యన ఉమ చిక్కుకుని నుజ్జునుజ్జయిపోయాడు. కొన ఊపిరితో కేజీహెచ్‌లో చేర్పించగా అక్కడ ప్రాణం పోయింది. అప్పటికి రెండేళ్ల క్రితమే రెండో కొడుకుని కోల్పోయాం. ఆ విషాదం నుంచి తేరుకోక ముందే మరో కొడుకు దూరమవ్వడంతో ఇక మా ఆవేదన ఎవరికి చెప్పుకోం. ఈ ఘటన మమ్మల్ని మరింత కుంగదీసింది.

ఒక్కడైనా మిగిలాడనుకుంటే...

ముగ్గురు కొడుకుల్లో ఇద్దరిని మృత్యువు మింగేసింది. కనీసం ఒక్కడైనా మిగిలాడని ఆశలన్నీ వాడిపైనే పెట్టుకున్నాం. రమేష్‌కు మూడు పదుల వయసు దాటడంతో పెళ్లి ప్రయత్నాలు మొదలు పెట్టాం. వాడు సివిల్ కాంట్రాక్టర్‌గా స్థిరపడడంతో కొద్దికాలం క్రితమే సొంతిల్లు కట్టుకున్నాం. ఇక, వాడికి పెళ్లిచేసేసి ప్రశాంతంగా శేషజీవితాన్ని గడిపేద్దామనుకుని సంబంధాలు వెతుకుతున్నాం. ఉప్పాడ వద్ద యూజీడీ పైపులైన్ పనుల కాంట్రాక్టు ఇటీవల వచ్చింది. డిసెంబర్ 29వ తేదీన పనులు పర్యవేక్షించేందుకు అక్కడికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు మట్టిపెళ్లలు జారిపడిన ఘటనలో రమేష్ మృత్యువాత పడ్డాడు. మట్టి శిథిలాల కింద చిక్కుకుపోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందగానే మా మనసు కీడు శంకించింది. చివరి ఆశనైనా బతికించు స్వామీ అని కనిపించిన దేవుళ్లందరినీ వేడుకున్నాం. మా మొర ఏ దేవుడూ ఆలకించలేదు. మా భయమే నిజమైంది. మిగిలిన వాడు దూరమయ్యాడు. మమ్మల్ని ఒంటరివాళ్లను చేసి వెళ్లిపోయాడు.

మా కష్టం పగవారికి కూడా వద్దు



ఏ కొడుకులను చూసి మేము సంతోషంతో పొంగిపోయే వాళ్లమో వాళ్లెవరూ మాకు లేకుండా పోయారు. మా తుదిశ్వాస వరకు వెన్నుదన్నుగా ఉండాల్సిన కొడుకులు ఒక్కొక్కరుగా కళ్లముందే ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎవరి భవిష్యత్తు కోసం సొంతూరు వదిలి నగరానికి వచ్చామో వారే లేకుండా పోయారు. నిస్సహాయులుగా మిగిలిపోయాం. మాలాంటి కష్టం పగవారికి కూడా రాకూడదు. ఎందుకు బతకాలో తెలియక పోయినా భగవంతుడు ఏం చేయాలనుకుంటున్నాడో... ఏమో. ఎలా రాసిపెట్టి ఉంటే అలా జరుగుతుంది.

- దురగాసి గణపతిరావు

సినిమా గైడ్



- **సారథి :** విమ్యాక్స్-3, మౌర్య (గోపాలపట్నం)
- **శ్రీ చిలుకూరి బాలాజి :** శ్రీలీలామహల్
- **అమెజాన్ అడ్వెంచర్ (తెలుగు) :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టూ కంట్రీస్ :** జోతి
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **ఒక్క క్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఖాకి :** వెంకటేశ్వర స్ర్కీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	36	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	34
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	12	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	12
బీరకాయలు	48	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	40
బరబాటి	28	ఉల్లిపాయలు (కర్నూలు)	40
బీన్స్	36	టమాటా	10
బీన్స్‌పిక్కలు	60	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	20	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	26	క్యాప్సికమ్	
		కర్రపెండలం	18
వంకాయలు (నలుపు)	22	పెండలం	24
		చిక్కుడు	52
వంకాయలు (వెల్లంకి)	30	దేవుడు చిక్కుడు	32
క్యారట్	36	పచ్చిబఠాని	46
క్యాబేజీ	15	వెల్లుల్లి	42
క్యాబేజీ (అరకు)	16	కాలీఫ్లవర్	12
కాప్సికమ్	30	మిర్చి (నలుపు)	28
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	22
దోసకాయలు	18	మిర్చి (బజ్జీ)	34
కీరదోస	16	ముల్లంగి	16

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	109.00	95.00
విత్ స్కిన్	158.00	160.00
స్కిన్ లెస్	180.00	170.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	395
విజయనగరం	399
శ్రీకాకుళం	399

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు జంబ్లింగ్

- ఫిబ్రవరి ఒకటి నుంచి ప్రాక్టికల్స్
- 75 కేంద్రాల్లో నిర్వహణ
- ఈ నెల 27న ఎథిక్స్, 29న పర్యావరణ పరీక్ష

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

ఇంటర్ ప్రాక్టికల్స్ జంబ్లింగ్ విధానంలో నిర్వహించనున్నారు. వచ్చే నెల ఒకటి నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్‌కు జిల్లాలో మొత్తం 75 కేంద్రాలు ఏర్పాటు చేశారు. గత ఏడాది 69 కేంద్రాల్లో ప్రాక్టికల్స్ నిర్వహించగా, ఈ సంవత్సరం మరో ఆరు కేంద్రాలు కొత్తగా గుర్తించారు. ఈ ఏడాది ప్రాక్టికల్స్ కేంద్రాల్లో 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎనిమిది ఎయిడెడ్, మూడు కాంపోజిట్, వేములపూడి మోడల్ స్కూలు, ఆరు సోషల్‌వెల్ఫేర్, మూడు ట్రైబల్ వెల్ఫేర్, 31 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. ఈ పర్యాయం కార్పొరేట్ విద్యాసంస్థల కంటే మౌలిక సదుపాయాలున్న ప్రైవేటు జూనియర్ కళాశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రాక్టికల్స్‌కు 30,834 మంది ఎంపీసీ, 7286 మంది బైపీసీ విద్యార్థులు హాజరవుతారు.

ఈ ఏడాది అనంతగిరి, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, పెదబయలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు అక్కడే ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే వాటిని సెల్ఫ్ కేంద్రాలు మంజూరు చేశారు. ఈ పర్యాయం ప్రాక్టికల్స్‌కు ప్రశ్నపత్రాలు ఆన్‌లైన్‌లో సరఫరా చేస్తున్నారు. ప్రతి పరీక్షాకేంద్రం ప్రిన్సిపాల్ సెల్‌ఫోన్‌కు పరీక్ష జరిగే రోజు ఉదయం ఓటీపీ నంబరు ఇస్తారు. దాని ప్రకారం ప్రశ్నపత్రం వస్తుంది. ప్రశ్నపత్రంలో ప్రశ్నలను సంబంధిత ఇన్విజిలేటరకు సమాచారం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జంబ్లింగ్ విధానం అమలు చేసున్నా గత ఏడాది కొన్ని చోట్ల అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ విధానం అమలు చేస్తున్నారు.

వార్షిక పరీక్షలకు 103 కేంద్రాలు

ఫిబ్రవరి 28 నుంచి జరగనున్న ఇంటర్ థియరీ పరీక్షలకు 103 కేంద్రాలు గుర్తించారు. వీటిలో 24 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎనిమిది ఎయిడెడ్, మూడు కాంపోజిట్ కళాశాలలు, రెండు మోడల్ స్కూళ్లు, ఆరు సోషల్ వెల్ఫేర్, మూడు ట్రైబల్ వెల్ఫేర్, 57 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. కేటగిరీ వారీగా పరిశీలిస్తే నగరంలో 59, మైదానంలో 34, ఏజెన్సీలో 10 వున్నాయి. జిల్లాలో సమస్యా కేంద్రాలు ఎనిమిది కాగా, ఒక చోట సెల్ఫ్ సెంటర్ ఇచ్చారు. ప్రథమ సంవత్సరం 52,957, ద్వితీయ సంవత్సరంలో 53,441 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

ఎథిక్స్ పరీక్ష తప్పనిసరి

కాగా ప్రథమ ఏడాది విద్యార్థులకు ఈ నెల 27న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, 29న పర్యావరణ పాఠ్యంశానికి పరీక్ష నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్, తరువాత థియరీ పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్ఐవో టి.నగేష్ తెలిపారు. హ్యూమన్ వాల్యూస్, పర్యావరణ పరీక్ష ప్రతి విద్యార్థి రాయాల్సిందేనని పేర్కొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

- నెల రోజుల కిందటే వివాహం
- నాతయ్యపాలెం శ్మశానవాటిక సమీపంలో ప్రమాదం



కుమార్ పెళ్లినాటి ఫొటో



కుమార్ (ఫైల్‌ఫొటో)

అక్కిరెడ్డిపాలెం, జనవరి 4 : జాతీయ రహదారిపై నాతయ్యపాలెం శ్మశాన వాటిక సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు గురువారం మృతి చెందాడు. మృతుడికి నెల కిందటే వివాహం అయింది. వివరాలిలా ఉన్నాయి.

అక్కిరెడ్డిపాలేనికి చెందిన కాండూరి ప్రసన్న కుమార్ (21)కు గత ఏడాది డిసెంబర్ 7న ఝాన్సీలక్ష్మితో వివాహమైంది. స్థానిక ఆటో కన్సల్టెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న కుమార్ బుదవారం సాయంత్రం ఒంట్లో బాగాలేదని, షీలానగర్‌లోని డెయిరీ ఆస్పత్రికి చికిత్స కోసం వెళుతున్నట్టు ఇంట్లో చెప్పి వెళ్లాడు. నాతయ్యపాలెం శ్మశాన వాటిక వద్దకు వచ్చేసరికి అదే దిశలో వస్తున్న రొయ్యల లోడు లారీ కుమార్ ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో తల, కాళ్లకు తీవ్ర గాయాలైన కుమార్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతు గురువారం సాయంత్రం మృతి చెందాడు. వివాహమై నెల రోజులు కాకమునుపే కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అక్కిరెడ్డిపాలెంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్ద రుషికొండలో కారు బీభత్సం

- ద్విచక్ర వాహనం, ఆగి ఉన్న కారుకు ఢీ
- అపస్మారక స్థితితో ఇద్దరు
- కేజీహెచ్‌లో చికిత్స
- పోలీసుల అదుపులో ప్రమాదానికి కారకులైన నలుగురు విద్యార్థులు

సాగర్‌నగర్ : అతి వేగంగా దూసుకొచ్చిన కారు గురువారం మధ్యాహ్నం పెద్ద రుషికొండ బస్సుషెల్టర్ సమీపంలో ఓ ద్విచక్ర వాహనాన్ని, ఆగి ఉన్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు, యువతికి తీవ్ర గాయాల పాలై అపస్మారక స్థితిలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

భీమిలి వైపు నుంచి వేగంగా వస్తున్న కారు పెద్దరుషికొండ వద్ద అదుపుతప్పి అదేమార్గంలో పయనిస్తున్న ద్విచక్రవాహనాన్ని, ఆగి వున్న కారును బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై వెనుక కూర్చున్న సాయిబాబా అనే యువకుడికి తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న యువకుడుకి గాయాలయ్యాయి. అలాగే ఆగి వున్న కారులో ఉన్న ప్రవల్లిక నడుము విరిగి అపస్మారక స్థితికి చేరుకుంది. వీరు స్టీల్‌ప్లాంట్ ప్రాంతానికి చెందిన వారు. ప్రమాదానికి కారణమైన కారు అంతటితో ఆగకుండా కొత్తగా నిర్మిస్తున్న డివైడర్ ఢీకొట్టి మూడు సార్లు పల్టీలు కొట్టింది. ప్రమాదానికి కారణమైన కారు టైరు పేలిపోగా, అందులో వున్న విద్యార్థులు కారును వదిలి పారిపోయారు. పోలీసులకు ప్రమాదానికి కారణమైన కారులో ఒక విద్యార్థికి చెందిన గుర్తింపు కార్డు దొరికింది. పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.



ప్రమాదానికి గురైన కారు

దొంగిలించిన కారుతో ప్రమాదం

ఈ ప్రమాదానికి కారణమైన అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన చోరీకి గురైన మెడికల్ షాపు యజమాని కారుగా పోలీసులు భావిస్తున్నారు. నాలుగో టౌన్ పోలీసుస్టేషన్‌లో ప్రమాదానికి కారణమైన కారు చోరీకి గురైందనే ఫిర్యాదు వుంది. పరారైన నలుగురు విద్యార్థులు ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థులు అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

కాగా, ఆ నలుగురు పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. నలుగురు విద్యార్థులను పోలీసులు రహస్యంగా విచారిస్తున్నట్టు సమాచారం.

సంక్షిప్తం

మినీ వ్యాన్ ఢీకొని రైల్వే టెక్నీషియన్ మృతి

తాటిచెట్లపాలెం, జనవరి 4 : నడచి వెళుతుండగా మినీ వ్యాన్ ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలైన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. రాంమూర్తి పంతుల పేట సమీపం పైడమాంబ కాలనీ వద్ద బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. రైల్వేలో టెక్నీషియన్‌గా పని చేస్తున్న సనపల అమ్మాజీ (52) రామ్మూర్తిపంతులపేట సమీపం పైడమాంబ కాలనీ వద్ద బుధవారం ఉదయం నడుచుకుని వెళుతుండగా వెనుక నుంచి మినీ వ్యాన్ ఢీకొంది. తీవ్ర గాయాల పాలైన అమ్మాజీని ఓ ఆస్పత్రికి తరలించగా బుధవారం రాత్రి మృతి చెందింది. ప్రమాదానికి కారకుడైన డ్రైవరును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హెచ్‌సీ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పై నుంచి పడి యువకుడి మృతి

మధురవాడ : జీవీఎంసీ నాలుగో వార్డు పరిధిలో మూడో అంతస్థు నుంచి గురువారం జారిపడి ఒక యువకుడు మృతి చెందాడు. పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహసముదాయం మూడో అంతస్థులో పిట్టగోడపై కూర్చున్న వి.గౌరినాయుడు(30) పట్టు తప్పి కిందకు పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యకు తెలియకుండా కుమారుడిని అపహరించిన తండ్రి

- కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించిన వన్‌టౌన్ పోలీసులు

మహారాణిపేట : కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యకు తెలియకుండా నాలుగు నెలల శిశువును భర్త ఎత్తుకొచ్చాడు. వన్‌టౌన్ పోలీసులు అతడితో పాటు భార్యకు కౌన్సెలింగ్ నిర్వహించి గురువారం బాలుడిని అప్పగించారు. విజయనగరానికి చెందిన షేక్ బాషా కుటుంబ కలహాల నేపథ్యంలో గత నెల 26న భార్య షేక్ ఆజ్మీర్‌కు తెలియకుండా ఇంటి నుండి తన నాలుగు నెలల మగశిశువును తీసుకొని విశాఖ నగరానికి వచ్చాడు. అనంతరం వన్‌టౌన్ పరిధిలోని రెల్లి వీధిలో వడ్డాది దుర్గా, సంధ్య అనే ఇద్దరు మహిళలకు శిశువును అప్పగించి పది నిమిషాల్లో వస్తానని చెప్పి వెళ్లాడు. తిరిగి రాలేదు. దీంతో సంధ్య, దుర్గ వన్‌టౌన్ పోలీస్టేషన్‌కు సమాచారం అందించారు. అదే సమయంలో.. శిశువు తల్లి అజ్మీర్ విజయనగరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విజయనగరం పోలీసులు బాషాను అదుపులోకి తీసుకొని విచారించగా, విశాఖలో తన కుమారుడు ఉన్నట్టు తెలిపాడు. విశాఖ చేరుకుని కుమా రుడి గురించి ఆరాతీయగా, అతడి వైఖరి చూసి అనుమానం కలిగిన పోలీసులు భార్య, కుటుంబ సభ్యులను తీసుకురావాలని చెప్పారు. గురువారం బాలుడి తల్లి వచ్చి చెప్పడంతో వన్‌టౌన్ పోలీసులుతల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిబిడ్డను అప్పగించారు.

ముందుంది ప్రమాదం.. జర జాగ్రత్త



- బ్లాక్ జోన్లను గుర్తించేలా హెచ్చరిక బోర్డుల ఏర్పాటు
- ఐదు వందల మీటర్ల పరిధిలో ప్రతి వంద మీరట్లకు బోర్డు
- వాహనచోదకులను అప్రమత్తం చేసేలా చర్యలు
- ఎన్ఏడీ కేంద్రంగా ట్రయల్
- ఫలితాల ఆధారంగా జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసే యోచనలో అధికారులు

విశాఖ-పశ్చిమం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'బ్లాక్ జోన్ హెడ్.. గో స్లో..' అంటూ హెచ్చరిక బోర్డులు జాతీయ రహదారిపై ప్రత్యక్షమవుతున్నాయి. రహదారి భద్రతలో భాగంగా ప్రమాదాల నివారణకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇచ్ఛాపురం నుంచి తడ వరకు జాతీయ రహదారిపై ప్రమాదకర ప్రదేశాలపై అధికారులు అధ్యయనం చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, పోలీసు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, ఇంజనీర్లు సంయుక్తంగా నిర్వహించిన ఈ సర్వే రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో పూర్తి చేశారు. ప్రమాదకర మలుపులు, తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ జోన్లు), స్కూల్ జోన్లు, గ్రామ రహదారులు కలిసే జంక్షన్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే కేంద్రాలు.. ఇలా అనేక అంశాలతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. సమస్యలతో పాటు వాటి పరిష్కార మార్గాలను అందులో పొందుపరిచారు. దీంతో నిధులు ఆధారంగా ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు.

హైవేలో ప్రమాదాల నియంత్రణ

తొలి దశలో జాతీయ రహదారిలో ప్రమాదాల నియంత్రణకు నగర అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా హైవేలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న జంక్షన్లను వాహన చోదకులు గుర్తించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశం నుంచి ఐదు వందల మీటర్ల పరిధిని బ్లాక్ జోన్‌గా పరిగణిస్తారు. వాటిని వాహన చోదకులు గుర్తించలేక వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను పాటించక ప్రమాదాలకు గురవుతున్నారు. అధిక సందర్భాల్లో మృత్యువాత పడుతున్నారు. అందువల్ల తొలి విడతగా ఈ అంశంపై దృష్టి సారించారు. హైవేపై ఆర్ అండ్‌బీ నుంచి ఎన్ఏడీ జంక్షన్ సమీపం వరకు ఈ మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ముందున్నది ప్రమాదకర ప్రదేశమని, నెమ్మదిగా వెళ్లాలని సూచించే బోర్డులు రహదారి మధ్యలో కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రతి వంద మీటర్లకు ఒక బోర్డు చొప్పున వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఒక బోర్డు డ్రైవరు చూడలేకపోయినా.. మరో నాలుగు వందలు, మూడు వందలు, రెండు వందలు, వంద మీటర్ల దూరంలో డేంజర్ జోన్ ఉన్నట్టు అందులో పేర్కొన్నారు. తద్వారా డ్రైవర్ అప్రమత్తమవుతాడని, ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్ఏడీ నాలుగు రోడ్ల కూడలిలో ఇప్పటివరకు అత్యంత భయానక రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని ముందుగా ఈ జంక్షన్ పరిధిలో బోర్డులు ఏర్పాటు చేశారు. వీటి ఫలితాలు ఎలా ఉన్నది పరిశీలించి దశలవారీగా జిల్లా మొత్తం ఇటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

ఫలితాల ఆధారంగా మార్పులు



తొలి విడతగా ఎన్ఏడీ జంక్షన్ సమీపంలో ట్రయల్‌గా బోర్డులు ఏర్పాటు చేశాం. ఫలితాల ఆధారంగా అవసరం మేరకు డిజైన్లలో మార్పులు చేస్తాం. రాత్రి సమయాల్లోనూ స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకున్నాం. ఫలితాల ఆధారంగా ఇటువంటి బోర్డులు జిల్లా మొత్తం ఏర్పాటు చేస్తాం.

-కె.ప్రభాకరరావు, ఏసీపీ, ట్రాఫిక్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి

నిరుద్యోగులకు మెరుగైన సేవలు

మంత్రి పితాని సత్యనారాయణ

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కల్పనా కార్యాలయాలను కంప్యూటరీకరించడం ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. నగరంలోని హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో గురువారం భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ, ఏపీ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఈతకోట వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విశాఖకు రైల్వే జోన్ ఇవ్వాల్సిందే : ఎంపీ ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటించాలని అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పార్లమెంటులో గురువారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశంపై ప్రశ్నించారు. విశాఖపట్నం అనేక విధాలుగా ప్రత్యేకతలున్న నగరమని, ఆ ప్రాంత అభివృద్ధికి రైల్వే జోన్ అవసరమని స్పష్టం చేశారు.

జాతీయ మహిళల బాక్సింగ్ టోర్నీకి ఆంధ్ర జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: హరియాణాలోని రోథక్‌లో జరిగే జాతీయ సీనియర్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టును గురువారం ప్రకటించారు. జట్టులో జి.జ్యోతి (49 కిలోలు), బి.లిఖిత (51 కిలోలు), సుజాత (54 కిలోలు), జి.షర (57 కిలోలు), సోనియా లేథర్ (60 కిలోలు), ఎ.మనీషా (64 కిలోలు), ఏకే శ్రీవిద్య (69 కిలోలు), ఎస్.మారతమ్మ (75 కిలోలు), జి.గెయా రూపిణి (81 కిలోలు), బి.రవిచంద్రిక (81 ప్లస్ కిలోలు) ఎంపికయ్యారు. ఈ జట్టుకు కోచ్‌గా ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, మేనేజర్‌గా బి.లక్ష్మణ్ దేవ్, డాక్టర్‌గా ఏవీఎస్ రామకృష్ణ వ్యవహరిస్తారని ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవీ రవిరాజు తెలిపారు.



ఎంపికైన క్రీడాకారిణులు

ఉత్సాహంగా సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నీ

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: ఆంధ్ర విశ్వవిద్యాలయం స్పోర్ట్సు బోర్డు నిర్వహిస్తున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గురువారం గీతం మెడికల్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో విక్రమ సింహపురి యూనివర్సిటీ 53 పరుగుల తేడాతో యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్‌పై విజయం సాధించింది.

టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన విక్రమ సింహపురి వర్సిటీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 168 పరుగుల స్కోరు చేసింది. కె.కార్తీక్ యాదవ్ హాఫ్ సెంచరీ (53), బి.వెంకటేశ్వర్లు 31 పరుగులతో రాణించారు. లక్ష్య ఛేదనలో అగ్రికల్చర్ దర్వాద్ యూనివర్సిటీ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 115 పరుగులు చేయడంతో ఓటమి తప్పలేదు.

ఎంఆర్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఏఎన్‌యు గుంటూరు 167 పరుగుల భారీ తేడాతో యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడుపై విజయం సాధించింది. తొలుత ఏఎన్‌యూ యూనివర్సిటీ 25 ఓవర్లలో ఐదు వికెట్లకు 224 పరుగుల భారీ స్కోరు చేసింది. సాయి ధవన్ సెంచరీ (100), నాగ సాయి అభినయ్ హాఫ్ సెంచరీ (77) చేశారు. కాగా యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు 18.2 ఓవర్లలో కేవలం 57 పరుగులకే పరాజయం పాలైంది. ఏఎన్‌యూ వర్సిటీ బౌలర్లలో అఖిల్, శ్రీనివాసరావు, క్రాంతికిరణ్ రెండేసి వికెట్లు తీశారు.

ఎంవీజీఆర్ కళాశాల గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ 29 పరుగుల తేడాతో దవన్‌గిరి యూనివర్సిటీపై గెలుపొందింది. ముందుగా నన్నయ్య వర్సిటీ 25 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 184 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ధవన్‌గిరి యూనివర్సిటీ 25 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 155 పరుగులు చేసి ఓడిపోయింది. విజ్జీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో మంగుళూరు యూనివర్సిటీ రెండు పరుగుల తేడాతో డాక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ గెలుపొందింది. తొలి బ్యాటింగ్ చేసిన మంగుళూరు వర్సిటీ 25 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 140 పరుగులు చేసింది. నెహల్ అర్ధ సెంచరీ (65) సాధించాడు. అంబేద్కర్ వర్సిటీ బౌలర్ చిన్నరాజు నాలుగు వికెట్లు తీశాడు. లక్ష్య ఛేదనలో చివరి బంతి వరకు పోరాడిన డాక్టర్ అంబేద్కర్ వర్సిటీ ఏడు వికెట్లకు 138 పరుగులు చేసి కేవలం రెండు పరుగుల తేడాతో అనూహ్యంగా ఓడింది. ఆనంద్‌కుమార్ హాఫ్ సెంచరీతో (63) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది.

పేదల సంక్షేమానికి సీఎం పెద్దపీట

శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి

గాజువాక టౌన్, జనవరి 4: ప్రతి పేదవాడికి విద్య, వైద్యంతో పాటు సొంత ఇంటిని అందించి, సమసమాజ స్థాపనకు సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. గాజువాక జోనల్ కార్యాలయంలో గురువారం జరిగిన 60, 61 వార్డుల జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పేద వర్గాలకు ఆహారభద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతోందన్నారు. పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గాజువాకలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవీవీఎస్ మూర్తి

క్రీడా వార్తలు



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

తుది దశకు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: ఏపీ అంతర్ జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు చివరి దశకు చేరాయి. గురువారం జీవీఎంసీ, పోలీసు బ్యారెక్స్ గ్రౌండ్‌లలో జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో విజయనగరం, విశాఖ, ప్రకాశం, వెస్ట్ గోదావరి, కడప, శ్రీకాకుళం జట్లు గెలుపొందాయి.

పోలీసు బ్యారక్స్ గ్రౌండ్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో విజయనగరం 6-1 గోల్స్ తేడాతో కర్నూలుపై విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఆతిథ్య విశాఖ 2-0 గోల్స్ తేడాతో అనంతపురంపై గెలుపొందింది. విశాఖ జట్టులో కనకరాజు వరుసగా రెండు గోల్స్ చేశాడు. మూడో మ్యాచ్‌లో ప్రకాశం 4-0 గోల్స్ తేడాతో గుంటూరుపై విజయం సాధించింది. అలాగే జీవీఎంసీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి 7-0 గోల్స్ తేడాతో గుంటూరుపై ఘన విజయం సాధించింది. 'పశ్చిమ' జట్టులో నాలుగు గోల్స్ చేసిన రాజేష్ హ్యాట్రిక్ మిస్సయ్యాడు. రెండో మ్యాచ్‌లో కడప 3-2 గోల్స్ తేడాతో చిత్తూరుపై గెలుపొందింది. చివరి మ్యాచ్‌లో శ్రీకాకుళం 2-0 గోల్స్ తేడాతో విజయనగరంపై విజయం సాధించింది. శ్రీకాకుళం జట్టులో నరేష్ వరుసగా రెండు గోల్స్ చేశాడు.



ఆటలో నిమగ్నమైన క్రీడాకారిణి

'గీతం'లో ఉల్లాసంగా సౌత్ జోన్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, జనవరి 4: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. మూడో రోజైన గురువారం ఎస్ఆర్ఎం వర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

సెమీ ఫైనల్స్ ఫలితాలు

ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం జట్టు బెంగళూర్ విశ్వవిద్యాలయం జట్టుపై 6-0, 6-1 స్కోరుతో విజయం సాధించగా ఉస్మానియా జట్టు అన్నా వర్సిటీపై 6-0, 6-0 స్కోరుతో విజయం సాధించాయి. దీంతో ఎస్ఆర్ఎం, ఉస్మానియా జట్లు ఫైనల్స్‌లో తలపడనున్నాయి. 3, 4 స్థానాల కోసం బెంగళూర్ వర్సిటీ జట్టు, అన్నా వర్సిటీ జట్లు పోటీ పడనున్నాయి.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం
19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యురేకా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.


What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

టీడీపీలో టికెట్ల వేడి

... మొదటి పేజీ తరువాయి

అక్కడికి వెళ్లిన మంత్రితో విలేఖరులు మాటలు కలిపారు. ఈసారి ఎన్నికల్లో విజయనగరం నుంచి పోటీ చేస్తారట కదా? అంటూ ఓ విలేఖరి ప్రశ్నించగా...చోడవరంలో చేయకూడదా? అంటూ మంత్రి గంటా నవ్వుతూ ఎదురు ప్రశ్నించారు. ఆ సమాధానానికి ఆయన అనుచరులు చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఇది జిల్లా అంతటా పాకడంతో చర్చ మొదలైంది. ఇక్కడ ప్రస్తావించాల్సిన విషయం ఏమిటంటే...గంటా కుమారుడు రవి తేజ కూడా గతంలో ఇలాంటి ప్రకటనే చేశారు. తాను రాజకీయాల్లోకి వస్తానని, తండ్రికి ఎక్కువ మంది అభిమానులున్న చోడవరం నుంచి పోటీచేస్తానని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి గంటా కూడా చోడవరం నుంచి పోటీ చేసే ఆలోచన వున్నట్టు తన మాటల ద్వారా చూచాయిగా వెల్లడించినట్టయింది. అలాగైతే భీమిలి నియోజకవర్గం నుంచి ఆయన మారక తప్పదు. ఏ కారణాలతోనైనా భీమిలి సీటు ఖాళీ అయితే ఎంపీ అవంతి శ్రీనివాసరావు వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల నూతన సంవత్సరంగా సందర్భంగా ఆయన అనుచరులు, అభిమానులు నియోజకవర్గంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. ఒకవైపు మంత్రి గంటా, మరోవైపు ఎంపీ అవంతి శ్రీనివాసరావు ఫొటోలు వేశారు. ఎంపీ శ్రీనివాస్ కూడా జనవరి ఒకటిన భీమిలి వెళ్లి అనుచరులందరినీ కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన గతంలో భీమిలి ఎమ్మెల్యేగా చేయడం వల్ల ఆ అభిమానంతో ఫ్లెక్సీలు వేశామని అభిమానులు చెబుతున్నా...లోలోపల ఎవరి ఏర్పాట్లు వారు చేసుకుంటున్నట్టు అర్థమవుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తుంటే...అధికార పార్టీ తెలుగుదేశంలో ఎన్నికల ఫీవర్ అప్పుడే వచ్చేసిన సూచనలు కనిపిస్తున్నాయి. నాయకులు నియోజకవర్గాలను ఎంపిక చేసుకునే పనిలో పడ్డారు. ఎక్కడైతే అనుకూలంగా వుంటుందో చూసుకుంటున్నారు. మొన్నటివరకు మంత్రి గంటా నియోజకవర్గమైన భీమిలికి పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న పరుచూరి భాస్కరరావు ఈసారి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతానని, అనకాపల్లి నుంచి పోటీ చేస్తానని ఇటీవల ప్రకటించారు. మరోవైపు విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు కుమారుడు ఆనంద్ ఈసారి ఎమ్మెల్యే/ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఎలమంచిలిలో పంచకర్ల రమేశ్‌బాబు సిటింగ్ ఎమ్మెల్యేగా ఉండగా, అక్కడ టికెట్ సుందరపు విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆశిస్తున్నారు. గతంలోను వీరిద్దరు టికెట్లు ఆశించి భంగపడ్డారు. ఈసారి మళ్లీ అదృష్టం పరీక్షించుకోవాలని చూస్తున్నారు. వీరందరినీ కాదని ఆడారి కుటుంబానికి పార్టీ టికెట్ ఇస్తుందా? అంటే అనుమానమే.

ఏజెన్సీలో వైఎస్‌ఆర్‌సీపీ నుంచి సిటింగ్ ఎమ్మెల్యేలు కిడారి సర్వేశ్వరరావు, గిడ్డి ఈశ్వరి వచ్చి చేరారు. దాంతో అక్కడ తెలుగుదేశం పార్టీ నేతల్లోను కొన్ని అనుమానాలు ఉన్నాయి. పార్టీ ఎవరికి టికెట్ ఇస్తుందోనని లోలోన కొంత ఆందోళన చెందుతున్నారు. ఎక్కడా బయటపడకుండా, విభేదించకుండా ముందుకు నడవడానికి ప్రయత్నిస్తున్నారు.

మళ్లీ భీమిలి నుంచే పోటీ: మంత్రి గంటా

చోడవరంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి గంటా శ్రీనివాసరావుతో 'ఆంధ్రజ్యోతి' మాట్లాడగా, విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి తాను పోటీ చేస్తానంటూ ఓ వర్గం ప్రచారం చేస్తోందని, అందుకే అలా మాట్లాడానన్నారు. వచ్చే ఎన్నికల్లోను తాను భీమిలి నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. వేరే ఆలోచన ఏమీ లేదన్నారు. అయితే పార్టీయే సుప్రీం అని, అధిష్ఠానం ఎలా చెబితే అలా నడుచుకుంటానన్నారు.

నేనెక్కడ పోటీ చేయాలన్నది బాబు నిర్ణయిస్తారు

చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటి?... మంత్రి గంటా

చోడవరం, జనవరి 4 : వచ్చే ఎన్నికల్లో తాను చోడవరం నుంచి పోటీ చేస్తే తప్పేమిటని మంత్రి గంటా ప్రశ్నించారు. గురువారం చోడవరం వచ్చిన ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారని విలేఖరులు ప్రశ్నించగా మంత్రి గంటా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయిస్తారని, ఆయన ఆదేశాల మేరకు తాను నడుచుకుంటానన్నారు. ఈ సందర్భంగా కొందరు విలేఖరులు...'చోడవరం గతంలో మీ సొంత నియోజకవర్గం కదా, ఇక్కడేమైనా పోటీ చేస్తారా...' అని ప్రశ్నించగా చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటి అని అర్థం వచ్చేరీతిలో మంత్రి సమాధానం ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో చోడవరంలో పోటీపై గంటా స్పష్టత ఇవ్వకపోయినప్పటికీ, ఆయన ఒకింత ఆసక్తితోనే వున్నట్టు పార్టీ వర్గాల్లో కొంతకాలంగా చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మంత్రి గంటా తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో అప్పుడే కలకలం రేపుతున్నాయి.

ఆధార్ అస్తవ్యస్తం!

దిద్దుబాటలో జిల్లా యంత్రాంగం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో ఆధార్ కార్డుల్లో దిద్దుబాట్లు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. మీ-సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల్లో బోగస్ కార్డులు మంజూరవుతున్న వైనాన్ని 'బోగస్ ఆధారం' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పింఛన్ కోసం జిల్లాలో వందలాది మంది బోగస్ కార్డులు తీసుకున్నారు. ఈ విషయమై మంత్రి అయ్యన్నపాత్రుడు సైతం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ జిల్లాలో మీసేవ, ఆధార్ కేంద్రాల్లో సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించారు. మొత్తం వ్యవహారంలో అక్రమాల నిగ్గు తేల్చేందుకు విచారణకు ఆదేశించారు. మీసేవ, ఆధార్ కేంద్రాల్లో గడిచిన ఏడాదికాలంగా జారీచేసిన కార్డుల వివరాలను సేకరిస్తున్నారు. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐఏఐ) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధీనంలో పనిచేసే ఆధార్ కేంద్రాలు జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున 43 వున్నాయి. నగరంలో మరో 16 కేంద్రాలు వున్నాయి. వీటిలో ప్రస్తుతం ఆరు మాత్రమే పనిచేస్తున్నాయి. వీటితోపాటు 336 మీ-సేవ కేంద్రాలు నడుస్తున్నాయి. ఆధార్ కేంద్రాలను కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి మండలంలో తహసీల్దార్లు తనిఖీ చేయాల్సి వుంటుంది. అయితే వారి తనిఖీలు నామమాత్రం కావడంతో కొందరు ఆధార్, మీసేవా కేంద్రాల నిర్వాహకులు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడారు. ఆధార్ కార్డులో చిరునామాల మార్పు, వయస్సు, ఇతరత్రా దిద్దుబాట్లు గతంలో కోనేరు రంగారావు కమిటీ ఆధీనంలో వున్న కేంద్రాల్లో మాత్రమే చేసేవారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేటు నెట్ సెంటర్లకు కూడా ఆధార్ కార్డుల్లో సవరణకు అనుమతులు ఇవ్వడంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఇటువంటి అక్రమాలు జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, పాడేరు రెవెన్యూ డివిజన్లలో పెద్దఎత్తున చోటుచేసుకున్నట్టు వెలుగుచూసింది. పాడేరులో కొన్ని మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్లలో అడ్డగోలుగా ఆధార్ కార్డులలో మార్పుల, చేర్పులు చేయడంపై ఏడాది కిందటే కొందరు ఫిర్యాదుచేశారు. కేసులు కూడా నమోదయ్యాయి. అయితే నేటికీ ఒక్కరిపై కూడా చర్యలు లేవు. ఇదిలావుండగా ప్రస్తుతం జిల్లాలో అన్ని మీసేవ, ఆధార్ కేంద్రాలలో నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యుల ధ్రువీకరణ పత్రాలను చూపి తప్పుల పేరిట ఎడాపెడా మార్పులు చేసేశారు. ఈ విధంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందిన అనేకమంది పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాసాధికార సర్వే వెబ్‌సైట్‌లో పొందుపరిచిన వివరాలతో ఇవి సరిపోలకపోవడంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని నిర్ధారణకు వచ్చిన కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశిచారు. ఆధార్‌లో తప్పుల సవరణ ముసుగులో మీసేవా, ఆధార్ కేంద్రాల్లో జరిగిన అక్రమాల వ్యవహారంలో కొందరు ప్రజాప్రతినిధుల హస్తం వున్నట్టు తెలిసింది. జిల్లాలో ప్రభుత్వ పర్యవేక్షణలో వున్న 49 ఆధార్ కేంద్రాల్లో మాత్రమే తప్పుల సవరణ చేయాల్సి వుండగా, ప్రైవేటు సెంటర్లకు యూఐఏఐ నుంచి అనుమతులు వచ్చేలా కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి చేసినట్టు తెలిసింది.

క్రిమినల్ కేసులు పెడతాం: కలెక్టర్

జిల్లాలో ఆధార్‌లో తప్పుల సవరణ పేరుతో జరిగిన అక్రమాలపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆధార్ తప్పిదాలపై విచారణకు ఆదేశించామని తెలిపారు. అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు ప్రజాసాధికార సర్వే వివరాల ఆధారంగా పంపిణీ చేస్తామని తెలిపారు.

ఆత్మహత్య చేసుకున్న రాజేష్‌రెడ్డి కిడ్నాపర్

- సొంత అన్న కూతురినే కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్
- ఫిర్యాదుతో కేసు ఛేదించిన పోలీసులు
- బెయిల్‌పై విడుదలై కుటుంబంతో విశాఖ రాక

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆరిలోవ ముస్తాఫా కాలనీలో భార్యాపిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న రాజేష్‌రెడ్డి వెనుక పెద్ద కథే ఉంది. ఆయన గతంలో తన సోదరుడి కుమార్తెనే కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. ఆ కేసులో పోలీసులు అరెస్ట్ చేయడంతో బెయిల్‌పై విడుదలై విశాఖపట్నం వచ్చేశాడు. ఇక్కడ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోయే ముందు రాసిన లేఖలో తమ చావుకు ఎవరూ కారణం కాదని, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల వల్లే చనిపోతున్నామని పేర్కొన్నట్టు ఏసీపీ పి.రామచంద్రరావు తెలిపారు.

అప్పుడేమి జరిగిందంటే..?

ఏప్రిల్, 2016లో రాజేశ్‌రెడ్డి కనిగిరిలో ప్రభుత్వ టీచరుగా పనిచేస్తున్న సోదరుడు శ్రీనివాసులురెడ్డిని ఆర్థిక సాయం కోరాడు. ఆయన నిరాకరించడంతో అతని ఏడేళ్ల కుమార్తె సహస్రను కిడ్నాప్ చేశాడు. ఈ విషయంలో మిత్రుడైన సల్మాన్; షేక్ బషీరాల సాయం తీసుకున్నాడు. ఇంటి దగ్గర ఆడుకుంటున్న సహస్రను ఎత్తుకెళ్లిపోయారు. ఎవరూ గుర్తు పట్టకుండా ఉండడానికి రాజేశ్‌రెడ్డి, మిత్రుడు సల్మాన్ ఇద్దరు హెల్మెట్లు పెట్టుకున్నారు. పాప చేతులు, కాళ్లు కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేసి విజయవాడ తీసుకుళ్లిపోయారు. అక్కడి నుంచి సల్మాన్ స్నేహితురాలు షేక్ బషీరాతో సోదరుడు శ్రీనివాసులురెడ్డికి ఫోన్ చేయించి రూ.50 లక్షలు డిమాండ్ చేశారు. ఈ విషయం సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మొబైల్ ఫోన్లపై నిఘా పెట్టి వీరిని టోల్‌గేట్ దగ్గర పట్టుకుని అరెస్ట్ చేశారు. ఆ కేసులో జైలుకు వెళ్లిన రాజేశ్‌రెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చి, కనిగిరిలో తలెత్తుకు తిరగకలేక విశాఖపట్నం వచ్చేశాడు. ఎనిమిది నెలలుగా ఇక్కడే ఉంటున్నారు. ఆర్థిక సమస్యలు,పైగా కుటుంబ కలహాలతో ఇప్పుడు మొత్తం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యులు : 5, 6, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనచురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్న తనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి



అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


\- చార్లీ చాప్లిన్



చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
శ్రీనివాసమ్: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
ఆర్జిత సేవలు: మార్చి 6వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24 వరకు ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	28.8	19.8
విమానాశ్రయం	29.2	15.8

శుక్రవారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30కు వాల్తేరులో 72, ఎయిర్ పోర్టులో 74, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 67, ఎయిర్ పోర్టులో 60 శాతంగా నమోదైంది.



చదరంగంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న ఆటగాళ్లు

ఆలిండియా మేజర్ పోర్ట్సు చెస్ విజేత ఆతిథ్య విశాఖ పోర్టు

క్యారమ్స్ చాంపియన్ చెన్నై పోర్టు ట్రస్టు

నేడు టేబుల్ టెన్నిస్ ఫైనల్స్

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: అఖిల భారత మేజర్ పోర్ట్సు చెస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ఆతిథ్య విశాఖ పోర్టు ట్రస్టు చాంపియన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నది. ఏడు రౌండ్లలో పదకొండు పాయింట్లు సాధించి చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్నది. పది పాయింట్లతో ముంబై పోర్టు ట్రస్టు ద్వితీయ, ఎనిమిది పాయింట్లతో చెన్నై పోర్టు ట్రస్టు జట్టు తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. అదేవిధంగా క్యారమ్స్ టోర్నీలో చెన్నై పోర్టు ట్రస్ట్ చాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకోగా డిఫెండింగ్ చాంపియన్ ముంబై ద్వితీయ స్థానాన్ని, జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కాగా టేబుల్ టెన్నిస్ పోటీలు ఫైనల్స్ దశకు చేరాయి. గురువారం



టేబుల్ టెన్నిస్ ఆడతున్న క్రీడాకారులు

జరిగిన తొలి సెమీ ఫైనల్స్‌లో సౌమక్ సర్కార్ (కోల్‌కతా) 4-2 స్కోరుతో సునీల్ కెల్కార్ (ముంబై)పై, సెకండ్ సెమీస్‌లో జీవీఎస్ రామారావు (విశాఖ పోర్టు) 4-0 స్కోరుతో స్వపన్ బసు (కోలకతా)పై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరారు.

శుక్రవారం జరగనున్న ఫైనల్స్‌లో విశాఖ పోర్టు ట్రస్టు ఆటగాడు జీవీఎస్ రామారావు, కోల్‌కతా ఆటగాడు సౌమక్ సర్కార్‌తో తలపడతారు. అదేవిధంగా డబుల్స్ ఫైనల్స్‌లో ముంబై పోర్టుకు చెందిన పంకజ్ కాడూ-సునీల్ కెల్కార్ జంట కోల్‌కతా పోర్టుకు చెందిన సౌమిక్ సర్కార్-స్వపన్ బసుతో పోటీ పడతారు.

నగర మార్కెట్‌లోనికి పుష్కలంగా కంద



జ్ఞానాపురం, జనవరి 4: నగర మార్కెట్లోకి పుష్కలంగా కంద దిగుమతి అయింది. విజయవాడ, రావులపాడు తదితర ప్రాంతాల నుంచి రైతులు ఈ సరకును జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు గురువారం తరలించారు. వీటి ధర పది కిలోలు రూ.250 నుంచి రూ.300 మధ్య ఉంది.



మంత్రి గంటాకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి తదితరులు



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

ఉత్సాహంగా జన్మభూమి- మా ఊరు

వన్‌టౌన్‌లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. గురువారం అధిక సంఖ్యలో ప్రజలు వినతులు సమర్పించారు. ఉదయం నుంచి వినతులు సమర్పించేవారితో స్టేడియం కిటకిటలాడింది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారి నుంచి వినతులు స్వీకరించారు. ప్రత్యేక కౌంటర్లను ప్రజల వినతులను సిబ్బంది నమోదు చేసుకున్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.

- వన్‌టౌన్



మాట్లాడుతున్న ఈడీ జయరావు

భద్రతకు భరోసాగా ఉండాలి

- **ఆర్టీసీ డ్రైవర్లకు ఈడీ జయరావు సూచన**

విశాఖపట్నం, జనవరి 4: భద్రతకు భరోసా ఇచ్చే విధంగా ఆర్టీసీ ఉండాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి.జయరావు అన్నారు. మద్దిలపాలెం డిపోలో గురువారం నిర్వహించిన రక్షణాత్మక డ్రైవింగ్ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఆర్టీసీపై నమ్మకం ఉందని, దీన్ని కాపాడుకుంటూ సంస్థను మరింత ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు డ్రైవర్లు కీలక భూమిక పోషించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి. సుధేశ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుధాబిందు, వెంకటరావు, డిపో మేనేజర్లు పాల్గొన్నారు. తొలుత జయరావు పెందుర్తి, కొత్తవలస , పాతపోస్టాఫీస్, దేవరాపల్లి బస్‌స్టేషన్‌లను సందర్శించారు. అక్కడ ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం అనకాపల్లి, గాజువాక డిపోలను సందర్శించారు. ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



విద్యార్థులు తయారు చేసిన విద్యుత్ సరఫరా యూనిట్‌ను పరిశీలిస్తున్న నీరబ్‌కుమార్

ఐటీఐలో శిక్షణ తీరుపై ఆరా

- **పాత ఐటీఐని సందర్శించిన సంస్థ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి**

విశాఖపట్నం, జనవరి 4: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ, ఉపాధి కల్పన సంస్థ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటీఐని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఐటీఐలోని వివిధ విభాగాలకు వెళ్లి విద్యార్థులు శిక్షణ పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐటీఐ సిబ్బంది అందిస్తున్న కోర్సు వివరాలు, శిక్షణ విధానం విద్యార్థులను అడిగారు. ఐటీఐలోని మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్, టొయోటా కిర్లోస్కర్ మోటారు ప్రయివేటు లిమిటెడ్, సాంసంగ్ శిక్షణ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు పూర్తిస్థాయిలో నైపుణ్యం పొందినప్పుడే చక్కని ఉపాధి అవకాశాలు సొంతమవుతాయన్నారు. తొలుత ప్రత్యేక కార్యదర్శికి ఐటీఐల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వెంకటరమణ ఘన స్వాగతం పలికి ఐటీఐలో అమలు చేస్తున్న పథకాలు, కోర్సులను వివరించారు. పర్యటనలో అసిస్టెంట్ డైరెక్టర్ బి.కూర్మారావు, రీజనల్ ఉపాధి కల్పనాధికారి సీహెచ్.ఉమాదేవి, ఉపాధి అభివృద్ధి డీడీ డి.మంజుల, ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గౌరి మణి తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి కమిటీలో బీజేపీకి ప్రాతినిధ్యం కల్పించండి'

అల్లిపురం, జనవరి 4: దక్షిణ నియోజకవర్గంలో కొనసాగుతున్న జన్మభూమి కమిటీల్లో బీజేపీ డివిజన్ అధ్యక్షులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను బీజేపీ నేతలు కోరారు. గురువారం వీరంతా బీజేపీ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ ఎన్.విజయానందరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాసుపల్లికి వినతి పత్రం అందజేశారు. బీజేపీకి ప్రాతినిధ్యం కల్పించేలా తమ వంతు ప్రయత్నం చేస్తానని వాసుపల్లి హామీ ఇచ్చారని విజయానందరెడ్డి తెలిపారు.



ఎమ్మెల్యే వాసుపల్లికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

'ఢిల్లీలో ఆమ్ ఆద్మీపై కేంద్రం కక్ష సాధింపు'

జగదాంబ సెంటర్, జనవరి 4: ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వానికి పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని, ప్రజా సంక్షేమ పాలన అడ్డుకుంటుందని ఆ పార్టీ విశాఖ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ శీతల్ విమర్శించారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పనులు వేగవంతం అయ్యేందుకు ప్రజల ఇంటి వద్దే సేవలు ప్రారంభించారన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సర్టిఫికెట్‌లు, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఆదాయ, చిరునామా, పింఛన్లు, కుల ధ్రువీకరణ వంటి పత్రాలు ప్రజల ఇంటి వద్దే తక్షణమే ఇచ్చేలా కొత్త పని తీరు ప్రవేశపెట్టారన్నారు. దీని వలన ఆమ్ ఆద్మీకి విపరీతమైన జనాదరణ వస్తుందన్న అక్కసుతో కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక రాష్ట్ర గవర్నర్ అనిల్ బైజల్ ద్వారా ఆ విధానాలు అడ్డుకునేలా ప్రతి ఫైలు సంతకాలు పెట్టకుండా వెనక్కి పంపే ధోరణితో వ్యవహరిస్తుందన్నారు.

సంక్షిప్తం



అవార్డు అందుకుంటున్న మణికుమారి

మణికుమారికి బంగారు పతకం

మహారాణిపేట, జనవరి 4: డాక్టర్ పెదవీర్రాజు గోల్డ్ మెడల్‌ను పేథాలజీ పోస్టు గ్రాడ్యుయేట్ డాక్టర్ కుసుమంచి మణికుమారి సాధించినట్టు ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ తెలిపారు. గురువారం ఆమెకు గోల్డ్ మెడల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద వీర్రాజు, డాక్టర్ ఎ.భాగ్యలక్ష్మి, డాక్టర్ ఎ.దేవి మాధవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్షణగిరిపై ప్రార్థనలు

జ్ఞానాపురం, జనవరి 4: స్థానిక రక్షణగిరిపై శుక్రవారం ఏసు క్రీస్తు స్వస్థత ప్రార్థనలు జరగనున్నట్టు రెవరెండ్ ఫాదర్ సీహెచ్ రాజకుమార్ తెలిపారు.

11న సంక్రాంతి సంబరాలు

జగదాంబ సెంటర్, జనవరి 4: తెలుగు వారి ముచ్చటైన సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా ఈ నెల 11న రెండురోజుల ముందుగానే నిర్వహించనున్నట్టు మా సంస్కృతి కళా పరిషత్ వ్యవస్థాపకురాలు దువ్వాడ లక్ష్మీ భార్గవి తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ద్వారకానగర్ బీవీకె కళాశాల ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ విద్యా మందిర్ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అల్లిపురం, జనవరి 4: అఖిల భారత గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం ప్రతినిధులు గురువారం ఆవిష్కరించారు. అల్లిపురం సంఘ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం ఉపాధ్యక్షుడు కామన వెంకటసుబ్బారావు, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు, సంఘ ప్రతినిధులు కొల్లి సింహాచలం, గొర్లి గౌరీషు, పీతాని ప్రసాద్, గొర్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

మురళీనగర్, జనవరి 4 : జీవీఎంసీ 38వ వార్డులోని బర్మా కాంప్ 55, 39వ వార్డులోని డిపో 652 లో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 38, 39 వార్డుల బిజేపీ, టీడీపీ నాయకులు సనపల వరప్రసాద్, ఎస్.రామకృష్ణ, ఒమ్మి నారాయణరావు, అచ్చారావు, కిరణ్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు సక్రమ అమలుకు కృషి

▸▸ **ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు**

అక్కయ్యపాలెం, జనవరి 4 : పేదల కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో తెలుసుకోవడం, సక్రమంగా ఆయా పథకాలు అమలయ్యే చేసేందుకు 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. నగర పరిధి 31, 32 వార్డులకు సంబంధించి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గురువారం అబీద్‌నగర్‌లోని షాదీఖానాలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతున్నామన్నారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించే బాధ్యత అధికారులదే అన్నారు. భర్త డెత్ సర్టిఫికెట్ లేక పోతే భార్యకు పింఛను మంజూరవడం లేదని గ్రహించిన సీఎం చంద్రబాబు ఇందుకోసం ప్రత్యేక నిబంధన రూపొందించారన్నారు. భర్త చనిపోయినా, భర్తతో విడిపోయినా ఒంటరిగా ఉన్న మహిళకు కూడా పింఛను మంజూరు చేసే విధంగా విధివిధానాలు రూపొందించారన్నారు. అలాగే అరవై ఏదేళ్ల పైబడిన వారు ఆధార్, రేషన్ కార్డులో వయసు తక్కువగా నమోదైనప్పటికీ కేజీహెచ్ నుంచి మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని వస్తే పింఛను మంజూరు చేస్తారని తెలిపారు. ఒక కన్ను పోయిన వారికి పింఛన్ ఇవ్వడం లేదని, అందుకోసం తాను శాసనసభలో చర్చించి వీరికి కూడా పింఛన్ వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రధాని-చంద్రన్న బీమాలో పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్‌టీఆర్ ఆరోగ్య రక్ష పథకంలో కూడా సభ్యులుగా చేరాలని తెలిపారు. మీ సేవ, ఆన్‌లైన్లలో పేర్లను నమోదు చేయించుకోవచ్చన్నారు. ఏడాదికి రూ.1200 చెల్లించాలని చెప్పారు. రేషన్‌కార్డు ఉన్నా, లేకపోయినా ఈ పథకానికి అందరూ అర్హులేనన్నారు. ఈ పథకంలో చేరిన వారికి రూ.రెండు లక్షల వరకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏడీసీ మూర్తి, జడ్సీ-4 రమణమూర్తి, హౌసింగ్ ఏఈ వర్మ, ఏపీడీ చిట్టిబాబు, ఆయా వార్డుల టీడీపీ, బీజేపీ అధ్యక్షులు బొడ్డేటి మోహన్, మోకిని సత్తిబాబు, గురుగోవింద్ సింగ్, నాయకులు రాజమండ్రి నారాయణ, రఘునాథ్ కొయిలాడ వెంకటేష్, జాగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

34వ వార్డులో జన్మభూమి


మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న వాసుపల్లి రాజు, శంకరరావు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డులో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రనగర్ సామాజిక భవనంలో నిర్వహించిన సమావేశంలో టీడీపీ, బీజేపీ వార్డు అధ్యక్షులు వాసుపల్లి రాజు, కొబ్బిశెట్టి శంకరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ శ్రీరాంమూర్తి, శానిటరి ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, సీవో దీపా, స్థానిక నేతలు గొలగాని సౌజన్య, నాగరాజు, నూకరాజు, సీమ్మారావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థుల అవగాహన ర్యాలీలు

కంచరపాలెం : జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులు గురువారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కంచరపాలెం, కప్పరాడ, కరాస, ఎస్ఈ రైల్వే ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. కంచరపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కంచరపాలెం మెట్టు నుంచి ఊర్వశి జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పి.మేరీ మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు, పరిశుభ్రత నియమాలు, స్వచ్ఛత ర్యాలీలు చేపడుతున్నట్టు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛతపె వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఎస్ఎన్ మూర్తి, ఝాన్సీ, నళిని తదితరలు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ర్యాలీలో పాల్గొన్న కంచరపాలెం పాఠశాల విద్యార్థులు

బహిరంగ మలవిసర్జనపై...

మురళీనగర్, జనవరి 4 : బహిరంగ మల విసర్జన మానుకోవాలని కోరుతూ 38వ వార్డులోని బర్మా కాలనీలోని కె.కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం ఏఎస్ నాయుడు అధ్యక్షతన ఏఎస్ఆర్ నగర్, బర్మా క్యాంపు తదితర ప్రాంతాల్లో ర్యాలీ సాగింది. ఈ సంబర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. అందుకే ఈ విధానాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో 20 మంది ఉపాధ్యాయులు, సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం,జనవరి4: వరాహలక్ష్మీనృసింహస్వామిని గురువారం దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు, గుజరాత్‌లోని అక్షరధామ్ రామ్ నారాయణ్ దేవాలయ పురోహితులు హరిప్రేమస్వామి బృందం దర్శించుకున్నారు.

దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వీఎస్ ప్రసాద్ వారికి సాదర స్వాగతం పలికారు.కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలీయగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అక్షరధామ్ పురోహితుల బృందం సింహాచల దేవస్థానానికి చెందిన నృసింహ వనం సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రకృతి సేద్యం, గోశాల, సోలార్ పవర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు.


అప్పన్న ఆలయంలో అక్షరధామ్ పురోహితులు

సంక్షిప్తం

మహిళకు తీవ్ర గాయాలు



సీతంపేట, జనవరి 4: గురుద్వార్ కూడలి వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో గుర్తు తెలియని మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ద్వారకా పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌లో చేర్పించారు. ఆమె వివరాలు తెలిసిన వారు ఫోన్ : 9440904332కు సమాచారం అందించాలని కేసు దర్యాప్తు చేస్తున్న హెచ్‌సీ కోరారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సీతమ్మధార, జనవరి 4 : నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డులో విద్యుత్తు నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు, ప్రియదర్శిని కాలనీ, కేఆర్ఎం కాలనీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ జోన్-1 డీఈఈ ఎస్.జనార్దనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంత ప్రజలు సహకరించాలని డీఈఈ కోరారు.

సంక్రాంతి కానుకల కోసం క్యూ


నక్కవానిపాలెంలోని ఓ రేషన్ డిపో వద్ద క్యూ కట్టిన జనం

సీతమ్మధార, జనవరి 4 : నగర పరిధి 14, 13వ వార్డులో రేషన్ డిపోల వద్ద సంక్రాంతి కానుకల కోసం జనం క్యూ కడుతున్నారు. రేషన్ డిపో తెరవక ముందే ఉదయం నుంచే వేచి ఉంటున్నారు. అయితే ఈ-పోస్ మిషన్లు సరిగా పనిచేయకపోవడంతో కానుకల పంపిణీలో జాప్యం జరుగుతున్నదని డిపో యజమానులు అంటున్నారు. గురువారం ఈ-పోస్ యంత్రాలు గంట వరకూ పని చేయలేదని తెలిపారు. దీంతో రేషన్‌కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ట్రస్ట్ ప్రతినిధులు

అక్కయ్యపాలెం, జనవరి 4 : ఉషోదయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలుగు క్యాలెండర్‌ను గురువారం అబీద్‌నగర్‌లోని ట్రస్ట్‌లో వ్యవస్థాపకుడు కొయిలాడ మురళీ, కన్వీనర్ కె.నవ్య ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో ట్రస్ట్ నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల చిత్రాలను ముద్రించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

పరవాడ, జనవరి 4: రాంకీ ఫౌండేషన్ సమకూర్చిన పదోతరగతి స్టడీ మెటీరియల్‌ను తాణాం హైస్కూల్ విద్యార్థులకు గురువారం అందజేశారు. హైస్కూల్ హెచ్ఎం కె.చిట్టిబాబు మెటీరియల్‌ను విద్యార్థులకు అందచేశారు. విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో రాంకీ ప్రతినిధి శ్రీకాంత్, ఉపాధ్యాయులు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై అధికారులను నిలదీయాలి

జన్మభూమి సభలో జాయింట్ కలెక్టర్ సృజన



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న జేసీ సృజన, ఎమ్మెల్యే బండారు



సబ్బవరం రూరల్‌లో రాయితీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పెందుర్తి, జనవరి 4: జన్మభూమిలో సమస్యలపై వినతుల రశీదు తీసుకుని ఎప్పుడు పరిష్కరిస్తారని అధికారులను ప్రజలు నిలదీయాలని జేసీ జి.సృజన అన్నారు. రశీదు అనేది ప్రజల హక్కు అని జేసీ చెప్పారు. మండలంలోని గొరపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో జేసీ సృజన, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో జేసీ మాట్లాడుతూ జన్మభూమిలో అందిన వినతులు అక్కడిక్కడే కంప్యూటర్‌లో ఆన్‌లైన్ నమోదు చేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో నమోదైన పేరు, ఆధార్ కార్డు సంఖ్య వివరాలు తెలిపితే రశీదు తప్పనిసరిగా ఇవ్వవలసి ఉంటుందన్నారు. రశీదు తీసుకుని సమస్య పరిష్కరం జరిగేవరకు అధికారులను నిలదీసే అవకాశం ఉందన్నారు. రశీదు పొందడంవలన అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరిస్తారన్నారు. దీంతో జన్మభూమి కార్యక్రమానికి సాధికారత లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. పెందుర్తిలో సీహెచ్‌సీని(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) సేవలు త్వరతిగతిన ప్రారంభించాలని దీనిపై ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియపరచాలని జేసీకి ఎమ్మెల్యే విన్నవించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పెందుర్తి మండలాన్ని శత శాతం ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దినందుకు ఎంపీపీ రెడ్డి వరలక్ష్మిని జేసీ అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, సర్పంచ్ బొబ్బరి ముకుందరావు, ఎంపీటీసీ చిరికి కృష్ణమ్మ టీడీపీ మండల అధ్యక్షుడు కరక దేవుడు ప్రత్యేకాధికారి ప్రసన్నవాణి, ఎంపీడీవో బీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. జంగాలిపాలెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి హాజరై అర్జీలను స్వీకరించారు. నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొరపల్లి సాంబ, ఎంపీటీసీ ఆకుల లక్ష్మీఅప్పారావు, ప్రత్యేకాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

సబ్బవరంరూరల్, జనవరి 4: రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలో గుల్లేపల్లి, మలునాయుడుపాలెం, నారపాడు, వంగలి గ్రామాల్లో గురువారం 'జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వంగలి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం 139 సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చాలా పథకాలు ప్రజలకు తెలియకపోవడంతో జన్మభూమి కార్యక్రమంతో వాటి గురించి వివరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు డ్వాక్రా రాయితీ చెక్కులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రేషన్‌కార్డులు అందచేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫైలారామారావు, ఎంపీడీవో బాబూరావు, ఎంఈవో ఆర్ఆర్కే నర్సింగరావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, అధికారులు, ఆర్ఈసీఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, సర్పంచ్‌లు స్వామినాయుడు, జి.శ్యామలా, జి.వెంకటరమణమ్మ, టి.పార్వతి, ఎంపీటీసీలు, వై.శ్రీను, బి.యశోద, ఆర్.సోములమ్మ పాల్గొన్నారు. టీడీపీ నేతలు మహాలక్ష్మీనాయుడు, గండి దేముడు, బంగారునాయుడు, పీఏసీఎస్‌ఎన్.రాజు, దొడ్డి ప్రకాష్, అక్కుబాబు, రొంగలి దేముడు, జి.నర్సింగరావు, బి.నాగరాజు, ఆకులు గణేష్, పొట్నూరి అప్పారావు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వంగలి రైతులకు న్యాయం చేస్తాం..

జాతీయ విద్యా సంస్థలకు భూములు ఇచ్చిన వంగలి రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పరిహారం చెల్లిస్తున్నామన్నారు. కొంతమంది స్వానికులు, కమ్యూనిస్టులు రైతులను రెచ్చగొట్టి కోర్టుకు వెళ్లేలా చేశారన్నారు. పెట్రో వర్సిటీకి కేంద్ర ప్రభుత్వం రూ.650 కోట్లు మంజూరు చేసిందన్నారు. లోక్‌సభలో కూడా బిల్లు పాసయిందన్నారు. విద్యాసంస్థల వలన వంగలికి సెస్ రూపంలో కోట్ల నిధులు సమకూరుతాయన్నారు. వంగలిలో భవిష్యత్తు అవసరాలకు 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

'పరిశుభ్రతను పాటించాలి'

వేపగుంట: నాయుడుతోట వేదిక ఫంక్షన్ హాల్‌లో గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంధ్ర సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్‌చార్జి జెడ్సీ చుక్కా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ కాలనీ వాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతీఒక్కరూ మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన కారణంగా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ తడి పొడి చెత్తను వేర్వేరు చేసి జీవీఎంసీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మన నగరం ఈ సంవత్సరం మొదటి స్థానానికి వెళ్లేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి.లక్ష్మీ, ఏపీడీ బొజ్జ ప్రసాదరావు, టీపీఎస్ గోవన్న, జన్మభూమి కమిటీ సభ్యులు లెక్కల నాయుడు, మామిడి దుర్గాప్రసాద్, తెలసరి కనకరాజు, కృష్ణ, వివిధ డ్వాక్రా సంఘ సభ్యులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

పరవాడ: జన్మభూమి కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతున్నాయని జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు అన్నారు. పి.బోనంగి, గొర్లెవానిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు జన్మభూమి కార్యక్రమం వేదికైందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ రుణాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలతోపాటు విద్యార్థులకు ఉపకార వేతనాలను జెడ్పీటీసీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాయవరపు పైడితల్లి, గొర్లె కనకారావు, ఎంపీటీసీ గొర్లె శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్, తహసీల్దార్ మల్లేశ్వరరావు, నాయకులు రాయరపు దేముడు, కేఆర్కే రాజు, చింతకాయల ముత్యాలు, ఎంపీడీవో కరుణకుమారి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చీపురుపల్లి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న జెడ్పీటీసీ పైలా జగన్నాధరావు

సంక్షిప్తం



సంతకాలు సేకరిస్తున్న ఐద్వా మండల కార్యదర్శి పి.మాణిక్యం

498 ఏ చట్టంపై ఐద్వా సంతకాల సేకరణ

పరవాడ, జనవరి 4: మహిళల జీవితాలకు రక్షణ కల్పిస్తున్న 498 ఏ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సవరించవద్దని ఐద్వా మండల కార్యదర్శి పి.మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 498ఏ చట్టంను యథాతథంగా అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులతో గురువారం ఆమె సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరకట్న వేధింపుల బారిన పడుతున్న మహిళలకు రక్షణగా సెక్షన్ 498ఏ వుందని పేర్కొన్నారు. మహిళా లోకం ఎన్నో పోరాటాలు చేయడం వల్లే ఈ సెక్షన్ అమలులోకి వచ్చిందన్నారు. జరుగుతున్న నేరాల్లో 60 శాతం వరకట్న వేధింపులేనని ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని 498ఏ సెక్షన్ను సవరించవద్దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో పాటు మహిళా అధ్యాపకుల సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో ఏ.శోభ, బి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న విద్యార్థులు

బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలుకుదాం

విద్యార్థుల ర్యాలీ

పరవాడ, జనవరి 4: బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలుకుదాం అంటూ బొద్దవానిపాలెంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసేలా ప్లకార్డులతో నినాదాలు చేపట్టారు. బహిరంగ మలవిసర్జన వలన మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొద్దపు నూకరత్నం, పాఠశాల టీచర్ సీతామహలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు నాయుడుతోటలో విద్యపై సమావేశం

వేపగుంట, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాయుడుతోట కృష్ణాద్రి ఫంక్షన్ హాల్‌లో విద్య ఆవశ్యకతపై సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీడీ బొజ్జ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి, వెనుకబడిన వర్గాలుల లబ్ధిదారులకు అందిస్తున్న పథకాలపై జీవీఎంసీ అధికారులు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో జన్మభూమి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళా సంఘాలు, 69వ వార్డు మహిళా సంఘాలు తప్పనిసరిగా పాల్గొనాలని బొజ్జ ప్రసాదరావు ఆ ప్రకటనలో కోరారు.

రూ. పది కోట్లతో ఎల్ఈడీ దీపాలు

ఆర్ఈసీఎస్ చైర్మన్ కోటాన అప్పారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఈసీఎస్ చైర్మన్ కోటాన అప్పారావు

సబ్బవరంరూరల్, జనవరి 4: అనకాపల్లి ఆర్ఈసీఎస్ సంస్థ పరిధిలో పరవాడ, సబ్బవరం, మునగపాక, అనకాపల్లి మండలాల్లో రూ.10కోట్లతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయనున్నట్టు ఆర్ఈసీఎస్ చైర్మన్ కోటన అప్పారావు తెలిపారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సంస్థ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం హైమాస్టు లైట్లు తొలగించి వాటి స్థానంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. దీనివలన విద్యుత్ ఆదా అవడమే కాకుండా నిర్వహణ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. ఒక్కో ఎల్ఈడీ లైటు ఖరీదు రూ.10వేలు కాగా సబ్బవరం మండలానికి 250 లైట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సబ్బవరం మండలంలో ఆర్ఈసీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, బుచ్చిరాజు, దొడ్డి ప్రకాష్, కొరాడ శ్రీను, టి.బంగారునాయుడు,దాసరి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం

శ్రీహరిపురం, జనవరి 4: శ్రీహరిపురం మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న షిర్డీ సాయి బాబా ఆలయం వార్షికోత్సవ ముగింపు కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

స్వచ్ఛతలో విశాఖను నంబర్ వన్ చేద్దాం

» ఎమ్మెల్యే, జీవీఎంసీ కమిషనర్ పిలుపు

సింధియా, జనవరి 4 : స్వచ్ఛ విశాఖే ధ్యేయంగా మనమందరం ఇంటి నుంచే పరిశుభ్రతకు ప్రాధాన్యమిద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ 49వ వార్డులో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛతలో గతంలో కన్నా జిల్లా మెరుగైన ర్యాంకు సాధించిందని, నంబర్ వన్ దిశగా మనం కృషిచేద్దామని ప్రజలను వారు కోరారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని జీవీఎంసీ 45నుంచి 49 వార్డుల్లోని పరిశుభ్రతకు పాధాన్యమిస్తూ మల్కాపురం ప్రధాన గెడ్డ నిర్మాణ పనులు చేపట్టామని, ప్రతి వార్డులో డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతూ మురుగు సమస్యను అధిగమించామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో చేపడుతున్న, జరుగుతున్న అభివృద్ధి పనులు, స్వచ్ఛ తపై చేపడుతున్న చర్యలు ఏఎంహెచ్‌వో మురళీమోహన్ వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో జడ్సీ రమణమూర్తి, ఏడీసీ వర్మ, ఐదువార్డుల సీడీవోలు, డీఈ ఏడుకొండలు, జేఈ రత్నాకర్, సీఐ కేశవరావు, మంచినీటి ఏఈ సునీల్, ఆర్.యోగి, ఐదు వార్డుల టీడీపీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





49వ వార్డు జన్మభూమి- మాఊరు సభలో ఎమ్మెల్యే, కమిషనర్, సీఐ అధికారులు... పక్కన సభకు హాజరైన వార్డు ప్రజలు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గోపాలపట్నం,జనవరి 4: అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆరో జోన్ జడ్సీ సత్యనారాయణ కోరారు. నగర పరిధి 66వ వార్డు కొత్తపాలెం నాగేంద్రకాలనీలో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు, స్వయం ఉపాధి రుణాలు, స్వయం ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడుతోందని, అర్హులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్యసేవతోపాటు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు చేయించుకునే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నారని చెప్పారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు.వీటితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ ప్రసాద్, వార్డు నేతలు బొడ్డేటి విజయ్‌కుమార్, దాడి సురేష్, కె.రాజ్యలక్ష్మి, శిలపరశెట్టి శ్రీనివాస్, కె.నాగమణి, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నాగేంద్రకాలనీ సభలో మాట్లాడుతున్న జడ్సీ సత్యనారాయణ

సంక్షిప్తం




గరిడీ యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న దొడ్డి కిరణ్

6న కొత్తపాలెం భారీ గరిడీ యాత్ర

గోపాలపట్నం,జనవరి 4: స్థానిక కొత్తపాలెం గ్రామంలోని గణపతినగర్ నుంచి అప్పన్న ఆలయానికి 6న భారీ గరిడీ యాత్ర నిర్వహించనున్నట్లు వైసీపీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ తెలిపారు.అప్పన్నకు హృదయలక్ష్మి ఆభరణాన్ని సమర్పిస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఈ యాత్ర శనివారం ఉదయం 8 గంటలకు గణపతినగర్ నుంచి ప్రారంభమవుతుందని,ఈ కార్యక్రమానికి భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో దోమల నివారణ ఫాగింగ్



నాగేంద్రకాలనీలో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

గోపాలపట్నం,జనవరి 4: దోమల నివారణకు జీవీఎంసీ సిబ్బంది విస్తృతంగా చర్యలు చేపడుతున్నారు.దీనిలో భాగంగా కాలువల్లో దోమల నివారణ కోసం మందులు స్ప్రే చేస్తున్నారు.కాగా రాత్రి వేళల్లో గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు.

అంధకారంలో కొత్తపాలెం అండర్‌పాత్‌వే కూడలి

గోపాలపట్నం,జనవరి 4: నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే కొత్తపాలెం అండర్‌పాత్‌వే కూడలిలో చీకటి పడితే గాఢాంధకారం అలముకోవడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. గోపాలపట్నం దిగువ ప్రాంతాల పరిధి సుమారు 10 గ్రామాలకు చెందిన వేలాది మంది గోపాలపట్నం ప్రధాన రహదారికి చేరడానికి అండర్‌పాత్‌వే నుంచి రాకపోకలు సాగిస్తారు. అయితే ఈ కూడలి వద్ద విద్యుద్దీపాలు లేకపోవడంతో రాత్రి వేళలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా ఈ ప్రాంతం రైల్వే శాఖకు చెందింది కావడంతో ఈ కూడలిలో విదుత్య్ స్తంభాలు వేయడానికి కూడా జీవీఎంసీకి అనుమతి లేదు. దీంతో ఈ కూడలిలో విద్యుద్దీ పాల ఏర్పాటుకు అవకాశం లేకుండా పోయింది.ఈ క్రమంలో అండర్‌పాత్‌వే కూడలి అంధకారంలో ఉండడంతో రాత్రి వేళలో భారీ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహన చోదకులు ఈ కూడలిలో గల కల్వర్టులను చీకట్లో గుర్తించకపోవడంతో వాహనాలు కల్వర్టులో పడి ప్రమాదానికి గురవుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించడానికి సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభానికి అండర్‌పాత్‌వే దిశగా హైఓల్టేజీ దీపాలు ఏర్పాటు చేస్తే వాహన చోదకులకు కాస్తయినా ఊరట కలుగుతుందని స్థానికులు కోరుతున్నారు.



రాత్రి వేళలో అంధకారం అలుముకున్న దృశ్యం

6న వ్యాస రచన పోటీలు

భీమునిపట్నం, జనవరి 4 : స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా, 6న యువ భారత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామని సంస్థ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు. ఈ పోటీల్లో 9, 10, ఇంటర్మీడియెట్ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. 9, 10 తరగతి విద్యార్థులు జూనియర్లుగా, ఇంటర్మీడియెట్ విద్యార్థులు సీనియర్లుగా పరిగణిస్తామన్నారు. స్వామి వివేకానంద బాల్యం-విద్యాభ్యాసం అంశంపై వ్యాసరచన పోటీలు వుంటాయన్నారు. విజేతలకు బహుమతులను 12వ తేదీ వివేకానంద జయంతి రోజున అందజేస్తామన్నారు.

భద్రతకు భరోసాగా ఉండాలి

» ఆర్టీసీ డ్రైవర్లకు ఈడీ జయరావు సూచన

విశాఖపట్నం, జనవరి 4: భద్రతకు భరోసా ఇచ్చే విధంగా ఆర్టీసీ ఉండాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి.జయరావు అన్నారు.

మద్దిలపాలెం డిపోలో గురువారం నిర్వహించిన రక్షణాత్మక డ్రైవింగ్ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఆర్టీసీపై నమ్మకం ఉందని, దీన్ని కాపాడుకుంటూ సంస్థను మరింత ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు డ్రైవర్లు కీలక భూమిక పోషించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి. సుదేశ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుధాబిందు, వెంకటరావు, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

తొలుత జయరావు పెందుర్తి, కొత్తవలస , పాత పోస్టాఫీస్, దేవరాపల్లి బస్‌స్టేషన్లను సందర్శించారు. అక్కడ ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం అనకాపల్లి, గాజువాక డిపోలను సందర్శించారు. ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



మాట్లాడుతున్న ఈడీ జయరావు

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ



పెదగంట్యాడ, జనవరి 4: బర్మాకాలనీలో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని ప్రజలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే సంక్షేమపథకాలు ప్రజలకు చేరుతాయన్నారు. కార్యక్రమంలో బీ అప్పారావు, రాజు, ఈశ్వరరావు, తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు





ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తికి స్వాగతం పలుకుతున్న టీడీపీ అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ, జన్మభూమి సభలో పాల్గొన్న ప్రజలు

గాజువాక టౌన్, జనవరి 4: పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక జోనల్ కార్యాలయంలో గురువారం జరిగిన 60, 61 వార్డుల జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క పేదవాడికి విద్య, వైద్యంతోబాటు సొంత ఇంటిని అందించి, సమ సమాజస్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమంపైనే ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టారన్నారు. ప్రతి ఒక్కరు విద్యావంతులైతే విజ్ఞానవంతమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యావ్యవస్థను పటిష్టపరచడమేకాకుండా నిరక్షరాశ్యతను నిర్మూలించేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు చేపడుతోందన్నారు. పేద వర్గాలకు ఆహారభద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతోందన్నారు. మరుగుదొడ్డ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తోందన్నారు. గాజువాక నియోజకవర్గం నుంచి ఇళ్లకోసం 26 వేల దరఖాస్తులొచ్చాయని వారందరికీ ఇళ్ల పొందేవిధంగా తనవంతు కృషిచేస్తానన్నారు. ఇంకా ఎవరికైనా పింఛన్లు అందకపోయినా, రేషన్ కార్డులులేకపోయినా అర్హులైన వారందరికీ అందజేస్తామన్నారు. కార్యక్రమానికి జోనల్ కమిషనర్ ఆర్.సోమన్నారాయణ అధ్యక్షత వహించగా వివిధశాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న, అందించిన పథకాల గురించి వివరించారు. సభలో ప్రత్యేక అధికారి సకలారెడ్డి, ఏఎంవోహెచ్ జయరాం, ఈఈ నాగేశ్వరరావు, ఏఎస్‌వో భీమశంకర్, ఏడీఈ సత్యనారాయణ, జేబీ కమిటీస భ్యులు వెన్నెల ఈశ్వరరావు, పప్పురాజారావు, పల్లా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, ఆడారి రామకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, కరణం కనకారావు, పప్పు శంకరరావు, చట్టి గోపి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం



సభలో పాల్గొన్న జీవీఎంసీ అధికారులు

అగనంపూడి, జనవరి4: జీవీఎంసీ 56వార్డు అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెదమడకలో జీవీఎంసీ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో సభను ఏర్పాటు చేసినట్లు జోన్- ఈఈ నాగేశ్వరావు చెప్పారు. జన్మభూమి కార్యక్రమంతో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మహిళలు, చిన్నారులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. పినమడక, కొండయ్యవలస జడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ బీ మీనా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు, నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, గంతకోరు అప్పారావు, అండిబోయిన మంగరాజు, జీవీఎంసీ సభ్యులు వెంకటరావు, సురేశ్, అప్పారావు, వీరుబాబు, నర్సింగరావు, కృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు 52వ వార్డులో జన్మభూమి

పెదగంట్యాడ: జీవీఎంసీ 51, 52వార్డులకు సంబంధించి జన్మభూమి కార్యక్రమం నెల్లిముక్కు రామాలయం వద్ద నిర్వహించనున్నట్లు మాజీకార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

సంక్షిప్తం



స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న రాంకీ ప్రతినిధి లక్ష్మణరావు

స్టడీ మెటీరియల్ పంపిణీ

అగనంపూడి, జనవరి 4: జీవీఎంసీ 56వవార్డు ఫార్మాసిటీ పునవారావాస కాలనీ లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఫార్మాసిటీ డెవలప్‌మెంట్ సంస్థ రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విద్యాభివృద్ధికి రాంకీ సంస్థ మరింత చేయూతనిస్తుందని హామీ ఇచ్చారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాంకీ సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, హెచ్ఎం ఎంఎల్ఎస్ కాంతం, ఇస్మాయిల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

శ్రీనివాస కల్యాణం రేపు

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పెదగంట్యాడ, జనవరి 4: బీసీ రోడ్డు ఎన్‌టీఆర్ జంక్షన్‌లో శనివారం సాయంత్రం శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈకళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు దొడ్డి రమణ ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అరుణ కుమారి, ప్రభావతి, సుజాత, సరోజిని, మంజుల, ఉమ, లక్ష్మి, అప్పలరాజు, సూరిబాబు, ధనుంజరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై విద్యార్థుల అవగాహన ర్యాలీ



తుంగ్లాంలో స్వచ్ఛభారత్ ర్యాలీని ప్రారంభిస్తున్న కాకి గోవిందరెడ్డి



ర్యాలీను ప్రారంభిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో లతారాణి

అక్కిరెడ్డిపాలెం, జనవరి 4: పరిసరాలను పరిశుభ్రంగా వుంచడాన్ని అందరు బాధ్యతగా స్వీకరించిననాడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపించగలమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తుంగ్లాంలో గురువారం స్కూల్ విద్యార్థులు, స్థానికులు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛభారత్ ర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ఆవశ్యకతను విద్యార్థులు గ్రహించి ఆచరించేందుకు ప్రయత్నించాలని కోరారు. ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, భాస్కరరావు, జీవీఎంసీ ఏఈ సుమిత్ర, నాయకులు జీ అప్పారావు, రామిరెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ ఛైర్, స్కిప్పింగ్ వంటి పోటీలను నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో...

అగనంపూడి: పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎన్ఎస్ఎస్ పీవో లతారాణి సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీని చేపట్టారు. ఆమె ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని దానికి ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛభారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో చట్టివానిపాలెం షిర్డీ సాయిబాబా

షిర్డీసాయికి విశేష పూజలు

ఆటోనగర్, జనవరి 4: జీవీఎంసీ 60వ వార్డులోని షిర్డీ సాయి ఆలయాలలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. చట్టివానిపాలెం వైకుంఠ నారాయణ అవతార క్షేత్రంలో ఆలయ ప్రధానార్చకులు నాగార్జునాచార్యుల పర్యవేక్షణలో సాయిబాబాకు పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామ పూజలు నిర్వహించారు. ఆటోనగర్‌లోని దుర్గా మల్లికార్జున స్వామి ఆలయంలో అర్చకులు ఇప్పిలి పూర్ణానంద పర్యవేక్షణలో బాబాకు పంచామృతాలు, పాలు, తేనె, విభూది, చందనం, సుగంధ ద్రవ్యాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అష్టోత్తర శత నామ పూజలు, అర్చనలు చేశారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు సుందరకాండ పారాయణం, సాయి చాలీసా, సాయి హారతులు ఆలపించారు.

ఏఐటీయూసీ సమావేశం



ఉక్కు టౌన్‌షిప్, జనవరి 4: ఉక్కు షెల్ల అమ్మకాలను కార్మిక నేతలందరూ తిప్పికొట్టాలని ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి ఆదినారాయణ అన్నారు. గురువారం ఎల్ఎంఎంఎం విభాగంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లాభాల్లో వున్న కర్మాగారాన్ని పెట్టుబడుల పేరుతో నష్టాలబాటలోకి తోసేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సోమన్న, మసేనురావు, కేఎస్ఎన్ రావు, రామకృష్ణ, త్రినాధరావు పాల్గొన్నారు.

విశాఖ తూర్పు
నియోజకవర్గం

ఎంవీపీ కాలనీ - ఆరిలోవ - ఏయూ - ఆశీల్‌మెట్ట - బీచ్‌రోడ్ - పెదవాల్తేరు
మద్దిలపాలెం - విశాలాక్షినగర్ - వెంకోజీపాలెం - రామ్‌నగర్ - సిరిపురం

గిరిజన బాలికపై అత్యాచార నిందితులను శిక్షించాలి

ఆశీల్‌మెట్ట: హెచ్‌బీఎల్ వీఎస్‌ఈజెడ్‌లో పనిచేస్తున్న గిరిజన బాలికపై అత్యాచారం చేసిన నిందుతులను తక్షణం శిక్షించాలని మాజీ కార్పొరేటర్ ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు. గురువారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జివియంసి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 30న జరిగిన సంఘటన బాధాకరమన్నారు. నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆత్మహత్య ఘటనతో ముస్తాఫాకాలనీలో ఉలికిపాటు

ఆరిలోవ: ముస్తాఫాకాలనీ వాసులు గురువారం సాయంత్రం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. పిల్లలకు విషమిచ్చి దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్రకలకలానికి కారణమైంది. కాలనీకి చెందిన దేవిరెడ్డి రాజేష్‌రెడ్డి (35), సౌమ్య (30) దంపతులు తమ ఇద్దరి పిల్లలు విష్ణుతేజ (7), జాహ్నవి (5)లకు విషమిచ్చి, అనంతరం తాము ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సౌమ్య తన తల్లికి తెలియజేయడంతో ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు హుటా హుటిన ఘటనా స్థలికి చేరుకుని తలుపు తెరిచినప్పటికీ అప్పటికే అంతా మృతి చెందారు. రాజేష్ రెడ్డి ఎలక్ట్రీషియన్‌కాగా సౌమ్య ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. నగరంలోని కోటవీధికి చెందిన ఓ వ్యాపారి ఇంట్లో వీరు అద్దెకు ఉంటున్నా, ఎవరితోనూ సంబంధం లేనట్లు ముభావంగా ఉండేవారని స్థానికులు చెబుతున్నారు. ఆర్థిక సమస్యల వల్లే తాము తనువు చాలిస్తున్నామని రాజేష్‌రెడ్డి లేఖరాయడంతో పోలీసులు కూడా ప్రాథమికంగా అదే కారణమై ఉంటుందన్న నిర్ధారణకు వచ్చారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక వాస్తవాలు వెల్లడవుతాయని ఏసీపీ రామచంద్రరావు తెలిపారు. ఆర్థిక పరిస్థితులతోపాటు కుటుంబపరంగా ఉన్న ఒత్తిడుల వల్లే వీరు ఆఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నారు. సాయంత్రం అంతా ఇళ్లకు చేరుకుంటున్న వేళలో ఈ ఘటన వెల్లడికావడంతో కాలనీ అంతా కలకలం రేగింది. పెద్ద సంఖ్యలో స్థానికులు ఘటనా స్థలికి చేరుకున్నారు. పలువురు మహిళలు కంటతడి పెట్టడం కనిపించింది. పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవాల్సినంత కష్టం వారికి ఏమొచ్చిందని వ్యాఖ్యానించడం కనిపించింది.


ఘటన జరిగిన ఇంటి వద్ద గుమిగూడిన స్థానికులు

తప్పుడు సమాచారంతో జూలో కలకలం

ఆరిలోవ: 'జంతుప్రదర్శనశాల పులిమోటులో ఎవరో వ్యక్తి పడిపోయారట, ప్రమాదంలో చిక్కుకున్నాడు'... ఈ తప్పుడు సమాచారం గురువారం జూ సందర్శకుల్లోను, అధికారుల్లోనూ కలకలానికి కారణమైంది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆరిలోవ పోలీసులకు ఈ సమాచారం అందడంతో సీఐ షణ్ముఖరావు, ఎస్ఐ సంతోష్‌లో సిబ్బందితో సహా పరుగుతీశారు. తీరా అక్కడికి వెళ్లాక అటువంటి సంఘటన ఏదీ జరగలేదని జూ సిబ్బంది చెప్పడంతో ఆశ్చర్యపోవడం పోలీసుల వంతయింది. అయితే, జూ సిబ్బందితో కలిపి పోలీసులు పులిమోటుతో సహా అన్ని మోటుల వద్ద పరిశీలన జరిపారు. వాటిలో ఎవరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులను తప్పుతోవ పట్టించి, సందర్శకులు, అధికారుల్లో కలకలానికి కారణమైన ఈ తప్పుడు సమాచారం ఫోన్‌లో తమకు ఎవరందించారన్న దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

బస్ షెల్టర్ ఏర్పాటుచేయాలి

హనుమంతువాక జంక్షన్ నుంచి సింహాచలం వైపు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండే బస్టాపు వద్ద షెల్టర్ ఏర్పాటు చేయాలి. ఇక్కడ బస్టాపు ఉంది. ఇక్కడి వారు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాపు దగ్గర నిలిచి ఉంటున్నారు. ఎండ, వానల నుంచి వీరికి రక్షణ లేకుండా పోయింది. తాము ఎక్కాల్సిన రూట్ బస్ వచ్చేవరకు ప్రయాణికులు బస్టాపులోనే నిలుచొని ఉంటున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఒక షెల్టర్ ఏర్పాటు చేసి అందులో బెంచీలు వేయాలని జీవీఎంసీ, ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులకు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– జె.కిరణ్మయి,
హనుమంతవాక

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని వినతి

ఎంవీపీ కాలనీ: బోయ, వాల్మీకి కులాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చవద్దని ఆదివాసీ విద్యార్థి సంఘం ఎస్సీ, ఎస్టీ కమిటీ రాష్ట్ర చైర్మన్ కారెం శివాజీని కోరింది. ఈ మేరకు వినతిపత్రం అందజేసింది. ఆదివాసీ గిరిజన తెగలు 35 ఉండగా 2011 జనాభా లెక్కలప్రకారం 35 లక్షల జనాభా ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వం 7.5 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉన్నప్పటకి 6 శాతం మాత్రమే అమలు చేస్తున్నారని, తాజాగా బోయ, వాల్మీకిలను చేర్చడం వల్ల గిరిజనులు మరింత నష్టపోతారని వివరించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గిరిజన ఆదివాసీలను బలి చేయవద్దని కోరారు. శివాజీని కలిసిన వారిలో డాక్టర్ ఎల్.మధుకుమార్, బలరాం, రమేష్ తదితరులున్నారు.


వినతిపత్రం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

బహిరంగ మలవిసర్జన వద్దంటూ బీవీకే విద్యార్థుల ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విశాలాక్షినగర్: బహిరంగ మలవిసర్జనకు అందరూ దూరంగా ఉండాలని, మరుగుదొడ్లను మాత్రమే వినియోగించాలని కోరుతూ స్థానిక బీవీకే విద్యార్థులు గురువారం విశాలాక్షినగర్, దయాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల సమస్యలు, మరుగుదొడ్లు వినియోగించడం వల్ల ప్రయోజనాలు వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతకు భరోసాగా ఉండాలి

విశాఖపట్నం, జనవరి 4: భద్రతకు భరోసా ఇచ్చే విధంగా ఆర్టీసీ ఉండాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి.జయరావు అన్నారు. మద్దిలపాలెం డిపోలో గురువారం నిర్వహించిన రక్షణాత్మక డ్రైవింగ్ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఆర్టీసీపై నమ్మకం ఉందని, దీన్ని కాపాడుకుంటూ సంస్థను మరింత ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు డ్రైవర్లు కీలక భూమిక పోషించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆర్ఎం జి.సుధేశ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుధాబిందు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ఆరిలోవ: వైసీపీ ఒకటో వార్డు అధ్యక్షుడు మొగ్గ ఆదినారాయణ గురువారం దుర్గాబజార్‌లోని పేద వృద్ధులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తప పుట్టిన రోజును పేద వారి మధ్య జరుపుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వృద్ధులకు, రోగులకు ఎటువంటి సహాయం అందించినా అందులో ఆనందం ఉంటుందని తెలిపారు.


పండ్లు పంపిణీ చేస్తున్న ఆదినారాయణ


మాట్లాడుతున్న మూర్తియాదవ్

'జూదం అడ్డుకోకుంటే ఉద్యమం'

మద్దిలపాలెం: కోడిపందాలు, గుర్రెపు పందాలు వంటి జూదక్రీడలు రద్దు చేయకుంటే ఉద్యమిస్తామని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్ హెచ్చరించారు. మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ముడసర్లోవలో కోడి పందాలు, గుర్రపు రేసులకు సన్నహాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 21, 22 తేదీల్లో గుర్రపు పందాలు నిర్వహించేందుకు 'ఈ-ఫ్యాక్టర్'కు అనుమతించడం జూదాన్ని ప్రోత్సహించడమేనన్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు పెద్ద గంజాయి దొంగని, వైసీపీని విమర్శించే నైతకత ఆయనకు లేదన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు మొల్లి అప్పారావు, అచ్యుతరావు, గుడ్ల పోలిరెడ్డి, ముగడ సురేష్ పెసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో 9వ వార్డులో సంక్రాంతి రంగవల్లుల పోటీలు


బహుమతులందిస్తున్న వంశీకృష్ణ, పోటీలో భాగంగా ముగ్గులు వేస్తున్న మహిళలు

వెంకోజిపాలెం: సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొమ్మిదవ వార్డు మహిళలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురువారం రంగవల్లుల పోటీలు నిర్వహించింది. ఇక్కడి ఉక్కు కళావేదిక వద్ద నిర్వహించిన పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పార్టీ తూరు నియోజకవర్గం సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు నడింపల్లి కృష్ణంరాజు, బగాన ఉమామహేశ్వరరావు, అప్పారి గిరిబాబు తదితరులు తెలిపారు. మహిళలంతా ఉత్సాహంగా పాల్గొనడం ఆనందాన్నిచ్చిందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. అనంతరం విజేతగా నిలిచిన జగదీశ్వరికి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతి గెల్చుకున్న జి.కృష్ణవేణికి రూ.3 వేలు, మూడో బహుమతి గెల్చుకున్న శివభాగ్యలక్ష్మికి 2 వేల రూపాయలను అందజేశారు. వీరితోపాటు పోటీలో పాల్గొన్న వారికి, సహకరించిన వారందరికీ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు ఉపయోగపడే పనులు వైసీపీ చేపడుతుంటే అధికార టీడీపీ నాయకులు స్వప్రయోజనానికి పనికి వచ్చే పనులు చేపడుతున్నారని విమర్శించారు. మద్యం ఏరులై పారించడంతోపాటు జూదానికి పెద్ద ఎత్తున తెరతీయాలన్న ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ నాయకులు వెంకటలక్ష్మి, పల్లా శ్రీనివాస్, మదు, మొల్లి అప్పారావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మాజీ ఉపకులపతి సుధాకర్

ఆశీల్‌మెట్ట: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చి వారికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని మాజీ ఉపకులపతి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. గ్రేటర్ ప్రధాన కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద పి.సి.అప్పారావు ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షల శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు కటిక దారిద్ర్యంతో బాధపడుతున్నారని, అర్థాకలితో జీవనం గడుపుతున్న వారే అధికమని గుర్తు చేశారు. ఈ పరిస్థితులను గుర్తించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారిని ఎస్టీల్లో చేరుస్తానని హామీ ఇచ్చారని, ఆయన తన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఆందోళన కారులకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం...
సరఫరాలో లోపాలు...సమస్యలకు
చేయాల్సిన ఫోన్ నంబర్
టోల్ ఫ్రీ : 180042555333

ఘనంగా షిర్డీసాయి పల్లకి ఉత్సవం

అల్లిపురం, జనవరి 4: అల్లిపురం సమీపాన ఉన్న వైర్‌లెస్‌కాలనీ శ్రీకోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి షిర్డీసాయి పల్లకి తిరువీధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ బాబా చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి ప్రధాన వీధుల్లో ఊరేగించారు.



పరిసరాల శుభ్రతపై శ్రద్ధ అవసరం

▸▸ డాక్టర్ మాణిక్యకుమారి

జ్ఞానాపురం, జనవరి 4 : పరిసరాల శుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం అధికారి డాక్టరు కంభం మాణిక్యకుమారి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం 'స్వచ్ఛాంధ్రప్రదేశ్', 'స్వచ్ఛత సేవ'అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక బిషప్ మరియదాసు సామాజిక భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాణిక్యకుమారి మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. దీని వల్ల బహిరంగ మలవిసర్జన నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. తడి, పొడి చెత్త సేకరణ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. జీవీఎంసీ 44 వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ మాట్లాడుతూ చెత్తాచెదారాలను కాలువల్లో వేయరాదని సూచించారు. దీనివల్ల కాలువలో మురుగునీరు ముందుకు సాగేందుకు వీలు కుదరక దోమలు తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. టాక్సు కలెక్టరు ఈశ్వరరావు, మరికొంత మంది సిబ్బంది అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల శుభ్రతపై విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.





ప్రసంగిస్తున్న మాణిక్యకుమారి, హాజరైన ప్రజలు



అర్హులకు చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

29వ వార్డులో చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ

జ్ఞానాపురం, జనవరి 4: జీవీఎంసీ 29వ వార్డులోని అర్హులకు గురువారం చంద్రన్న బీమా బాండ్లను ఆ వార్డు మాజీ అధ్యక్షుడు పుక్కళ్ల అప్పన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగేశ్వరరావు, మైలపిల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్ రద్దు

జన్మభూమి కార్యక్రమం కొనసాగడంతో 29వ వార్డులో శుక్రవారం జరగనున్న ప్రజా దర్బార్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్టు ఆ వార్డు టీడీపీ నాయకుడు బర్రి కోదండం తెలిపారు.



మాధవికి నియామక పత్రం ఇస్తున్న సుధాకర్

ఎన్టీఆర్ వర్సిటీ అకడమిక్ సెనేట్ మెంబర్‌గా మాధవి

మహారాణిపేట, జనవరి 4: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అకడమిక్ సెనేట్ మెంబర్‌గా ఆంధ్ర వైద్యకళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ బి.దేవి మాధవి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. మాధవి సెనేట్ మెంబర్‌గా మూడేళ్లపాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవిని ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ అభినందించి నియామక పత్రం అందజేశారు.

అలరించిన సంగీత విభావరి

డాబాగార్డెన్స్, జనవరి 4 : వైజాగ్ సింగర్స్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో 'అడగనా.. మాననా.. అమ్మాయి' పేరిట సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమాన్ని తొలుత రాష్ట్ర రచయితలు, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, సంస్థ కార్యదర్శి ఎస్.కార్యదర్శి ఎస్.జగదాంబ, సంస్థ అధ్యక్షుడు కె.నారాయణరావు జ్యోతిప్రజల్వనగావించి ప్రారంభించారు. అనంతరం ముందుగా 'మొనగాడు' చిత్రంలోని 'అడగనా.. మాననా.. అమ్మాయి...' పాటను కె.నారాయణరావు, జగదాంబ శ్రావ్యంగా ఆలపించారు.

స్వచ్ఛతే సేవ ర్యాలీ

డాబాగార్డెన్స్, జనవరి 4: డాబాగార్డెన్స్‌లోని జీవీఎంసీ ఆర్‌బీఎం యూపీ స్కూల్ విద్యార్థులు స్వచ్ఛతే సేవ కార్యక్రమంపై గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు హెచ్.ప్రభాకర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డాబాగార్డెన్స్‌లోని పాఠశాల నుంచి రంగాస్ట్రీట్ మీదుగా అల్లిపురం, కొబ్బరితోట, కల్లుపాకలు నుంచి తిరిగి పాఠశాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.కనకరాజు, జె.సూర్యకుమారి, రాంబాబు, మంజుల, కోటేశ్వరమ్మ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు

దళితులపై దాడులకు నిరసన

డాబాగార్డెన్స్, జనవరి 4: దళితులపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ చేస్తున్న దాడులను ఖండిస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాటం సంఘం గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అంబేడ్కర్ కూడలి వద్ద గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి ఆర్.పి.రాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయన్నారు. కారొగావ్ సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపాలని, దళితులపై దాడిచేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వి.చిట్టిరాణి, వై.రాజు, కె.గణేష్, సింహాచలం, జ్యోతి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

అల్లిపురం, జనవరి 4: స్వచ్ఛభారత్‌లో భాగంగా గురువారం అచ్చియ్యమ్మపేట, ప్రకాశరావుపేట జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. ర్యాలీలో భాగంగా పరిసరాల శుభ్రత పాటించాలని నినాదాలు చేశారు.

విద్యార్థుల ఆరోగ్య రక్షణపై డిజిటల్ క్యాంపైన్ రేపు

జగదాంబ సెంటర్, జనవరి 4: పాఠశాలల విద్యార్థులను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆలిండియా హెల్త్ ఇన్ ఎడ్యుకేషన్ ఫిజికల్ అండ్ డిజిటల్ క్యాంపైన్‌ను చేపట్టినట్టు కేర్ అండ్ గ్రో సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ మేఘన కంభం తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన దేశంలో 38 శాతం విద్యార్థులు మధుమేహం, పౌష్టికాహార లోపం, ఊబకాయం, కంటి సమస్యలతో బాధ పడుతున్నారన్నారు.

దీని వలన చదువులో వెనుకబడి మానసికంగా, శారీరకంగా బలహీనులవుతున్నారని చెప్పారు. ఇది తమ సర్వేలో తేలిందన్నారు. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు డిజిటల్ క్యాంపైన్ చేపట్టామన్నారు. చైతన్య పబ్లిక్ స్కూల్, సృష్టి వరల్డ్ స్కూల్, కేర్ అండ్ గ్రో సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమం ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఉక్కునగరం చైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలిపారు.

ఈ సమావేశంలో చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని చంద్రిక, సృష్టి వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్స్ ఎం.శైలజ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అరుణ కిరణాలు పద్యనాటక పుస్తకావిష్కరణ

▸▸ శాంతా బయోటిక్స్ వ్యవస్థాపకుడు కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి

సీతంపేట, జనవరి 4 : తెలుగు భాషలోని ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని తెలియజెప్పి భాషపై ఆసక్తి పెంపొందించాలని శాంతా బయోటిక్స్ వ్యవస్థాపకుడు కె.ఐ.వరప్రసాద్ రెడ్డి సూచించారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ మీగడ రామలింగస్వామి రచించిన అరుణ కిరణాలు పద్యనాటకం పుస్తకాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాధ్యమంలో చదివితే ఉద్యోగాలు రావన్న ప్రభుత్వ ప్రచారం సరికాదన్నారు. ఇంగ్లీష్ అవసరమని, అయితే తెలుగు భాషను నిర్లక్ష్యం చేయరాదన్నారు. సమీక్షకులు రాంభట్ల నృసింహశర్మ మాట్లాడుతూ మహాభారతంలోని రసవత్తర ఘట్టాలను ఎంచుకుని మాధుర్యమైన పద్యాలను పుస్తకంలో పొందుపరిచారన్నారు. సభాధ్యక్షత వహించిన డాక్టర్ జి.రఘురామారావు మాట్లాడుతూ అరుణ కిరణాలు పుస్తకం తెలుగు భాషను, పద్యరచనను చక్కగా చూపే విధంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

విశాఖ ఉత్తరం నియోజకవర్గం

అక్కయ్యపాలెం - కంచరపాలెం - సీతమ్మధార - మద్రిపాలెం - రైల్వే న్యూ కాలనీ - సీతంపేట - తాటిచెట్లపాలెం - మురళీనగర్ - మాధవధార

బీమా పరిహారం అందజేత

సీతంపేట, జనవరి 4 : నగర పరిధి 13వ వార్డు సీతంపేట రాధాకృష్ణ మందిరం వద్ద నివాసం ఉంటున్న దోడ్డి భద్రవతి శుక్రవారం మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు గురువారం ప్రధాని-చంద్రన్న బీమా పరిహారం అందజేశారు.



గుంపులుగా వీధి కుక్కలు

గురుద్వార్ జంక్షన్ నుంచి సీతమ్మధార వెళ్లే ప్రధాన రహదారిలో వీధి కుక్కల గుంపులు సంచరిస్తున్నాయి. రోడ్డు నుంచి రాకపోకలు సాగించే పాదచారులను, వాహనచోదకులను ఇవి వెంబడిస్తున్నాయి. తరిమేయాలని ప్రయత్నిస్తే ఎదురు తిరిగి గాయపరుస్తున్నాయి. వీటి ధాటికి మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. రాత్రి వేళల్లో వీటి ప్రభావం మరీ ఎక్కువగా ఉంటుంది. ఇవి రోడ్డుకు అడ్డంగా పరుగెత్తుతూ రోడ్డు నుంచి వెళ్లే ద్విచక్రవాహనాలకు అడ్డం పడుతున్నాయి. దీనివల్ల ద్విచక్రవాహనచోదకులు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని వీధికుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- టి. మల్లీశ్వరి, సీతమ్మధార

పొంచి ఉన్న ప్రమాదం



తాటిచెట్లపాలెం, జనవరి 4 : జీవీఎంసీ 33వ వార్డులో పలు చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్లకు ఫెన్సింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. కొన్నిసార్లు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి మంటలు చెలరేగుతుంటాయి. ఆ సమయంలో స్థానికులు, అటుగా రాకపోకలు సాగించే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, పాదచారులు ట్రాన్స్‌ఫార్మర్ల పక్క నుంచే నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. తాటిచెట్లపాలెం, సాక్షిగణపతి వీధి, వేంకటేశ్వర కాలనీలో ఉన్నా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఈ పరిస్థితి నెలకొని ఉంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తీగలు, బోర్డులు వేలాడుతూ బయటకు కన్పిస్తున్నాయి. చుట్టూ కంచె లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభస్తుందోనని అంతా భయపడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఐటీఐలో శిక్షణ తీరుపై ఆరా

పాత ఐటీఐని సందర్శించిన ఉపాధి కల్పన సంస్థ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి



కోర్సుల నిర్వహణ గురించి తెలుసుకుంటున్న నీరబ్‌కుమార్ ప్రసాద్



ఐటీఐ ప్రాంగణంలో మొక్కను నాటుతున్న నీరబ్‌కుమార్ ప్రసాద్

కంచరపాలెం, జనవరి 4 : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ, ఉపాధి కల్పన సంస్థ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటీఐని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఐటీఐలోని వివిధ విభాగాలకు వెళ్లి విద్యార్థులు శిక్షణ పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐటీఐ సిబ్బంది అందిస్తున్న కోర్సు వివరాలు, శిక్షణ విధానం విద్యార్థులను అడిగారు. ఐటీఐలోని మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్, టొయోటా కిర్లోస్కర్ మోటారు ప్రయివేటు లిమిటెడ్, సాంసంగ్ శిక్షణ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు పూర్తిస్థాయిలో నైపుణ్యం పొందినప్పుడే చక్కని ఉపాధి అవకాశాలు సొంతమవుతాయన్నారు. తొలుత ప్రత్యేక కార్యదర్శికి ఐటీఐల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వెంకటరమణ ఘన స్వాగతం పలికి ఐటీఐలో అమలు చేస్తున్న పథకాలు, కోర్సులను వివరించారు. పర్యటనలో ఏడీ బి.కూర్మారావు, రీజనల్ ఉపాధి కల్పనాధికారి సీహెచ్.ఉమాదేవి, ఉపాధి అభివృద్ధి డీడీ డి.మంజుల, ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గౌరిమణి పాల్గొన్నారు.

నేడు 41వ వార్డులో జన్మభూమి

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిధి ఐటీఐ జంక్షన్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్టు టీడీపీ వార్డు అధ్యక్షుడు పెంటకోట అజయ్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన రేషన్ కార్డులు, ఫించన్లు అర్హులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

యువకుడికి గాయాలు

తాటిచెట్లపాలెం : కంచరపాలెం మెట్టు వద్ద గురువారం ఉదయం మోటరు సైకిల్ ఢీకొనడంతో యువకుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడు ఎన్.సత్యనారాయణ (22)ను చికిత్స నిమిత్తంఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన మోటరు సైక్లిస్టును స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

భద్రతకు భరోసాగా ఉండాలి

» ఆర్టీసీ డ్రైవర్లకు ఈడీ జయరావు



మాట్లాడుతున్న ఈడీ జయరావు

విశాఖపట్నం, జనవరి 4: భద్రతకు భరోసా ఇచ్చే విధంగా ఆర్టీసీ ఉండాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి.జయరావు అన్నారు. మద్దిలపాలెం డిపోలో గురువారం నిర్వహించిన రక్షణాత్మక డ్రైవింగ్ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఆర్టీసీపై నమ్మకం ఉందని, దీన్ని కాపాడుకుంటూ సంస్థను మరింత ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు డ్రైవర్లు కీలక భూమిక పోషించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి. సుధేశ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుధాబిందు, వెంకటరావు, డిపో మేనేజర్లు పాల్గొన్నారు. జయరావు పెందుర్తి, కొత్తవలస, పాత పోస్టాఫీస్, దేవరాపల్లి అనకాపల్లి, గాజువాక డిపోలను సందర్శించారు. ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కరాటేతో ఆత్మరక్షణ

» ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, జనవరి 4 : కింగ్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ గురువారం శ్రీనివాసనగర్‌లోని దాడి రామ్మూర్తి కల్యాణమండపంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో తోడ్పడుతుందన్నారు. చిన్నప్పటి నుంచి కరాటే నేర్చుకుంటే ఎన్నో పతకాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 28, 29 ఏప్రిల్ నెల 13, 14 తేదీల్లో ఢిల్లీలో జరుగనున్న జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన ఎం.దుర్గాభవాని, కేవీఎస్ దిలీప్‌కుమార్, కేఎం సాయి ఆశీష్ నాయుడు, సీహెచ్ సాయి గిరీష్, వి.బాల సూర్య, జి.సిరిను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎదుటి వారు దాడి చేసిన సమయంలో వారిని ఎలా ఎదుర్కోవాలో స్టూడెంట్స్ డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో బీజేపీ 32వ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు, నాయకులు ఎం.చిన్నబాబు, మీసాల అప్పారావు,ఎన్.రఘునాథ్, వాసు, గులాబ్‌జాన్, వాణిశ్రీ, అసోసియేషన్ సలహాదారుడువి.అప్పలరాజు, కరాటే కోచ్ సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అరుణ కిరణాలు పద్యనాటక పుస్తకావిష్కరణ

» శాంతా బయోటెక్స్ వ్యవస్థాపకుడు కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

సీతంపేట, జనవరి 4 : తెలుగు భాషలోని ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని తెలియజెప్పి భాషపై ఆసక్తి పెంపొందించాలని శాంతా బయోటెక్స్ వ్యవస్థాపకుడు కె.ఐ.వరప్రసాద్ రెడ్డి సూచించారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ మీగడ రామలింగస్వామి రచించిన అరుణ కిరణాలు పద్యనాటకం పుస్తకాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాధ్యమంలో చదివితే ఉద్యోగాలు రావన్న ప్రభుత్వ ప్రచారం సరికాదన్నారు. ఇంగ్లీష్ అవసరమని, అయితే తెలుగు భాషను నిర్లక్ష్యం చేయరాదన్నారు. సమీక్షకులు రాంభట్ల నృసింహశర్మ మాట్లాడుతూ మహాభారతంలోని రసవత్తర ఘట్టాలను ఎంచుకుని మాధుర్యమైన పద్యాలను పుస్తకంలో పొందుపరిచారన్నారు. సభాధ్యక్షత వహించిన డాక్టర్ జి.రఘురామారావు మాట్లాడుతూ అరుణ కిరణాలు పుస్తకం తెలుగు భాషను, పద్యరచనను చక్కగా చూపే విధంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

పెందుర్తి
నియోజకవర్గం

పెందుర్తి - సబ్బవరం - పరవాడ - వేపగుంట - లంకెలపాలెం - నరవ

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

వేపగుంట, జనవరి 4: వేపగుంటలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సునర్ల పద్మలత గురువారం అందజేశారు. మెరుగైన ఫలితాల కోసం రూ.12వేలు విలువైన స్టడీ మెటీరియల్స్‌ను అందిస్తున్నా మన్నారు. 85మంది విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు.



ప్రధాన డ్రైనేజీని అభివృద్ధి చేయాలి

ఎల్లపువానిపాలెం నుంచి చంద్రానగర్ వరకు ఉన్న ప్రధాన డ్రైనేజీని ఆధునికీకరించి తగిన అవుట్‌లెట్ ఏర్పాటు చేయాలి. వివిధ కాలనీల డ్రైనేజీల నుంచి వచ్చిన మురుగు ఈ ప్రధాన డ్రైనేజీలో కలుస్తోంది. ఎల్లపువానిపాలెం నుంచి చంద్రానగర్ వరకు ఉన్న మెయిన్ డ్రైనేజీకు సిమెంట్‌గట్టు కాని, బాటమ్ కాంక్రీటుగాని, సరైన అవుట్‌లెట్ లేకపోవడం కారణంగా మురుగు అంతా ఇందులోనే నిలిచి ఉంటోంది. ఇది చంద్రానగర్ మధ్య నుంచి ఉండడంతో దీని నుంచి వచ్చిన దుర్వాసనను స్థానికులు భరించలేకపోతున్నారు. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి

మూర్తి, ఎల్లపువానిపాలెం



విద్యార్థుల ఓడీఎఫ్ ర్యాలీ

పెందుర్తి, జనవరి 4: ప్రతి ఇంటిలోను మరుగుదొడ్డు నిర్మించి బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్‌బాబు అన్నారు. గురువారం పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల,మూత్ర విసర్జనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కళాశాల నుంచి పెందుర్తి కూడలి వరకు ర్యాలీ చేశారు. ప్రిన్స్‌పాల్ వినోద్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీడీ వెంకటరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్క్రీన్ 1: ఎంసీఏ
స్క్రీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో) (సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)

పాల ఉత్పత్తిదారులకు సంక్రాంతి బోనస్ పంపిణీ

పెందుర్తి, జనవరి 4: మండలంలోని దువ్వపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు విశాఖ డెయిరీ సౌజన్యంతో సంక్రాంతి బోనస్, వడ్డీలేని రుణాలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు హాజరై సంస్థలోని 178మంది పాల ఉత్పత్తిదారులకు రూ.4.20 లక్షలు సంక్రాంతి బోనస్, 42 మందికి రూ.12.60 లక్షల వడ్డీ లేని రుణాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి డెయిరీ పెద్దపీట వేసిందన్నారు. పాడి రైతులకు వడ్డీ లేని రుణాల మంజూరుతో అధిక పాలు ఉత్పత్తి జరుగుతోందన్నారు. దువ్వపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థ పాడి రైతులకు అందజేస్తున్న సేవలను ప్రశంసించారు. సంస్థ అధ్యక్షులు, వేతన కార్యదర్శి గండ్రెడ్డి రామునాయుడు, యర్రమ్రెడ్డిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డెయిరీ సహాయక మేనేజర్ జి.భూలోకనాయుడు, సూపర్‌వైజర్ ఎంకే నాయుడు, సంస్థ పాలకవర్గ సభ్యులు యర్ర సింహాచలం, జెట్టి అప్పారావు, వడ్డమాని భాస్కరరావు, కునిగంటి వరలక్ష్మి, యర్ర సోంబాబు, జీవిఎస్ఎన్.రాజు, జి.సన్యాసమ్మ పాల్గొన్నారు.



పాడి రైతులకు సంక్రాంతి బోనస్ అందజేస్తున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ శంకరరావు

వైద్యంలో మెలకువలపై శిక్షణ తరగతులు

వేపగుంట, జనవరి 4: వైద్యంలో వస్తున్న నూతన విధానాలపై నాయుడుతోట శంకర్ ఫౌండేషన్‌లో నిర్వహిస్తున్న 3రోజుల శిక్షణ తరగతులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ కె.మణిమాల ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొత్తగా వైద్య వృత్తి పూర్తిచేసి వైద్యం చేస్తున్న వారికి, పీజీ కోర్సు చేయాల్సిన వారికి ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడానికి ఈ తరగతులు దోహదం చేస్తాయని హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ వైద్యుడు ఎస్.శరవణన్ అన్నారు. ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ సర్వీసులు అందించేందుకు కూడా శిక్షణ ఎంతో ప్రయోజనకరమన్నారు. శిక్షణలో వివిధ ఆస్పత్రుల నుంచి దాదాపు 50 మంది వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో ఆనందర్ సుధాన్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ నస్రీన్, డాక్టర్ ఎన్‌జే.శిరీషా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ కె.మణిమాల

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాము

సబ్బవరంరూరల్, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొటాన రాము అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనకాపల్లి-ఆనందపురం రోడ్డు, అసకపల్లి-లంకెలపాలెం రోడ్డు శిథిలమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కొన్నిరోజులుగా అసకపల్లి మీదుగా బొగ్గులారీలు తిరుగుతున్నా పట్టించుకోకుండా ఇప్పుడు టార్పాలిన్ కట్టకుంటే చర్యలు తీసుకుంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. నల్లరేగులపాలెంలో అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని, దీనివెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందని ఆరోపించారు. సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ టి అప్పారావు, కొటాన కోటయ్య, కేశవరావు, టి శేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము

బొగ్గు లారీలతో పెరుగుతున్న కాలుష్యం

వైసీపీ నాయకుడు పూర్ణానంద శర్మ

లంకెలపాలెం, జనవరి 4: హిందూజా పవర్ ప్లాంట్‌కు నిత్యం లారీలతో రవాణా చేస్తున్న బొగ్గు కారణంగా ఈప్రాంతమంతా కాలుష్యపు కోరల్లో చిక్కుకొందని వైసీపీ 56వ వార్డు అధ్యక్షుడు జి.పూర్ణానంద శర్మ అన్నారు. దీని వల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెదగంట్యాడ మండలంలో హిందూజా పవర్ ప్లాంట్‌కు నిత్యం వేలాది వాహనాలలో బొగ్గును రవాణా చేస్తున్నారని దీని కారణంగా పెద్ద ఎత్తున బొగ్గు ఎగిసిపడి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా అధికలోడ్‌తో లారీల్లో బొగ్గును తీసుకెళుతున్నారని దీనికారణంగా బొగ్గు మొత్తం రహదారిపై పడి వాహనచోదకులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లారీల కారణంగా రోడ్డు ధ్వంసమయ్యాయన్నారు. ఏడాదిగా సమస్య పట్టిపీడిస్తున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు ఇల్లపు ప్రసాద్, సుందరపు అప్పారావు, పచ్చికోరు రమణమూర్తి, కాతా నూకేశ్వరావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందశర్మ తదితరులు



వెంకటేశ్వరుని దర్శించుకుంటున్న భక్తులు

వెంకన్న నిజరూప దర్శనం

పెందుర్తి, జనవరి 3: పెందుర్తి వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. ఈసందర్భంగా గర్భాలయంలోని వెంకటేశ్వరస్వామి మూలవిరాట్టును ఆభరణ అలంకరణలు లేకుండా నిజరూపదర్శనం చేయించారు. తిరుమల మాదిరిగా చేసిన అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారిని భక్తులు పారవశ్యంతో తిలకించారు.ఆలయప్రధానర్చకులు వెంకటేశ్వరస్వామి నేత్ర అలంకరణ గురించి వివరించారు. తొలుత భక్తులు తిరుప్పావై పారాయణ ఇరవై పాశురం, ఆధ్యాత్మికవేత్తల ప్రవచనాలు వినిపించారు. శర్మ పాశురం విశిష్టతను భక్తులకు తెలియజేశారు.



నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు వెంకటేశ్వరరావు

నేత్ర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పరవాడ, జనవరి 4: నేత్ర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కంటి వైద్యుడు డి.వెంకటేశ్వరరావు సూచించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం వాడచీపురుపల్లి హైస్కూల్లో ఏర్పాటు చేసిన నేత్ర వైద్య పరీక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. దృష్టి లోపం ఉన్నట్టైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అశ్రద్ధ చేస్తే దృష్టి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 564 మందికి పరీక్షలను నిర్వహించారు. వీరిలో 35 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. ప్రభుత్వం తరుపున ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జగన్మోహన్‌నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు పితృ వియోగం

పరవాడ, జనవరి 4: నాయుడుపాలెం పంచాయతీ వెంకటపతిపాలెంకు చెందిన అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూండ్రపు శ్రీరామ్మూర్తి తండ్రి పెదఅప్పలనాయుడు (85) గురువారం మృతి చెందారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపీపీ ఎం. అప్పలనాయుడు, జెడ్పీటీసీ జగన్నాథరావు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విశాఖ పశ్చిమం నియోజకవర్గం

గోపాలపట్నం - ఎన్ఏడీ జంక్షన్ - మర్రిపాలెం - మల్కాపురం
సింధియా - శ్రీహరిపురం

సమస్యలు పరిష్కరించండి

మల్కాపురం, జనవరి 4: గత జన్మభూమిలో సమస్యలపై అందించిన వినతులు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని సీపీఎం నాయకులు ఎమ్మెల్యే గణబాబుకు వినతిపత్రం అందజేశారు. స్కీమ్ ఇళ్లు, పేదలకు ఇళ్ల స్థలాలు, పెండింగ్‌లో ఉన్న ఇంటి పట్టాల సమస్యలు నేటి వరకు పరిష్కారం కాలేదన్నారు. జీవో నంబర్ 388 ప్రకారం పట్టాలు పొందేందుకు మీ సేవలో దరఖాస్తులు చేసుకున్న వాటిపై సర్వే ఉండడం లేదని చెప్పారు.

అప్పన్న కొండకు పాదయాత్ర


సింహాచలం చేరిన భక్తులు

సింహాచలం, జనవరి4: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామం నుంచి పలువురు సింహగిరికి పాదయాత్ర చేపట్టారు. గురువారం ఉదయం గ్రామంలోని రామాలయం వద్ద సర్పంచ్ దాడి అప్పారావు ఆధ్వర్యంలో రాముడికి పూజలు చేసి సుమారు 200 మంది భక్తులు పాదయాత్ర ప్రారంభించారు. వారు సాయంత్రం 5.30 గంటలకు సింహగిరికి చేరుకున్నారు. స్వామిని దర్శించుని వెనుదిరిగారు.

ఏటీఎం ప్రారంభం

కొమ్మాది, జనవరి 4: మెరుగైన సేవలను అందించేందుకు కొమ్మాది శాఖ వద్ద ఏటీఎంను ప్రారంభిస్తున్నట్టు కోస్టల్ బ్యాంకు జనరల్ మేనేజర్ నీలం సాంబశివరావు అన్నారు. దీనిని గాయత్రి విద్యాపరిషత్ కరస్పాండెంట్, కార్యదర్శి పి. సోమరాజు గురవారం ప్రారంభించారు.

పరదేశిపాలెం భూముల సర్వే

మధురవాడ, జనవరి 4: జీవీఎంసీ 5వ వార్డు పరదేశిపాలెంలోని పలు ప్రభుత్వ భూములను సర్వే చేస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ ఎం.భాస్కరరెడ్డి తెలిపారు.గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరదేశిపాలెంకు చేరుకున్నారు. ఇక్కడి సర్వేనంబర్లు 183, 184, 185, 186లలో ఉన్న 25 ఎకరాల భూమిని సర్వే చేయనున్నట్లు భాస్కరరెడ్డి తెలిపారు. ఇక్కడ గతంలో కొంతమంది పేదలకు వ్యవసాయం చేసుకోడానికి కొంత భూమిని ప్రభుత్వం ఇచ్చిందని డిప్యూటీ కలెక్టర్ వివరించారు.

వీరిలో కొందరు ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నారని వారు భూమి ని పొందడానికి అర్హులని, కానీ కొందరు ఆ భూములను ఇతరులకు విక్రయించారన్నారు. అలా ఎంతమంది భూములు విక్రయించారు?, ఎంతమంది స్వయంగా సేద్యం చేస్తున్నారు? తదితర వివరాలను సేకరిస్తున్నామన్నారు.

మొక్క...తేలని లెక్క

▸▸ వందలాది మొక్కలు నాటినట్టు నమోదు...ఎండిపోతున్న వాటిని పరిగణలోకి తీసుకోని అధికారులు

వృక్షో...రక్షిత రక్షితః...అన్నది ఆర్యోక్తి. వృక్షాలను మనం కాపాడితే అవి మన ప్రాణాలను రక్షిస్తాయన్నది దాని సారాంశం. మొక్కలు నాటడడం వల్ల పచ్చదనం పెంపొందడమే కాకుండా కాలుష్యాన్ని నివారిస్తుంది. దీంతో సింధియా నుంచి జింక్ గేటు వరకూ ప్రధాన రహదారి డివైడర్ మధ్యన అధికారులు వందలాది మొక్కలు నాటారు. వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. అధికారుల రికార్డుల్లో ఉన్న మొక్కల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఉన్న మొక్కల లెక్కలకు పొంతన ఉండడం లేదు.

మల్కాపురం, జనవరి 4: పచ్చదనం పెంపునకు, కాలుష్య నివారణకు డివైడర్ల మధ్య నాటుతున్న మొక్కలు ఎండిపోతున్నాయి.


ఎండిపోయిన మొక్కలను వ్యాన్‌లో తీసుకెళ్తున్న దృశ్యం

అధికారులు మొక్కలు నాటి చేతులు దులిపేసుకుంటున్నారు. వాటి సంరక్షణ బాధ్యత చేపట్టకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న మొక్కలను వ్యానులో తరలిస్తున్నారు తప్ప వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటడడం లేదు.

సింధియా నుంచి జింక్ గేటు వరకూ ఉన్న ప్రధాన రహదారి డివైడర్ మధ్య జీవీఎంసీ


ఇంకా మిగిలి ఉన్న మొక్కలు

అధికారులు ఇటీవల మొక్కలు నాటారు. రికార్డుల్లో మాత్రం వందలాది మొక్కలు నాటినట్టు ఉండగా, క్షేత్ర స్థాయిలో అన్ని ఉండడం లేదు.

నీరు లేక చాలా మొక్కలు ఎండిపోతున్నాయి. ఎండిపోయిన మొక్కలను ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. కొత్త మొక్కలు నాటడడం లేదు. డివైడర్‌పై బతికి ఉన్న మొక్కల సంరక్షణ అయినా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

▸▸ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు

గోపాలపట్నం,జనవరి 4:అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు.నగర పరిధి 68వ వార్డు లక్ష్మీనగర్, ఇందిరానగర్ ప్రాంతాలకు చెందిన ఇరువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నగదు మంజూరు పత్రాలను బాధితులకు గణబాబు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా గణబాబు


బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి బాండు అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ కృషిచేస్తుందని ఎన్టీఆర్ వైద్యసేవ, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలతో పాటు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి నగదు కూడా మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వార్డు నేతలు కేవీ బాలసుబ్రహ్మణ్యం, ఎన్.సత్తిరాజు, పి.మంగలక్ష్మి, కనకుమార్, బొడ్డేటి ఉమ, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం,జనవరి4: వరాహలక్ష్మీనృసింహస్వామిని గురువారం దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు, గుజరాత్‌లోని అక్షరథామ్ రామ్ నారాయణ్ దేవాలయ పురోహితులు హరిప్రేమస్వామి బృందం దర్శించుకున్నారు. దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వీవీఎస్ ప్రసాద్ వారికి సాదర స్వాగతం పలికారు.కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనాలీయగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అక్షరథామ్ పురోహితుల బృందం సింహాచల దేవస్థానానికి చెందిన నృసింహ వనం సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రకృతి సేద్యం, గోశాల, సోలార్ పవర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు.


అప్పన్న ఆలయంలో అక్షరథామ్ పురోహితులు

కార్మిక నాయకుడు నారాయణకు నివాళి

తగరపువలస, జనవరి 4: గ్రామంలో కార్మిక నాయకుడు, వ్యవసాయ కూలీల సంఘం వ్యవస్థాపకుడు నాగోతి నారాయణ సంతాప సభ గురువారం జీఆర్ భవన్‌లో నిర్వహించారు సీనియర్ నాయకుడు తెడ్లాపు గున్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పైడిరాజు, అల్లు బాబూరావులతో పాటు సీపీఎంకు చెందిన రవ్వ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ


మృతుడి కుటుంబానికి చంద్రన్న బీమా అందిస్తున్న దృశ్యం

గోపాలపట్నం, జనవరి 4: నగర పరిధి 66వ వార్డు వెంకటాపురంలో ఇటీవల మృతిచెందిన ఇరువురి మృతుల కుటుంబాలకు మంజూరైన చంద్రన్నబీమా నగదును ఆయా కుటుంబాలకు టీడీపీ వార్డు అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్ చేతులమీదుగా గురువారం అందించారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, ప్రతి ఒక్కరూ విధిగా చంద్రన్న బీమా పథకంలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కమిటీ నేత నందవరపు సోములు, స్థానిక నేతలు కె.రాజ్యలక్ష్మి, సీహెచ్ పద్మావతి, అయితంశెట్టి గోపీ, దాడి సురేష్, కె.నాగమణి, బల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన విడనాడాలి



ర్యాలీలో షిప్‌యార్డు కళాశాల విద్యార్థి, అధ్యాపక బృందం

సింధియా, జనవరి 4 : ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్మభూమి- ఊరు కార్యక్రమాల్లో భాగంగా సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చుకునేందుకు బహిరంగ మల విసర్జన రహిత సమాజంగా తీర్చిద్దుకుందాం.. అంటూ షిప్‌యార్డు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రత మనందరి బాధ్యత, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలి, ఆగ్యోంగా ఉండాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ చిరంజీవి, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ కేడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డీసీఐప్రైవేటీకరణపై ప్రజా బ్యాలెట్

మల్కాపురం, జనవరి 4: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ప్రైవేటు పరంచేయాలనే ఆలోచనను నిరసిస్తూ శుక్రవారం ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తున్నట్టు మల్కాపురం సీఐటీయూ కార్యదర్శి పైడిరాజు తెలిపారు. ఈ ప్రజాబ్యాలెట్‌ను హెచ్‌పీసీఎల్ గేటు, షిప్‌యార్డు గేటు, డాక్‌యార్డు, మల్కాపురం, దుర్గానగర్, త్రినాథపురంతో పాటు పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు ఈ ప్రజా బ్యాలెట్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

షిర్డీసాయిబాబాకు పూజలు

అగనంపూడి, జనవరి 4: అగనంపూడి షిర్డీసాయి ఆలయంలో గురువారం షిర్డీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాను ప్రత్యేక వస్త్రాలు, పుష్పాలతో ఆలంకరించారు. భక్తులు తెల్లవారుజా మునుంచే స్వామివారిని దర్శించుకొని పూజలు అభిషేకాలు భక్తి గీతాలు, భజన నిర్వహించారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలి

పారిశ్రామిక ప్రాంతంలోని గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలి. స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కారణంగా వేలాది మంది గీతకార్మికులు నిరుద్యోగులుగా మారారు. ప్లాంటు నిర్మాణ క్రమంలో పచ్చని పొలాల స్థానే పరిశ్రమ ఏర్పాటయ్యింది. గీతకార్మికులు వృత్తి చేసుకునే తాటిచెట్లు ఈ ప్రాంతంలో అంతరించిపోయాయి. గొడ్డువానిపాలెం, యాతపాలెం, ఇస్లాంపేట, గమన్లదొడ్డి, రాలంగిదొడ్డి, బుచ్చియ్యపేట, ప్రాంతాల్లోని గీత కార్మికులంతా నిరుద్యోగులుగా ఉపాధికి దూరంగా ఉన్నారు. అందువల్ల వీరికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నాం

సంపంగి సూరిబాబు, యాతపాలెం

మూడు వీధిలైట్లు వెలగడంలేదు

గుడివాడ అప్పన్న కాలనీలో మూడు వీధిలైట్లు వెలగడంలేదు. రెండు నెలల క్రితం ఇవి మరమ్మతులకు వచ్చాయి. వీటి విషయమై జీవీఎంసీ ఐదవ జోన్ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులకు ఫిర్యాదు చేశాం. అధికారులు చర్యలు తీసుకొవాలి

సునీత, గుడివాడ అప్పన్నకాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రోజెక్ట్ జెడ్,
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రొజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: హలో
స్క్రీన్2: ఎంసీఏ
స్క్రీన్3: హలో


ఉక్కు ఉద్యోగులకు కొత్త గుర్తింపు కార్డులు

నకిలీలకు ఆస్కారం లేకుండా బార్‌కోడ్‌తో కూడిన ఐడీ కార్డులు

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 3: ఉక్కు ఉద్యోగులకు బార్‌కోడ్‌లతో కూడిన గుర్తింపు కార్డులను ఇచ్చేందుకు యాజమాన్యం సిద్ధమవుతోంది. నకిలీలకు ఆస్కారం లేకుండా బార్‌కోడ్‌తో పూర్తి భద్రతతో కూడిన కార్డులను ఉద్యోగులకు యాజమాన్యం అందిస్తోంది. ఉద్యోగి ఫొటో, నంబరు బార్‌కోడ్‌తోపాటు విశాఖ స్టీల్ ప్లాంట్ చిహ్నంతో ప్రత్యేక కంప్యూటరైజ్డ్ గుర్తింపు కార్డును ఇస్తున్నారు. ఈ కార్డు వలన నకిలీలకు ఆస్కారం ఉండదని అధికా రులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగి ప్లాంట్ ప్రవేశ, నిష్క్రమణ సమయంలో వివరాలు కంప్యూటర్‌లో నమోదవుతాయి. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ఇప్పటి వరకు ఉన్న గుర్తింపు కార్డులతో నకిలీలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. వీటిని అరికట్టేందుకు బార్‌కోడ్‌లతో కూడిన కొత్త ఐడీ కార్డులను ఉద్యోగులకు అందజేస్తున్నట్టు ఈ సందర్భంగా అధికారులు పేర్కొంటున్నారు.



ఉక్కు ఉద్యోగుల నూతన ఐడీ కార్డు



ఉద్యోగుల పాత ఐడీ కార్డు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాకటౌన్, జనవరి 4: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. చైతన్యమహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో గాజువాకలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే పల్లా ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రణకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. స్వచ్ఛభారత్‌పై ఇప్పటికే ప్రజల్లో అవగాహన కలిగిందని, మరింత అవగాన కల్పించేందుకు ప్రతి విద్యార్థి నడుం బిగించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులు పాతగాజువాక జంక్షన్ నుంచి సినిమాహాల్ జంక్షన్ వరకు స్వచ్ఛభారత్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతగాజువాకలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైతన్య మహిళా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమహలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో భాగ్యలక్ష్మి, రాధ, నివేదిత తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛ భారత్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది వేధింపులు ఆపాలంటూ కార్మికుల ఆందోళన

ఉక్కు టౌన్‌షిప్, జనవరి 4: ఉక్కు కార్మికులపై సీఐఎస్ఎఫ్ సిబ్బంది దౌర్జనం ఆపాలని ఉక్కు అఖిలపక్ష కార్మికులు గురువారం ప్రదాన గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రతీరోజు కార్మికులు లోపలికి వెళ్లేందుకు ఉక్కు ఉద్యోగులకు, జీపులకు, కార్మికులకు వేర్వేరుగా లోపలికి అనుమతించేవారన్నారు. గురువారం దీనికి విరుద్ధంగా కార్మికుల ప్రవే శానికి ఆటంకం కలిగించి 15 నిముషాల అర్థాతరంగా గేట్‌లు నిలిపివేసి సీఐఎస్ఎఫ్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. నేతలు ఎన్ రామారావు, యెళ్ళేటి శ్రీనివాసరావు, నందిక తాతారావు, పులి వెంకటరమణారెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు వున్నారు.



ఉక్కుబీసీ గేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఉక్కు కార్మికులు

వెతన సవరణ బకాయిలు చెల్లించాలి

అక్కిరెడ్డిపాలెం: భెల్ హెచ్‌పీవీపీ కార్మికులకు చివరి విడతగా చెల్లించవలసిన 1997 నాటి వేతన సవరణ బకాయిలను యాజమాన్యం సంక్రాంతి ముందు చెల్లించాలని పరిరక్షణ ఫ్రంట్ నాయకులు జీటీపీ ప్రకాష్, కే నారపురెడ్డి, ఎస్.జగన్నాథం, జీ అప్పారావు ఒక ప్రకటనలో కోరారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు 60 శాతం బకాయిలు చెల్లించగా మిగిలిన 40 శాతం బకాయిలను వలే సంక్రాంతి పండుగకు ముందు చెల్లించేందుకు యాజమాన్యంతో పాటు గుర్తింపు యూనియన్ ప్రయత్నించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులకు గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

ఆటోనగర్, జనవరి 4: ద్విచక్ర వాహనం అదుపు తప్పిన సంఘటనలో తండ్రీ కొడుకులు గాయపడ్డారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. గాజువాక వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న తండ్రీకొడుకలుఉ ఆటోనగర్ ఐలా ఆర్చి వద్ద మలుపు తిరుగుతుండ వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న డివైడర్‌పై పడింది, దీంతో వీరు తీవ్ర గాయాల పాలయ్యారు. సమీపంలో ఉన్న వారు వెంటనే 108కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 వాహనంలో క్షతగాత్రులను కేర్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, ప్రమాదానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో పూర్తి వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

ఉక్కు ఎంటీ ఇంటర్నల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 4: ఉక్కులో మేనేజ్‌మెంట్ ట్రైనీ పరీక్షల్లో ఇంటర్నల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని బీఎంఎస్ నాయకులు శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. గురువారం బీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికుడిగా చేరి ఉన్నత విద్యను అభ్యసించి పదోన్నతి కోసం కృషి చేసే కార్మికులకు నిరాశ కలిగేలా యాజమాన్యం చర్యలు తీసుకుంటోందన్నారు.


చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

సంక్రాంతి కానుకల పంపిణీ

ఆటోనగర్/ కూర్మన్నపాలెం, జనవరి 4: జీవీఎంసీ 57వ వార్డు వెదుర్ల నరవలో గురువారం టీడీపీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి మొల్లి ముత్యాలు నాయుడు మాట్లాడుతూ పేదలకు అండగా ఉండేందుకు తెలుగు దేశం పార్టీ విశేషమయిన కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వార్డు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పైడి రాజు, శ్రీను, రేషన్ డిపో యజమానులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేస్తున్న మహలక్ష్మీనాయుడు

యూనిఫామ్ పంపిణీ

అగనంపూడి, జనవరి 4: జీవీఎంసీ 57వవార్డు అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం, నాంది ఫౌండేషన్ సౌజన్యంతో యూనిఫారాలు, షూస్‌ను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుద్ధ మహలక్ష్మీనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను మంజూరు చేసినట్టు వెల్లడించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి నాంది ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ ఈగల చినరమణ, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16న బౌద్ధ మేళా

పెదగంట్యాడ, జనవరి4: ఈనెల 16న వివాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో అనకాపల్లి బొజ్జన్నకొండ వద్ద బౌద్ధ మేళా నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ గురువారం ఓప్రకటనలో తెలిపారు. శాంతి ర్యాలీ, బుద్ధ పూజ, బౌద్ధ పతాకావిష్కరణ, పుస్తక ప్రదర్శన, బొజ్జనకొండ చరిత్ర, బౌద్ధ బిక్షవుల దమ్మమహాసభలు జరుగుతాయని బౌద్ధులందరూ పాల్గొని వియవంతం చేయాలని కోరారు.

'అమ్మ భగవాన్' భక్తుల రథయాత్ర

ఆరిలోవ: ఎంవీపీ కాలనీలోని 'అమ్మ భగవాన్' భక్తబృందం లోకకల్యాణార్థం గురువారం రథయాత్ర నిర్వహించారు. ఆదర్శ నగర్‌లో ప్రారంభమైన యాత్ర రవీంద్రనగర్, గాంధీనగర్, తోటగరువు, బాలాజీనగర్ మీదుగా చినగదిలి సాయిబాబా గుడి వరకు సాగింది. రథం ముందు మహిళలు కోలాటంతో అలరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎండాడలో ప్రారంభమైన యాత్ర నగరంలోని అన్ని వార్డుల మీదుగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాబాయితోపాటు అమ్మభగవాన్ విశ్వాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'సంక్షేమానికి' చిరునామా నవ్యాంధ్ర

వెంకోజీపాలెం: 'సంక్షేమ' పథకాలకు చిరునామాగా నవ్యాంధ్ర మారిందని, ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందనేందుకు అమలు చేస్తున్న పథకాలే సాక్ష్యమని చెప్పారు. గ్రేటర్ పదో వార్డు 'జన్మభూమి-మావూరు' సభ గురువారం వార్డు కార్యాలయం పార్క్ మైదానంలో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే వెలగపూడి తొలుత అధికారులు, ప్రజలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ నిధులకు కటకటలాడుతున్నా పేదలకు ఇబ్బందిలేకుండా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ ఘనతను గుర్తించలేని విపక్ష నాయకులు చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. పథకాల అమల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఎటువంటి అవినీతికి తావివ్వరాదన్న ఉద్దేశంతోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ కార్యకర్తలు అవినీతికి పాల్పడుతూ పథకాలు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తున్న విపక్ష నాయకులు ఆధారాలతో సహా నిరూపించాలని కోరారు. నిరాధార ఆరోపణలతో పబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు. ఇకపై తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ ఉండవని, అన్ని కార్డులు పసుపుకార్డులుగా మారి ఎన్టీఆర్ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కుటుంబానికి 20 కేజీల బియ్యం సీలింగ్ కూడా ఎత్తివేసి, కుటుంబ సభ్యులు ఎంతమంది ఉంటే ఒక్కొక్కరికీ 5 కేజీలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని చెప్పారు. చంద్రన్న బీమా పథకాన్ని, ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జోనల్ కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ వార్డులో 790 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఐదు డ్వాక్రా గ్రూపులకు ఆర్థిక సహాయం చెక్కులు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీల్లోని వారికి సామూహి సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సభలో టీడీపీ నాయకులు పట్టాభిరామ్, గుడ్ల సత్యారెడ్డి, మొల్లి శంకర్, నారు గోపి, ముగడ అప్పలకొండ, మళ్ల అప్పలరాజు, పలువురు అధికారులు, ఓడీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

'జన్మభూమి-మావూరు' సభలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



గర్భిణులకు పసుపుకుంకుమ అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి



కొత్త రేషన్ కార్డులు చూపుతున్న లబ్ధిదారులు



మ్యాన్‌హోల్ నుంచి బయటకు వచ్చిన మురుగుతో పరిసరాలు ఇలా అయ్యాయి

భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లడంతో ఇబ్బందులు

పెదవాల్తేరు: గ్రేటర్ పెద్దలు ఓ వైపు పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తుంటే, మరో వైపు భూగర్భ డ్రైనేజీ లీకులు వారి కృషిని అపహాస్యం చేస్తున్నాయి. 17వ వార్డు పెదవాల్తేరు మార్కెట్ రోడ్డులోని భూగర్భ మురుగు కాల్వ మ్యాన్‌హోల్ నుంచి గురువారం ఇలా మురుగు తన్నుకు రావడంతో స్థానికులు అవస్థ పడుతున్నారు. ఓ వైపు బురద, మరోవైపు దుర్గంధంతో సతమతమవుతున్నామని స్థానికులు వాపోయారు. బాధ్యులైన సిబ్బంది తక్షణం సమస్య పరిష్కరించాలని, లేదంటే నివాసం ఉండలేమని తెలిపారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



జయంతి వేడుకల సభలో మాట్లాడుతున్న భీమారావు

ఎంవీపీ కాలనీ: లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి గురువారం సాయంత్రం హెలెన్ కెల్లర్ మెమోరియల్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు పి.భీమారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంధులు పలు రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగలుగుతున్నారంటే అదంతా బ్రెయిలీ సాయమేనన్నారు. ఫ్లాష్ పోర్జ్ ప్రైవేట్ లిమిటెడ్ డీజీఎం కె.సురేష్‌కుమార్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, వికలాంగుల శాఖ ప్రతినిధి డి.జగదీష్, వాసవి క్లబ్ ప్రతినిధులు సతీష్‌కుమార్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



శ్రమదానంలో పాల్గొన్న ప్రిన్సిపాల్

కృష్ణా కళాశాలలో విద్యార్థుల స్వచ్ఛాంధ్రప్రదేశ్

మద్దిలపాలెం: 'స్వచ్ఛాంధ్రప్రదేశ్' సాధన యువత చేతుల్లోనే ఉందని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. మద్దిలపాలెంలోని కళాశాలలో గురువారం 'జన్మభూమి-మావూరు'లో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది, విద్యార్థులు కళాశాలలో చెత్తను ఎత్తి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గాంధీ కలలుగన్న దేశాన్ని సాధించుకోవాలంటే విద్యార్థులే నడుం బిగించాలన్నారు. అనంతరం 10వ వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ర్యాలీగా వెళ్లారు. ఎన్ఎస్ఎస్ అధికారులు పోలా ఉమామహేశ్వరరావు, విష్ణుమూర్తి, నారాయణరావు, రవికుమార్, పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, సిబ్బంది

శ్రీకృష్ణాపురం గురుకుల కళాశాల విద్యార్థుల ర్యాలీ

ఆరిలోవ: శ్రీకృష్ణాపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. 'బహిరంగ మలవిసర్జన వద్దు...మరుగుదొడ్లను ఉపయోగించుదాం'అన్న నినాదంతో ప్రిన్సిపల్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జనవల్ల నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించే ప్లకార్డులు ప్రదర్శించారు. కళాశాల నుంచి శ్రీకృష్ణాపురం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీల ప్రతినిధులతో చర్చిస్తున్న సీఐ షణ్ముఖరావు

ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

ఆరిలోవ: తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆరిలోవ సీఐ షణ్ముఖరావు సూచించారు. స్టేషన్ పరిధిలోని ఆలయాల కమిటీ ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేవాలయాల్లో చోరీల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు భద్రతాపరంగా ఎంతో అక్కరకు వస్తాయని చెప్పారు. ఇటీవల చినగదిలి సాయిబాబా గుడి సమీపంలోని జంక్షన్‌లో జరిగిన సంఘటన ఆలయం సీసీ కెమెరాల వల్లే తెలిసిందన్నారు. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఆలయంలోనూ కెమెరాలు ఏర్పాటుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు తమకు మూడు నెలల సమయం ఇవ్వాలని నిర్వాహకులు కోరగా సీఐ అంగీకరించారు. ఈలోగా అన్ని మార్గాల్లో అవకాశాలను పరిశీలించకుని కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పుడే ఆలయం ఆవరణ అంతా కవరయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.